భారత సావిత్రి


(తాత్పర్య సహితము)

తెలుగు అనువాదం

గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ

ఇరగవరం





అహోబిల పీఠాధిపతులు

భారత సావిత్రి

తెలుగు అనువాదం : గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామశర్మావధాని

ప్రచురణ : వ్యయ నామ సంవత్సరం

ప్రతులు : 1000

ప్రచురణకర్త : గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామశర్మావధాని

వెల : అమూల్యం

ప్రతులకు:

గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామశర్మావధాని
ఇరగవరం - 534 217
ఇరగవరం మండలం
ప॥గో॥ జిల్లా.
ఫోన్: 08819-289457
సెల్ : 9441172261

ప్రింటర్స్ : ఆకాష్, సామర్లకోట - 533 440 ✆ 0884 - 2329454

భారత సావిత్రి

(తాత్పర్య సహితము)

12-8-2001

శ్రీకృష్ణ రాయబారం నుండి

కురుక్షేత్రయుద్ధం సమాప్తి వరకు

తెలుగు అనువాదం

గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ

ఇరగవరం

మనవి

"భారతం పంచమో వేదః" "వింటే భారతం వినాలి తింటే గారెలే తినాలి" అని నానుడి. మహాభారతం ఎన్ని మారులు విన్నా, ఎన్ని మారులు చదివినా, ఇంకా-ఇంకా వినాలనే అనిపిస్తుంది. "మహత్వాత్ భారవత్వాత్ ఇతి, మహాభారతం అనగా, గొప్పదయినది. బరువయినది. అందువలన దీనిని మహాభారతం అన్నారు. మహర్షి వేదవ్యాస భగవానుడు మనకందించిన మధురాతి మధురమయిన ఇతిహాసం, లక్ష శ్లోకములు కలిగిన ఉద్గ్రంథం. ప్రపంచంలో అతి పెద్ద గ్రంథం. ఇందులోని పేర్లు - సంఘటనలు - రసవత్తరమయినవి. అందులోనూ శ్రీకృష్ణ రాయబార ఘట్టం అద్భుతంగా ఉత్కంఠ భరితంగా కొనసాగుతుంది. ఇక యుద్ధ ఘట్టములు మనలోని రక్తాన్ని ఉప్పొంగింప చేస్తాయి. మహాభారతాన్ని మొట్టమొదట నన్నయ్య - తిక్కన - ఎఱ్ఱన తెలుగులో వ్రాసినారు.

మన భారతీయులకు మహాభారత వీరుల గాథ భారతం వింటుంటే కలిగే ఆనందం చెప్పనలవి కాదు. అందరికీ భారతం తెలిసినదే, కాని తెలియనివి ఎన్నో ఉన్నవి. తెలుసుకోవాలనే కుతూహలం అందరికీ ఉన్నది లక్ష శ్లోకములు కలది. ఈ మహాభారతం (శతసాహస్రికాయాం సంహితాయాం) అందులోనిదే ఈ భారత సావిత్రి 100 శ్లోకములు కలిగినది. దీనిని 1933లో తెలుగులో ఒక కవి గద్య భాగంగా రచించారు. దానిని అందరూ గానరూపంలో పాడుకుంటూ ఉండేవారు ఈ సంస్కృత శ్లోక "భారతసావిత్రి"ని కూడా మన పూర్వీకులు నిత్యం పారాయణ చేసేవారు. ఈ భారతసావిత్రిని సంస్కృతంలో మహారాష్ట్ర పండితులు పండిట్ రామచంద్రశాస్త్రి కింజ్ వాడేకర్ గారని ఆయన సంకలనం చేసినారు. దానిని నేను తెలుగులో వ్రాసి అనువదించడం జరిగినది. ఈ భారతసావిత్రి ఉన్నట్టు చాలామందికి తెలియదు. దీనిని అందరికీ అర్థమయేలా అందుబాటులోకి తీసుకువచ్చి అందరూ నిత్యం పారాయణ చేసుకునేందుకు వీలుగా చేయాలని ఉద్దేశ్యంతో శ్రీకృష్ణ భగవానుని - శ్రీ వేదవ్యాసుని అనుగ్రహంతో వ్రాయడం నా పూర్వజన్మ సుకృతముగా అదృష్టంగా భావిస్తున్నాను.

ఒక మంచి పని చేయదలచిన(ప్పుడు) భగవ దనుగ్రహం తప్పక ఉంటుందని మీ అందరి సహకారం ఉంటుందని లోగడ నేను వ్రాసిన "సుభాషిత సంగ్రహము" ద్వారా నిరూపితమయినది. ఆ గ్రంథమునకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ భారత సావిత్రి ముద్రణకు కూడా మీ అందరూ సహకరిస్తున్నందుకు మీ అందరకూ కూడా నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ మీ అందరకు శ్రీ కృష్ణ భగవానుని అనుగ్రహం కలగాలని ప్రార్థిస్తూ...

- గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ

SRIKARYAM

SRI AHOBILA MUTT



॥ श्रीः ॥

Sri Gullapalli Venkatanaga
Sri Rama Sharma
IRAGAVARAM

Camp : Sri Malola Veda Bhavanam, Prakash Nagar,
BANGALORE 560021.

Date : 10-XII-2005

॥ श्रीमते श्री लक्ष्मीनृसिंह परब्रह्मणे नमः ॥

॥ श्रीमते श्री लक्ष्मीनृसिंह दिव्यपादुकासेवक श्रीवण्शठकोप श्री नारायण यतीन्द्र महादेशिकाय नमः ॥

At the outset. We convey the Veredictions of His Holiness the 45th Jeeyar Swamiji of Sri Ahobila Mutt.

Sri Sri Swamiji is very much pleased to know that you are bringing out a publication containing extracts from illustriom epic "MAHA BHARATHA" and which is titled as "BHARATA SAVITHRI" .

His Holiness prays Sri Lakshmi Nrisimha that by His Divise Grace, all your endeavours become successful and all properties Vestuwed on you. The Phalamanthrakshatha Mahaprasadham, with His vesrign Blessings are sent herewith.

With the Blessings by order of

H.H. the 45th Jeeyar of Sri Ahobila Mutt

IN-CHARGE
OFFICE OF THE SRIKARYAM TO
H.H. THE 45th JEEYAR
SRI AHOBILA MUTT



WITH THE DIVINE BLESSINGS OF H.H. JAGADGURU SRI SANKARACHARYA
SRI SRI SRI SWAROOPANANDENDRA SARASWATI MAHA SWAMY
SRI VISAKHA SHANMATHA STHAPANACHARYA JAGADGURU SANKARACHARYA

SRI SARADA PEETHAM

CHINAMUSHIDIVADA, PENDURTI-531 173, VISAKHAPATNAM, A.P.
Phone : 0891-2763332



శ్రీ గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామశర్మ గారికి,

ఆర్యా!

తమరు సంస్కృత మహాభారతంలోనున్న "భారతసావిత్రి"ని తెనుగులోకి అనువదించిన గ్రంథాన్ని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి చరణ కమలముల ముందు ఉంచినాము. వారు గ్రంథమును పరిశీలించి తమ ఆశీస్సులు తెలియజేయవలసినదిగా మమ్ము ఆదేశించినారు.

తమ అనువాదం చాలాబాగున్నదని తమరు చేసిన ప్రయత్నం హర్షదాయకమని, తమరు ముమ్ముందు మరిన్ని పవిత్ర గ్రంథాలు రచించాలని స్వామీజీ కోరుతూ అలాంటిశక్తి తమకు కలుగచేయాలని, తమకు తమ కుటుంబానికి శుభం చేకూరాలని స్వామీజీ పీఠ అధిష్ఠానదేవతలైన శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులను ప్రార్థిస్తున్నారు. గాన తెలియపరుస్తున్నాము.

క్యాంపు : చీమకుర్తి
13-4-2006

భవదీయుడు
లక్కరాజు శ్రీనివాసరావు
పి.ఆర్.ఓ.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
విశ్రాంత ఆంధ్రాచార్యులు
డా॥ శలాక రఘునాథశర్మ

జ్ఞానపూర్ణిమ
78-10-5/2,
C-3, రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్
శ్యామలా నగర్, రాజమండ్రి.

సౌజన్య సంభావనము

బ్రహ్మశ్రీ వేదమూర్తులు గుళ్లపల్లి వెంకట నాగ శ్రీరామశర్మగారు సుప్రసిద్ధమైన "భారతసావిత్రి"ని తాత్పర్యసహితంగా తెలుగుజాతికి అందిస్తున్నారు. ఇది పవిత్రమైన కార్యం. ఈ గ్రంథంలో అనేక జ్ఞానవిజ్ఞాన విషయాలు ఉన్నాయి. వానిని శ్రద్ధగా అధ్యయనం చేస్తే హృదయంలో సంస్కారబీజాలు చక్కగా నాటుకుంటాయి. క్రమంగా భారతబద్ధ స్పృహ ఏర్పడుతుంది. భారతము పంచమవేదం కనుక వేదాధ్యయన ఫలం దక్కుతుంది.

శ్రీ శర్మగారు కేవలం శ్లోకాలకు తాత్పర్యం వ్రాసి ఊరుకోలేదు. తెలుగు భారతం నుండీ, తిరుపతి కవుల ఉద్యోగ విజయాది నాటికల నుండీ సందర్భోచితంగా పద్యాలను ఇందులో గ్రంథించారు. అది పాఠకునకు పాఠ్యం మీద రుచి కలిగిస్తుంది. చదవాలనే కోరికను పెంపొందిస్తుంది. ఎలాగైనా ఈ మహోదాత్త గ్రంథాన్ని చదివింపజేయాలనే గాఢ వాంఛ శ్రీ శర్మగారికి ఉన్నది. అంటే ఆయన "స్వయం తీర్త్వా పరాంస్తారయతి" అనే మంచిమాటకు మంచి ఉదాహరణగా నిలుస్తున్నారు.

వీరి యీ పూనికను నేను అన్నివిధాలా అభినందిస్తున్నాను. ఈ గ్రంథ నిర్మాణం ద్వారా వీరు ఏమహాఫలాన్ని కోరుకుంటున్నారో అది తప్పక వారికి సిద్ధింపజేయవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఇతిశమ్

30-12-2005
రాజమండ్రి

శలాక రఘునాథ శర్మ

"Pouranica Sarvabhouma"
"Puranopanyasa Kesari"
Malladi Chandrasekhara Sastry
"Sri Sringeri Jagadguru
Maha Samsthana Vidwan"

Sree Guru Ssaranam



✆ Res.: 27632159
H.No.1-10-1/13, "DATTA KRUPA"
ASHOK NAGAR,
HYDERABAD - 500 020.

CAMP హైదరాబాద్,

Date 7-2-2006

ఆశీర్వచనం

శ్రీ చి॥బ్ర॥శ్రీ॥ గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామశర్మ అవధానిగారికి,

అనేక శుభాశీస్సులతో వ్రాయునది. మీరు పంపిన ఆంధ్ర తాత్పర్య సహిత భారత సావిత్రి గ్రంథాన్ని పరిశీలనగా చూచితిని. పంచమ వేదముగా ప్రసిద్ధి కెక్కిన మహాభారత విషయము ఎక్కడ, ఎప్పుడు ప్రస్తావించి విచారించినా సర్వ పాపఘ్నము, పుణ్య సంపాదకము ఔతుంది. అందులోను మహాభారతము నందలి ముఖ్య సన్నివేశములు - అనగా కురుక్షేత్రయుద్ధము ఎప్పుడు ఆరంభమైనది? ఎన్నవ దినము ఎవరు నేలకొరిగిరి? మొదలుగా గల ముఖ్య విషయములు ఈ భారత సావిత్రి గ్రంథము వలననే తెలియగలవు.

"హేమంతే ప్రథమే మాసి శుక్లపక్షే త్రయోదశీ
ప్రవృత్తం భారతం యుద్ధం నక్షత్రం యమదైవతమ్"

భరణీ నక్షత్రమునందు యుద్ధము ప్రారంభమైనట్లు -

"ఫాల్గున్యాం నిహతో భీష్మః, కృష్ణ పక్షేచ సప్తమీ
అష్టమ్యాం చైవ సౌభద్రో, నవమ్యాం చ జయద్రథః"...

అని సవివరముగా యుద్ధ విశేషములు ఈ భారత సావిత్రి యందే వివరింపబడి యున్నవి. ఇది హరి వంశమునకు అనుబంధ గ్రంథము. ఇట్టి రహస్యమైన ఈ భారత సావిత్రి గ్రంథమును మిక్కిలి శ్రమకోర్చి సులలితమైన పదములతో ఆంధ్ర తాత్పర్యమును వ్రాసి మీరు చాలా లోకోపకారము చేసినట్లైనది. పురాణ ప్రవచనములు విరివిగా జరిపిన మీ పితామహులైన బ్ర॥శ్రీ॥ గుళ్లపల్లి బుచ్చిరామశాస్త్రిగారి ఆశీః ప్రేరణలే మీ ఈ రచనకు ఊతమైనట్లు నమ్ముతున్నాను. మీరు కూడా సంప్రదాయ పురాణ ప్రవచనములు కావించి సమాజమునకు శ్రేయస్సును కల్పింతురుగాక అని ఆశీర్వదించుచున్నాను.

- మల్లాది చంద్రశేఖర శాస్త్రి

సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ
హరి అన్నయ్యశాస్త్రి,
ఎం.ఏ. (సంస్కృతం); ఎం.ఏ (తెలుగు);
ఎం.ఏ. (ఎ.ఐ.హెచ్.సి.ఎ); ఎం.ఇడి.

ప్రధానోపాధ్యాయుడు,
ముళ్ళపూడి నారాయణ శాస్త్రి
మెమోరియల్ ఓరియంటల్
హైస్కూలు, రేపల్లె - 522 265,
గుంటూరుజిల్లా - ఆం.ప్ర.

నా మానస వాణి

మిత్రులు బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వెంటక నాగ శ్రీరామ శర్మగారు వేదమూర్తులై సంస్కృత మహాభారతంలోనున్న "భారత సావిత్రి" ని తెలుగులోనికి అనువదించడం చాలా ముదావహం. అనువాదం కడు రమణీయంగా సాగినది. సంస్కృత శ్లోకాలను తెలుగులోనికి అనువదించు సమయమున తీసికొనవలసిన జాగ్రత్తల విషయంలో శ్రీ శర్మగారు కృతార్థులైనారు. కేవలం సంస్కృత పదాలను యథాతథంగా అనువదించడమే కాకుండా వివరణ ఈయదగిన పదాలకు తగిన వివరణ ఆయా సందర్భాలలోను, గ్రంథాంతమందునను ఇచ్చినారు. సామాన్యులకు కూడా అర్థమగుశైలిలో శ్రీ శర్మగారు దీనిని అనువదించి కృతార్థులైనారు.

ఈ గ్రంథంలో వ్యాసునకు గణేశుడు భారతలేఖకుడైన తీరు, శ్రీకృష్ణ రాయబారం, కురుక్షేత్ర సంగ్రామం మొ॥ ఘట్టాలు మిక్కిలి రసవత్తరంగా సులభశైలిలో అనువదింపబడినవి. శ్రీకృష్ణుని, విదురుని మాటలలోని అద్భుతమైన వివిధ ధర్మాలను, నీతులను చక్కగా హృద్యంగా అనువదించారు. ఆయా సందర్భములలో తెలుగు భారతం నుండి అవసరమైన రసస్ఫోరకమైన పద్యాలను గూడా శ్రీ శర్మగారు ఉదహరించి పాఠకుల మనస్సును రంజింపజేయుటకు తగువిధంగా ప్రయత్నించారు. కురువీరులలో ఎవరెన్నిదినములు యుద్ధము చేసిరో, ఎంతెంత సైన్యాన్ని సంహరించిరో తెలుపుచూ 18 అక్షౌహిణుల సైన్యం వివరములు, కురుక్షేత్రసంగ్రామమును యజ్ఞముతో పోల్చిన శ్లోకములను చక్కగా అనువదించడమే గాక ఆ సందర్భంగా హోమద్రవ్యాల వివరణలు గూడా ఇచ్చినారు.

పంచపాండవుల భార్యలు, వారి పుత్రులు, ఉపపాండవుల పేర్లు, వారి పుత్రుల పేర్లు, సమబలిష్ఠుల పేర్లు, అతిరథులు, మహారథుల వివరణ ధృతరాష్ట్రుని నూర్గురు సంతానం పేర్లు అన్నింటినీ కృషిచేసి ఒక జాబితాలో పొందుపరచి పాఠకులకు విషయం శ్రమలేకుండా కరతలామలకం అగునట్లు చేసినారు.

ఈ గ్రంథం భారత జిజ్ఞాసువులకు మిక్కిలి ఉపకరించే గ్రంథం. ఇంకా ఇట్టి అనువాద రచనలు, స్వీయ రచనలు అనేకములు చేయు శక్తి శ్రీ శర్మ గారికి ప్రసాధించాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఇట్టి సద్గ్రంథ సదనువాదమును ఒక్కసారి పఠించి నా మనస్సులోని ఈ నాల్గుమాటలను పాఠకలోకానికి వెలువరించి చెప్పే అవకాశమును కల్గించిన శ్రీ శర్మగార్కి ధన్యవాదములు తెలుపు కొనుచున్నాను.

"శుభం భూయాత్!"

శ్రేయోభిలాషి

హరి అన్నయ్యశాస్త్రి

శ్రీరామాయణతత్వజ్ఞ, శ్రీమద్భాగవత విశారద అవధాన త్రివేణి,
ఆమ్నాయ పంచాస్య, ఉభయ భాషా శతావధాని, భాషా ప్రవీణ
సాహిత్య, మీమాంసా, విద్యాప్రవీణ,
డా॥ చిఱ్ఱావూరి శ్రీరామశర్మ,
ఎం.ఏ. (సంస్కృతం, తెలుగు); పిహెచ్.డి.

రీడర్,
గౌతమీ విద్యాపీఠం,
రాజమండ్రి - 5.

శుభాశంసనము

విద్వద్వంశమున పుట్టి తమసోదరులు, తాము, తమందరి సంతానము వేదాధ్యయన పరాయణులైన "శ్రీ గుళ్లపల్లి వెంకటనాగ శ్రీరామశర్మగారు" "భారత సావిత్రి"ని తెలుగులో ఆంధ్రుల కందించే ఈ ప్రయత్నంలో పడిన శ్రమ నాకు తెలియును. పైరీతిగా పుత్రపౌత్ర పరంపర వేద విద్యాలంకృతమైన కొన్ని కుటుంబములలో బ్రహ్మశ్రీ గుళ్లపల్లి సీతారామావధానులు గారి కుటుంబము విశిష్టత గలది. అందు అభిజాతులై తండ్రియే ఆచార్యుడుగా వేదాధ్యయనము చేసి శ్రీ వఢ్రి వెంకటశాస్త్రుల వారి వద్ద సాహిత్యమును పఠించి దానితో లోకోపకార బుద్ధితో "సుభాషిత సంగ్రహము"ను అందించి తల్లక్ష్యముతోనే ఈ ఆంధ్రీకృత "భారత సావిత్రి" గూడా ఇపుడందించుచున్నారు శ్రీ గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ గారు.

శ్రీమద్రామాయణమునకు "గాయత్రీ రామాయణము" వలె మహాభారతమునకు "భారత సావిత్రి" కొందరిందు ప్రక్షిప్తాదులున్నవని అందురు. మరికొందరు మరి ఒకటందురు. అందురుగాక..! ఈ గ్రంథము కొంతకాలమునకు పూర్వము చాలామంది శిష్టుల నోళ్ళలో నిత్యపారాయణ గ్రంథము సంకలనకారుల దృష్టిలో లోకక్షేమము ప్రధాన లక్ష్యము - అనువాదకులును ఆదృష్టి కలిగియున్నారు. దీని నధ్యయనం చేసినా (పఠించినా) శ్రవణం చేసినా ఫలం చెప్పింది శాస్త్రం. ఈ భారత సావిత్రి నీలకంఠీయాది భారత వ్యాఖ్యానములలో ఉదాహృతమై యున్నది. కావున సహృదయలోకం పారాయణాదుల ద్వారా ఆ సత్ఫలితాన్ని తాము, తమవారందరూ పొందునట్లు చేయుట ఈ శ్రీరామశర్మగారు చేసిన కృషికి ఫలము. శ్రీ శర్మగారికి పాఠకులందరి ఆశీస్సులు ప్రశంసలు - ఫలము - స్వస్తి.

ఇట్లు

9-1-2006
పార్థివ పౌష శుక్ల దశమీ సోమవారం

డా॥ చిఱ్ఱావూరి శ్రీరామశర్మ

State Best Lecturer Awardee,
విద్యాలంకార, భాషా ప్రవీణ, పరిశోధన ప్రవీణ,
డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ శర్మ,
ఎం.ఏ., ఎం.ఏ., పిహెచ్.డి.

రీడర్,
ఆంధ్రజాతీయ కళాశాల,
మచిలీపట్నం.

శ్రీ శృంగేరీ జగద్గురుమహాసంస్థానం పురాణ విద్వాన్

సమీక్ష

వేదంలో సారం గాయత్రి అని మనుస్మృతి చెప్పినది. మహాభారతంలో సారం "భారత సావిత్రి". అది మహాభారతంలో చివర స్వర్గారోహణ పర్వంలో నాల్గు శ్లోకాలలో ఉంది. వావిళ్ళవారా శ్లోకాలను తమప్రాతస్స్మరణంలో చేర్చారు. అది సముచితం. ఒక భారత ప్రతిలో ఈ పెద్ద "భారత సావిత్రి" కూడా ఒక అధ్యాయంగా ఉంది. గ్రంథం చివర "ఇతిశ్రీ మహాభారతేస్వర్గారోహణ పర్వణి ధృతరాష్ట్రస్య సంజయోపదేశోనామ అశీతితమోధ్యాయః" అనే గద్య ఒక ప్రతిలో ఉన్నది. దీనివల్ల ఇది ధృతరాష్ట్రునికి సంజయుడు చెప్పినదని, ఇది స్వర్గారోహణపర్వంలోనిదని తోస్తుంది. మరోప్రతిలో "ఇతిశ్రీ మహాభారతే వ్యాసవిరచితం భారత సావిత్రీస్తోత్రం సంపూర్ణమ్" అని ఉంది. మహాభారతాన్ని పరిష్కరించిన పండిత రామచంద్రశాస్త్రి కింజ్‌వాడేకర్‌గారు దీనిని హరివంశానికి చివర వేరే గ్రంథంగా ముద్రించారు.

కొన్ని భారత విరుద్ధ విషయాలు కూడా ఉన్నవి. క్రింది శ్లోకంలో విషయం గమనించండి.

శ్లో ॥ నవనాగసహస్రేషు నాగేనాగే శతంరథాః ।
రథే రథే శతం చాశ్వా అశ్వే అశ్వే శతంనరాః ॥

9 వేల ఏనుగు లందు ఒక్కొక్క ఏనుగుకు నూరే సిరథాలు, ఒక్కొక్కరథానికి నూరేసి గుర్రాలు, ఒక్కొక్కగుర్రానికి నూరేసి సైనికులు ఉన్నారని దీని భావం. ఏనుగుకుమావటీడు, యోధుడు - గుర్రానికి ఆశ్వికుడు - రథానికి సారథి, రథికుడు ఉండాలి కదా! 9000 × 100 × 100 × 100 = 9,00,00,00,000. ఇలా దీనిలో తొమ్మిది వందల కోట్ల సైన్య సంఖ్య ఉంది. మహాభారత యుద్ధంలో పాల్గొన్న సైన్యం 18 అక్షౌహిణీలే. కాబట్టి ఇది భారతానికి విరుద్ధం.

"భారత సావిత్రి" లో భాష సరళంగాను, భావాలు ఆకర్షణీయంగాను ఉన్నాయి. దీనివల్ల ఈ గ్రంథానికి చాలా వ్యాప్తి ఉంది. విద్యానిధి సిద్దేశ్వరశాస్త్రి, విద్వత్కులశేఖర చింతామణి వినాయకవైద్య తమగ్రంథాలలో భారత సావిత్రి శ్లోకాలను దహరించారు.

దీనిలో చాలా విశేషాలున్నాయి. అనువాదకులు వాటిననువదించడంతో తృప్తిపడక మరెన్నో అంశాలను చేర్చి భారత జిజ్ఞాసువుల కృతజ్ఞతకు పాత్రులయ్యారు.

తెలుగులో ప్రాచీన సంస్కృత గ్రంథాలను ముద్రించే వారు తగ్గిపోయిన యీ కాలంలో భారత సావిత్రి మూలంతో పాటు అనువాదం కూడా కూర్చి ప్రకటించిన వేదపండితులు బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి శ్రీరామశర్మగారు అభినందనీయులు.

వీరు లోగడ సుభాషిత సంగ్రహాన్ని అనువాద సహితంగా ప్రకటించారు. పుస్తకరచన, అంతకంటె ముద్రణ, అంతకంటె దానిని యోగ్యులకు అందజేయగలగడం శ్రమావహమైన అంశాలు. కాబట్టి మరోమారు వీరినభినందిస్తున్నాను. అభిప్రాయమడిగి, నాచేత భారత సావిత్రిని చదివించినందుకు ధన్యవాదములు.

ఇట్లు

విద్వద్విధేయుడు

మచిలీపట్నం
3-1-2006

డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ శర్మ

శ్రీ తంగిరాల శ్రీరామచంద్ర ప్రసాద్
B.Sc.

శుభాభినందనము

శ్లో ॥ భారతం పంచమంవేదం యః పఠేచ్ఛృణుయాదపి
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణుసాయుజ్యమాప్ను యాత్ ॥

మన భారతీయులకు సనాతన ధర్మమును, ధర్మాచరణ విధానమును వేదములు ప్రసాదించినవి. వేదముల తర్వాత మహాభారతము ధర్మ ప్రతిపాదన చేసి పంచమ వేదముగా ప్రసిద్ధిగాంచినది. ధర్మార్థ కామ మోక్ష పురుషార్థములు, తత్సాధనములను వేదవ్యాస మహర్షి చేత మహాభారతము నందు విపులముగా విశదీకరించబడినవి. సర్వ ఉపనిషత్సారమైన భగవద్గీత, సర్వదుఃఖములనుండి విముక్తిని ప్రసాదించే విష్ణుసహస్ర నామములు భారతము మనకందించినది. అగాధమైన మహాభారత సముద్రంలో మరో ఆణిముత్యము ఈ "భారత సావిత్రి". భారతదేశానికి, మహాభారతమునకు అవినాభావ సంబంధమున్నది. భారతగాధ అందరికీ తెలిసిన ప్రసిద్ధగాధ అయినా గ్రంధతాత్పర్యము స్పష్టముగా తెలిసికొనుట కష్టసాధ్యము. మన తెనుగు ప్రజల సుకృతం వలన కవిత్రయంగా ప్రసిద్ధిగాంచిన నన్నయభట్టారకులవారు, తిక్కన సోమయాజి, ఎఱ్ఱన సంస్కృత మహా భారతమును ఆంధ్రీకరించి మనకందించినారు. ఎందరో మహానుభావులు భారతమును పఠించి వివిధ రీతులలో స్పందించి, తమ స్పందనలను తెనుగు వార్కి అందించినారు. అట్టివారిలో శ్రీకృష్ణరాయబారం, కురుక్షేత్రయుద్ధం "పాండవోద్యోగవిజయాలు'' నాటక రూపంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే శైలిలో వ్రాసిన శ్రీ తిరుపతి వేంకట కవులు అగ్రగణ్యులు.

బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వెంకట నాగశ్రీరామ శర్మావధాని బహుప్రయాసలకోర్చి ఈ "భారత సావిత్రి'' సమకూర్చినారు. పూర్వం పెద్దలు సంస్కృత శ్లోక రూపంలో ఉన్న ఈ "భారత సావిత్రి''ని నిత్యపారాయణ చేసెడివారు. శ్రీ ప్రయాగ సుబ్రహ్మణ్యం గారి నుండి భారతసావిత్రిలోని 60 శ్లోకాలను మాత్రం పొందగల్గినారు. మహారాష్ట్ర పండితులు శ్రీరామచంద్ర శాస్త్రి కింజ్‌వాడేకర్ గారిచే సంకలనము చేయబడిన మహాభారత స్వర్గారోహణ పర్వాంతర్గతమైన ఈ "భారత

సావిత్రి''ని సంపాదించినారు. శ్రీ శర్మావధాని గారు సంస్కృత భారత సావిత్రికి తాత్పర్యమును మాత్రమే గాక తెలుగు భారతమునుండి, పాండవోద్యోగ విజయాలలోని శ్రీకృష్ణ రాయబారము నుండి పద్యాలను సందర్భోచితంగా ఇందులో పొందుపరచినారు. విదురుడు శ్రీకృష్ణునికి విందు చేయు ఘట్టంలో పూర్వం పెళ్ళిళ్ళలో ఆడవారు పాడే "విదుర విందు'' పాటను జతచేయుట హృద్యంగా ఉన్నది. ఇవిగాక శ్రీ శర్మగారు దుర్యోధనుని సోదరుల పేర్లు, ఉపపాండవుల వివరము, అక్షౌహిణీలలోని సైన్య విభాగముల గురించి సేకరించి గ్రంథస్థం చేయటం వారి కృషికి నిదర్శనం.

శ్రీ గుళ్ళపల్లి వెంకటనాగశర్మావధాని గారు తనకు తెలిసిన విషయములను ఇతరులకు తెలియజేయాలని, పదుగురి చేత చదివించాలని పడే తపన, ఈ "భారత సావిత్రి''ని తాత్పర్యసహితంగా పుస్తకరూపంలో తీసికొని రావడానికి వారి చేసిన కృషి శ్లాఘనీయము - అభినందనీయము.

శ్రీ ఉమాపాలేశ్వరస్వామి శ్రీ శర్మావధాని గార్కి - మరిన్ని అమూల్య విషయములను పాఠకులకు అందించే నిమిత్తం - ఆయురారోగ్య ఐశ్వర్యములను సిద్ధింపజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

బుధజన విధేయుడు

తంగిరాల శ్రీరామచంద్ర ప్రసాద్

ఇరగవరం

పుష్య శు॥ పాడ్యమి పార్థివ

వందన - బంధనములు

అనేక జ్ఞాన విజ్ఞాన విషయములు పొందుపరచబడిన పుస్తకాన్ని రచయిత నవ శకపు ఉపనిషత్తుగా అందించారనిపిస్తోంది. పంచమ వేదంగా ప్రసిద్ధిగాంచిన మహాభారతము పుట్టు పూర్వోత్తరాల నుండి అన్ని పాత్రలను విశదీకరిస్తూ చేసిన సమీకరణము ఒక గొప్ప ప్రయోగమే. రచయిత బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వేంకట నాగ శ్రీరామశర్మ గారు నిరంతర సత్యాన్వేషకులుగా ఇటువంటి విషయాలను పొందుపరుస్తూ గతంలో అందచేసిన "సుభాషిత సంగ్రహము" అనే పుస్తకం ఎంతో విజ్ఞానాన్ని, జ్ఞాన భిక్షను పెట్టేదిగా భావించిన నేను ఇటువంటి రత్నాల వీచికలను అందించే రచయిత మరిన్ని ఉపయుక్తమైన రచనలను అందించి మాలాంటి పుస్తక ప్రియులను మరింత విజ్ఞానవంతులను చేస్తారని ఆశిస్తూ గ్రామ పరిపాలకులైన శ్రీ పాలేశ్వర, కేశవస్వామి వార్ల అనుగ్రహం కలగాలని ప్రార్థిస్తున్నాను.

" శుభమ్ "

ఇరగవరం

పీసపాటి అనంత పద్మనాభ దైవజ్ఞ శర్మ
జర్నలిస్ట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు
గ్రహీత, అధికార భాషా సంఘం
జిల్లా సభ్యులు,
శ్రీ వాడ్రేవు సుందర్రావు

వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకులు,
శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
తణుకు.

జయం

సహృదయులు, ఆప్త మిత్రులు శ్రీ గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామ శర్మగారు లోకశ్రేయస్సు కాంక్షించి వెలువరిస్తున్న రెండవ గ్రంథం ఈ "భారత సావిత్రి". నిర్మాణ దశలో ఉన్న ఈ గ్రంధాన్ని చూడగానే నాకెంతో సంతోషం కలిగింది. ఆ ఆనందానికి వెనుక అనేక అంశాలున్నాయి.

మొదటి నాకు నచ్చిన, నేను మనసారా మెచ్చిన మహాభారత కథ ఈ భారత సావిత్రికి మూల కథ కావడం. భారత మంటే నాకెంతో ఇష్టం. నాకే కాదు భారతమంటే ఇష్టంలేని వారు ఎవరుంటారు కనుక ? అందరూ, ముఖ్యంగా తెలుగువాళ్ళందరూ భారతాన్ని ఎంతో ఇష్టపడతారు. అందుకు ఒక్కటే కారణం భారతానికి, తెలుగువారి జీవితానికి ఎంతో సాన్నిహిత్యం ఉండటం భారత పాత్రలు తెలుగు సమాజంలో కన్పించే సజీవ పాత్రలు అంతవరకు ఎందుకు? మనలోనే ఒక వైపు దుర్యోధనుడు, మరొక వైపు ధర్మరాజు కన్పిస్తారు. శకుని ఏదో మూల నిలబడి మన అంతరాత్మలోనికి తొంగిచూస్తుంటాడు. మన పిల్లల విషయంలో మనమూ అనేక సందర్భాలలో ధృతరాష్ట్రుల మైపోయి యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని మరచిపోతుంటాము. నా దృష్టిలో మహాభారతానికి, మన జీవితానికి మధ్య ఎంతో సామీప్యత ఉందనిపిస్తుంది. అందుకే మహా భారతంపై ఎవరు ఏ కృషి చేసినా నాకెంతో సంతోషం కలుగుతుంది. అది మన జీవితానికి సంబంధించినది అన్పిస్తుంది. నిజానికి మహాభారత కావ్యం తొలిపేరు జయ వేదవ్యాస మునీంద్రుడు ఆ కావ్యాన్ని లోకానికి అందించినప్పటికీ అది "జయ" పేరుతోనే ప్రసిద్ధి చెందింది. మానవుడికి ధర్మార్థ కామ మోక్షాలలో జయం చేకూర్చే విధానం, ఈ కావ్యంలో ప్రతిపాదించబడింది. కావున ఇది జయ కావ్యమయింది.

వ్యాసప్రోక్తమైన భారతాన్ని దేవలోకంలో నారద మునీంద్రుడు, పితృలోకంలో ఆచార్య దేవలుడూ, గరుడ, గంధర్వ, యక్ష, రాక్షస లోకాలలో శుక మహర్షి, నాగలోకంలో సుమంతుడూ, మన మానవ లోకంలో వైశంపాయనుడూ వ్యాప్తి చెందించారు.

"జయ" కావ్యంలో కేవలం 8,800 శ్లోకాలు మాత్రమే ఉన్నాయని, అది "భారత" రూపానికి చేరాక అది "24000" శ్లోకాలకు చేరిందనే అంటారు. పరిశోధకులు చరిత్ర దృష్టిలో పరిశీలిస్తే క్రీ॥పూ॥ 5వ శతాబ్దంలో జీవించిన "పాణిని" అనే సంస్కృత పండితుడు తన "అష్టాధ్యాయి"లో భారతాన్ని మహాభారతమనే పేరుతో పేర్కొన్నాడు. మహాభారతంలో లక్షకు పైగా శ్లోకాలున్నాయి. కలకత్తాలో లభిస్తున్న, ఒక మహాభారత సంస్కరణ ప్రతి ప్రకారం ఒక లక్ష ఏడువేల నాలుగు వందల ఎనభై శ్లోకాలున్నాయి.

గ్రీకు భాషలో వ్రాయబడి ప్రపంచ ప్రసిద్ధి చెందిన మహాకావ్యాలైన "ఇలియడ్" "ఒడిస్సీ" కావ్యాలు రెండింటినీ కలిపినా అవి మహాభారతం కన్నా చిన్నవే. ప్రాచీన జర్మన్ భాషలోని 'నిబిలుంగెన్" పర్షియన్ భాషలోని "షానామా"ల కన్నా మహాభారతం అతి విశాలమైనది, ఎంతో ప్రాచీనమైనది. ఇంత గొప్ప కావ్యాన్ని ఇంతటి మహాకావ్యాన్ని ఈ దేశం, ఈ భారతదేశం మాత్రమే కలిగి ఉంది. ప్రపంచంలోని ఏ దేశానికీ ఇంతటి గొప్ప సంపద లేదు. అందుకే భారతీయుడిగా భారతంపై ఎవరు ఏ కృషి చేసినా నా మనసు ఆనందంతో పులకరించిపోతుంది.

భారతం కేవలం కావ్యం మాత్రమే కాదు. అదొక మహాసాగరం. అదొక కావ్య కల్ప వృక్షం. ఆ కల్పవృక్షం నుండే అనంతర కాలంలో ఎందరో ఎన్నో గొప్ప కావ్యాల్ని సృష్టించారు. కవికుల గురువైన కాళిదాసు "అభిజ్ఞాన శాకుంతలం" కావ్యం, భారవి రచించిన "కిరాతార్జునీయం" మాఘుడి "శిశుపాల వధ" శ్రీహర్షుడి "నైషధ కావ్యం" ఇలా ఎన్నో ఎన్నెన్నో కావ్యాలు మహాభారతమనే మహాకావ్యం నుండి ప్రేరణ పొందినవే.

అటువంటి మహానుభావులు చేసిన ప్రయత్నం వంటిదే ఈనాడు "భారత సావిత్రి" రూపంలో శ్రీరామశర్మ గారు చేశారు. అందుకే నేనంటున్నాను వీరికి "జయం". వీరి ప్రయత్నానికీ "జయం".

స్వార్థమే జీవితంగా, సంపద సముపార్జనే జీవితధ్యేయంగా జీవనపు యాంత్రికతలో కొట్టుకుపోతున్న మానవాళికి ధర్మమార్గాన్ని దర్శింపజేయడానికి, జీవన సత్యాన్ని ఆవిష్కరించడానికీ ఇటువంటి ఎన్నో కావ్యాల అవసరం ఈనాడు ఎంతో ఉంది. ఆ అవసరాన్ని ఈ కావ్యం కొంతైనా తీరుస్తుందని ఆశిస్తూ...

మీ

తణుకు **వాడ్రేవు సుందర్రావు**

Dr. G.S.R. Krishna Murty,
M.A., Ph.D.,
Reader, Dept of Sahitya

Rashtriya Sanskrit Vidyapeeth
(Deemed University)
Tirupati - 517507

భారత సావిత్రి పారాయణం - ఋషి ఋణ విమోచకం

మనిషి పుడుతూనే మూడు ఋణాలతో వస్తాడు. ఋణం చేసి తీర్చలేని వాడు సమాజంలో నిందింపబడతాడు. ఆ ఋణాలలో ఋషిఋణం ఒకటి. ఋషులంటే కృషిచేసినవారు. పెద్దలను ఆశ్రయించి పాండిత్యాన్ని సంపాదించి, దీనిని తమ అనుభవంతో అందించారు. వారు అందించిన గ్రంథాలను చదవటంతో మనకున్న ఋషి ఋణం తీరుతుంది. వారి వారి యోగ్యతలను బట్టి ప్రతివాడు నియమబద్ధంగా వేద శాస్త్ర పురాణేతిహాసాలను పఠించాలి. ఇలా నియమ పూర్వక గ్రంథపఠనం ఋషి ఋణం తీర్చటానికి తరుణోపాయం. అందుకే అంటారు పెద్దలు...

ప్రాతః ద్యూత ప్రసంగేన మధ్యాహ్నే స్త్రీ ప్రసంగతః ।
రాత్రౌ చోర ప్రసంగేన కాలోగచ్ఛతి ధీమతామ్ ॥ అని.

ఇది ఒక చమత్కార శ్లోకం. పొద్దునే లేచి జూదప్రసంగంతోటి మధ్యాహ్నం -స్త్రీ ప్రసంగంతోటి, రాత్రి చోర ప్రసంగంతోనూ బుద్ధిమంతుల సమయం గడుస్తూ ఉంటుందట. దీనిలో అంతరార్థం ఏమిటంటే ప్రాతః కాలంలో మాయాజూదంలో ఓడి న్యాయంగా యుద్ధం చేసి గెలిచిన పాండవుల చరితం చదవాలి. మధ్యహ్నాం మహా పతివ్రత అయిన ఆ సీత యొక్క చరితం వినాలిట. రాత్రి చిత్తచోరుడయిన వెన్నదొంగ కృష్ణుని ప్రసంగంతో కాలక్షేపం చేయాలి. ఇలా భారత రామాయణ భాగవతాల ప్రసంగంతో పెద్దల సమయం గడుస్తుందని చమత్కారం. ఇలా నిరంతరం బ్రాహ్మణ ముఖం నుంచి ఈ గ్రంథాలను అధ్యయనం చేసి ఋషి ఋణం తీర్చుకోవాలి.

మారుతున్న సమాజనైతిక విలువలతో ఎవరికీ తీరుబడిలేక పురాణేతిహాసాలను పుక్కిట పురాణాలుగా హేళన చేస్తున్న కలికాలం యిది. అందుకే భారత రామాయణ భాగవతపురాణాలు తీరిక సమయంలో కొంతమంది ఆస్తికులయినా పారాయణం చేయుట కోసం ఆయా ఉద్గ్రంధాల సంగ్రహాలు వెలువడ్డాయి. లక్ష శ్లోకాల మహాభారతానికి సంగ్రహ రూపమే భారత సావిత్రి. ఈ గ్రంథం అధ్యాయం నిత్యం పారాయణం చేస్తే మహాభారతం చదివిన ఫలం లభిస్తుందని ఫలశ్రుతి చెబుతోంది.

పూర్వకాలం ప్రతి ఆస్తికుని నోటా ఈ భారత సావిత్రి నర్తిస్తూయుండేది. కాలక్రమేణా అటువంటి పెద్దలు కూడా అంతరిస్తున్న సమయం ఇది.

ఈ విషమ పరిస్థితిలో ఈ కలికాలంలో బ్రహ్మశ్రీ గుళ్లపల్లి వెంకటనాగ శ్రీరామ శర్మ ఈ భారతసావిత్రిని పరిష్కరించి తెలుగు అనువాదంలో ముద్రింపించి అందరికీ అందుబాటులోకి తేవాలనే తపనతో పాటుపడుతున్నాడు.

వారిది ఇరగవరం. ఈ ఊరి పండితులు యావద్భారతంలోనే కాక విశ్వంలో కూడా తెలియనివారుండరు. ఈ ఊరిగడ్డ అటువంటిది. ఆ గడ్డలో అనాదికాలం నుంచీ వేదాలను రక్షిస్తున్న వేద రక్షక వంశం గుళ్లపల్లి వారి వంశం. ఆ వంశంలో పుట్టి మరొక రెండు మూడు తరాల వరకూ వేదరక్షణకు భయం లేనట్టుగా కుమారులనూ, మనుమలనూ, స్వాధ్యాయ వేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఉజ్జయిని సాందీపని వేద విద్యా ప్రతిష్ఠాన విద్వాంసులు, అప్రతి గ్రహీతలు, సాంగవేదాధ్యయన సంపన్నులు ఆనాటి గురుకులపతులను తలపింపచేస్తున్న బ్రహ్మశ్రీ సీతారామావధాన్లు గారు ఈ వంశానికి తలమానికం లాంటి వారు. వీరు వేదాధ్యయనంతోపాటు అర్థాన్ని కూడా అనుసంధానం చేయగల సాహితీవేత్తలు. అటువంటి మహానుభావుల పుత్రరత్నము, శిష్యరత్నమే శ్రీ వేంకట నాగ శ్రీరామశర్మగారు. వీరి తాతగారు కీ॥శే॥ బుచ్చి రామావధానులుగారు సకల పురాణ ప్రవక్తలు, ప్రస్థానత్రయీధ్యాపక బృందారకులు.

చిన్నతనం నుంచీ వారి తాతగారి సాంగత్యంలో తండ్రిగారి శుశ్రూషలో, ప్రముఖ న్యాయ సాహిత్య వేదాంత నిష్ణాతులైన కీర్తికాయులు బ్రహ్మశ్రీ వడ్డీ వెంకట శాస్త్రిగారి వద్ద సమస్త శాస్త్ర గ్రంథాలను అధ్యయనం చేసి సుభాషిత సంగ్రహం లాంటి పుస్తకాలను తేటతెలుగులో అనువాదం చేసి తమవంతు ధర్మరక్షణ బాధ్యతను నిర్వహిస్తున్న వారి కృషి కడు ప్రశంసనీయం. వారు అందించే ఈ భారత సావిత్రి గ్రంథం పఠనం ఋషి ఋణ విమోచనానికి సాధకరత్నం.

ఇట్లు

డా॥ జి.ఎస్.ఆర్. కృష్ణ మూర్తి

భాషాప్రవీణ, ఉత్తమ అధ్యాపక
డా॥ బులుసు
వెంకటసత్యనారాయణ మూర్తి
M.A., M.Phil, Ph.D.

వ్యవస్థాపకులు - కళాగౌతమి
విశ్రాంత ప్రాధ్యాపకులు
రాజమండ్రి.
ఫోన్ : 0883-2441829

అనుమోదం

బహుభాషల బహు విధముల
బహుజనముల వలన వినుచు భారత బద్ధ
స్పృహులగు వారికి నెప్పుడు
బహుయాగంబుల ఫలంబు పరమార్థమిలన్ 1-1-17

భారత పఠనం బహుపుణ్య ప్రదం. బహువ్యాపకమైన నేటి సమాజంలో విస్తర్మైన భారతాన్ని పఠించడం భారమే అవుతుంది. మరి ఏంచేయాలి? ప్రతిదానికి తరణోపాయం ఉంటుంది.

అదే "భారత సావిత్రి" పఠనం. భారత పఠనం వల్ల కలిగే ఫలితమంతా "భారత సావిత్రి" పఠనం వల్ల కలుగుతుందిట. ఇంక సందేహమెందుకు? సులభమైన మార్గం దొరికినప్పుడు అనుగమించడం విజ్ఞత అవుతుంది.

సాధారణంగా భారత కథ ప్రధానాంశాలు చాల వరకు చాలామంది తెలిసే ఉంటాయి. అలాగే అనేక సందేహాలు ఉంటాయి. ఈ సందేహాలకి "భారత సావిత్రి"లో సమాధానాలు దొరుకుతాయి. కాబట్టి "భారతం" చదువు తామన్నవారు కూడా ఈ "భారత సావిత్రి" చదవాలి.

ఇది ప్రాచీనమైనా ప్రచారంలేకపోవడం చేత ప్రత్యేకంగ ఆంధ్ర దేశంలో మరుగున పడిపోయింది. మరి, ఈ పని శ్రీ శర్మగారి ద్వారా జరగాల్సి ఉందేమో! పోతన గారు చెప్పినట్లు ఇంతవరకు, ఈ పద్ధతిలో సంతరించాలని అనుకున్న వారు గాని, ఆచరణలోకి తెచ్చిన వారు కాని లేకపోవడం శ్రీ శర్మగారి అదృష్టం.

ఇంతకుపూర్వమే ఒక గ్రంథాన్ని విడుదల చేసిన అనుభవంతో ఈ గ్రంథాన్ని మరింత అందంగ తీర్చిదిద్దేరు. అనేకమైన అద్భుతమైన విషయాల్ని సుందరంగ, సులభంగ, సుగ్రాహ్యంగ పాఠకుల కందించారు. అడుగడుగున పెద్దల సహకారం స్వీకరించారు.

→

గురువుగారి దివ్య ఆశీస్సులతో



శ్రీ కందుకూరి శివానంద మూర్తి గారు

→

ఈ గ్రంథాన్ని ఆస్వాదించడం ద్వారా శ్రీ శర్మగారి శ్రమకు తగిన ఫలితాన్ని ఆంధ్ర పాఠకులు అందిస్తారని ఆశిస్తూ, మరుగున పడిన మన అమూల్యమైన సాహిత్య సంపదని మెఱుగు పెట్టి శ్రీ శర్మగారు మనకందివ్వాలని ఆశీర్వదిస్తూ -

విదితముగ వీని నెల్లను
జదివిన ధన్యులకు వినిన సజ్జనులకు న
భ్యుదయమగు, సర్వ తీర్థ స
ముదయస్నాన, బహుయాగముల ఫలములగున్ 3-2-283

- డా॥ బులుసు వెంకటసత్యనారాయణ మూర్తి



'శ్రీదేవి' అమ్మవారు

ఇరగవరం



శ్రీ కేశవ స్వామి వారు
ఇరగవరం

గురుదేవులు



శ్రీ వద్ది వెంకట శాస్త్రి, శ్రీమతి సూరమ్మ గార్లు

మాతాపితరులు



శ్రీ గుళ్ళపల్లి సీతారామావధాన్లు, శ్రీమతి లక్ష్మీనరసమ్మ గార్లు

అస్మత్ పితామహః (తాతగారి గురించి) ఇరగవరంలో పుట్టిన ప్రఖ్యాతిగాంచిన పండితుల గురించి



బ్రహ్మశ్రీ గుళ్లపల్లి బుచ్చిరామావధానులు గారు

పౌరాణిక సార్వభౌమ - కర్మిష్ఠి - వేదాంత శాస్త్ర పారీణులు అగు బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి బుచ్చిరామావధానులు గారు మా పితామహులు. వీరు గత పార్థివనామ సం॥(1945)లో శ్రీ రామకృష్ణ చైతన్య సంఘము వారిచే మద్రాసులో శ్రీ రామకృష్ణ చైతన్య మందిరము నందు శ్రీ వాల్మీకి రామాయణ ప్రవచనము చేసిరి. 1946 సం॥రం॥లో చెన్నపట్నంలోని (చెన్నై) టి.నగర్‌లో శ్రీ భగవద్గీతా మిత్రమండలి

వారి ఆధ్వర్యంలో శ్రీమద్రామాయణమును ప్రవచించిరి. 1950 సం॥రం నుండి 1952 సం॥రం వరకు రాజమండ్రిలో శ్రీ ఉమామార్కండేయ స్వామి వారి ఆలయంలో రామాయణ, భారతములను ప్రవచించిరి. 1953వ సం॥రం నుండి 1960 సం॥రం॥ వరకు విజయవాడలోని వివిధ దేవాలయములలో-రామాయణ-భారత-భాగవతములను ప్రవచించిరి. 1961 నుండి 1970 వరకు సికింద్రాబాద్‌లోని జటప్రోలు మహారాజా వారి సంస్థానంలో మహాభారతమును ప్రవచనం చేసి రాజావారి ప్రశంసలను-సన్మానమును పొందిరి. ఇంకనూ అనేక ప్రసిద్ధ స్థలములయందు పురాణములను ప్రవచనం చేసిరి. 1971 సం॥రంలో ప॥గో॥జిల్లా కేశవరంలోని గీతాభవనమునందు రామాయణ భగవద్గీతోపన్యాసములను చేసిరి. శ్రీశ్రీశ్రీ జగద్గురు కంచికామకోటి పీఠ పరమాచార్యులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహా స్వాములవారు సికింద్రాబాద్‌లోని స్వరాజ్య ప్రెస్‌లో చాతుర్మాస్య దీక్షావ్రతం చేసే సమయంలో శ్రీవారి ఆజ్ఞానుసారం శ్రీవారి సమక్షంలో ప్రస్థాన త్రయం (సూత్ర భాష్యం-గీతాభాష్యం-ఉపనిషద్భాష్యములను) ప్రవచించుట వారి మహాభాగ్యం. ఇరగవరంలో అనేక మందికి తర్కశాస్త్రం అధ్యాపనం చేసిన బ్రహ్మశ్రీ తంగిరాల సూర్య సుబ్బావధాన్లు గారు తాతగారి వద్ద శంకరభాష్యమును అధ్యయనం చేసిరి. ఇంకా మాగ్రామంలో తర్కశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ కొల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి గారు వారి కుమారులు శ్రీ కొల్లి సంగమేశ్వర శాస్త్రిగారు, వేదార్థవేత్తలు, అన్నప్రదాతలగు బ్రహ్మశ్రీ తంగిరాల సూర్యనారాయణ శాస్త్రిగారు తాతగారి వద్ద వేదాంతశాస్త్రమును భాష్యములను-పురాణశ్రవణం చేసినారు. సాంసారిక జీవనంలో ఉండి కూడా తామరాకు మీద నీటిబొట్టువలె (పద్మపత్రమివాంభసా) యోగివలె జీవితమును గడుపుచున్న బ్రహ్మీభూతులు శ్రీ కొల్లి రామజోగి శాస్త్రిగారు నిత్యము శ్రీ తాతగారితో వేదాంత గోష్ఠి సల్పుతూండెడివారు. బ్రహ్మీభూతులు పీసపాటి సుబ్బరాయయజ్వగారు తాతగారు బహుమిత్రులు - సమకాలీకులు, నిత్యము, నిరంతరము అంత్యకాలము వరకు సహవాసంతో వేదాంత విషయములను ప్రవచనం చేసుకొనెడివారు. వేదోద్ధారకులు ప్రాతస్మరణీయులు బ్రహ్మశ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రిగారు, బ్రహ్మశ్రీ గండికోట

సుబ్రహ్మణ్య శాస్త్రి గారు (విజయనగర సంస్థానం) తాతగారి సమకాలీకులు.

తాతగారు ఆఖరి క్షణం వరకు కూడా భాష్యపఠనం చేస్తూనే ఉండెడివారు. వారు ధన్యజీవులు. వార్కి ఇంచుమించు సమకాలీనులలో ఉద్దండ పండితులలో బ్రహ్మశ్రీ చిర్రావూరి అనంత పద్మనాభ శాస్త్రిగారు, శ్రీమద్దులపల్లి మాణిక్య శాస్త్రిగారు, శ్రీ డోంగ్రే వీరేశ్వర కృష్ణశాస్త్రిగారు, శ్రీగోడా సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, శ్రీ రాణి నరసింహశాస్త్రిగారు, శ్రీ దెందుకూరి నరసింహ శాస్త్రిగారు, శ్రీ ధూళిపాళ రామచంద్రశాస్త్రిగారు, బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రిగారు, బ్రహ్మశ్రీ రేమెళ్ళ అన్నావధాన్లు గారు, బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి గారు, బ్రహ్మశ్రీ పేరి సూర్యనారాయణ శాస్త్రి గారు, బ్రహ్మశ్రీ కొంపెల్ల సుబ్బరాయశాస్త్రి గారు, బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణ శాస్త్రి గారు, బ్రహ్మశ్రీ లంక వెంకటరామ శాస్త్రి గారు, శ్రీ తాతగార్కి సన్నిహితులలో కొందరు - ఇంకాఎందరో మాగ్రామములో.

బ్రహ్మశ్రీ రామజోగిశాస్త్రిగారి తండ్రిగారు కొల్లి రామనాథంగారు. వీరు ఆయుర్వేదంలో అపారమైన ఖ్యాతిని వహించి ఎటువంటి రోగాన్నైనా తగ్గించెడి వారు. ధార్మిక జీవనం గడిపెడివారు. వారి వంశీకులు కొల్లి చంద్రశేఖర శాస్త్రి గారు, రామజోగి శాస్త్రి గారు ఈ నాటికీ వైద్యం కొనసాగించుచున్నారు. సాంగత్రివేదాచార్య మహామహోపాధ్యాయులు బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మగారు అధర్వ(ణ) వేదమును కాశీ వెళ్ళి చదువుకుని వ్యాప్తి చేసిన మహనీయులు వీరు కపిలేశ్వరపురంలో శ్రీ ఎస్.బి.పి.కె. సత్యనారాయణరావు జమిందార్ గారు స్థాపించిన వేదపాఠశాలకు ప్రధానాచార్యులుగా ఉంటూ ఎంతోమందిని వారి పాఠశాల ద్వారా తయారు చేయించిన మహానుభావులు వారు ఆగమ, జ్యోతిష-ధర్మశాస్త్ర, విద్యారణ్య పండితులు.

పూర్వం బ్రహ్మశ్రీ సూరికుచ్చి రామసోమయాజులుగారు అనేవారు అహోరాత్ర పారాయణ చేసేవారట. ఆ అహోరాత్రపారాయణ అనే ప్రక్రియను బహుళ ప్రచారం చేసి నేడు వ్యాప్తిచేసిన ఘనత బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠి గారిది. అనేకమందికి ఘన అధ్యాపనం చేసి, తయారుచేసి కొౌతా వారి

సంస్థలో పరీక్షాధికారిగా నియమింపబడిన బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వెంకటనారాయణ ఘనపాఠి గారు ఇరగవరంవారే. అనేక చోట్ల దేవాలయ ప్రతిష్ఠలు చేయించి ఇప్పుడు (శతమానంభవతి , శతాయుః పురుషః) నూరు సంవత్సరముల వయసు కల్గిన మహానుభావులు బ్రహ్మశ్రీ తంగిరాల సుబ్రహ్మణ్య అవధాన్లుగారు మా ఇరగవరం వారే. జ్యోతిషంలో ముహూర్తంలో వాక్శుద్ధి కల్గిన వారు. 1989 వ సం॥లో మహా వైభవంగా అగ్నిష్టోమం (యజ్ఞం) చేసిన బ్రహ్మశ్రీ పీసపాటి వెంకప్ప సోమయాజి (సిద్ధాంతి) గారిది మావూరే. వారి కుమారులు శ్రీ పీసపాటి పాలశంకర వరప్రసాద అవధాని గారు, వెంకట సుబ్రహ్మణ్య సోమయాజులు గారు, పంచాంగరచన చేయుచున్నారు. మా వశిష్ఠులు అనేకమందికి వివాహ ఉపనయన సంస్కారములను యథావిధిగా చేయించిన బ్రహ్మశ్రీ కంభంపాటి వెంకటావధాన్లుగారు. శత సంవత్సర జీవులు పెద్దలు స్మార్తంలో దిట్ట బ్రహ్మశ్రీ తంగిరాల పట్టాభి రామావధానులు గారిదీ ఇరగవరమే. సుందరకాండ పారాయణ చేయుటలో ప్రసిద్ధులు బ్రహ్మశ్రీ యడవిల్లి రామమూర్తి శాస్త్రి గారు సహస్రమాసజీవి. సూర్యోపాసకులు, బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ మేడూరి మాచేశ్వర శాస్త్రిగారు గవర్నమెంట్ హాస్పిటల్‌కు, ప్రాథమిక పాఠశాలకు స్థలదాతలు. గ్రామ సర్పంచ్‌గా కూడ పనిచేసిరి. శుక్లయజుర్వేద పండితులు శ్రీ పొన్నా శ్రీనివాసశర్మ అవధాని మా గ్రామస్థులైన శ్రీ పొన్నా పాలశంకరంగారి పౌత్రుడు.

స్వాతంత్ర సమరయోధులు తంగిరాల రామసోమయాజులు గారు, టి.కె. తిలక్ గారు, ఇంకా గ్రామాధికారులు, నండూరి వారు, మా గ్రామనామం కల్గిన ఇరగవరపువారు. బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామావధాన్లుగారు మా పితృదేవులు. అనేకమందికి వేదాధ్యాపనం చేసి వారిపేరన వేదశాస్త్ర సభ స్థాపించి ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ దశమి రోజున వేదసభ జరుపుచున్నారు. ప్రతి కార్తీక మాసంలో శ్రీ పాలేశ్వర స్వామికి బిల్వార్చన జరిపించడం, భాగవతసప్తాహము, శ్రీ రామాయణ నవాహం చేయించిన పుణ్యమూర్తి. వారి గర్భమున జన్మించడం నాసుకృతం!

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుగ్రహపాత్రులు - శ్రీ పంచముఖ

ఆంజనేయస్వామి వారి ఆశీఃపాత్రుడు - సువర్ణ గండపెండేర సన్మాన గ్రహీత - యాదగిరి గుట్ట ఆస్థాన వేద విద్వాంసులు అగు మా అన్నగారైన బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వెంకట రామసూర్యనారాయణ ఘనపాఠి గారు. నేపాల్ వెళ్ళి ఎంతో శ్రమకోర్చి లక్షరుద్రాక్షలు తెచ్చి సాంగత్రివేదాచార్య - వేదార్థాభిజ్ఞ - రాష్ట్రపతి సన్మానగ్రహీత మహో మహోపాధ్యాయ కపిలేశ్వరపురం వేదపాఠశాల ప్రిన్స్‌పాల్ అయిన బ్రహ్మశ్రీ తంగిరాల బాల గంగాధర శాస్త్రిగారి ఆచార్యత్వములో 11 చోట్లకు పైగా (వారు చెప్పిన విధానంగా) లక్ష రుద్రాక్షాభిషేకం అనే ప్రక్రియను ప్రప్రథమంగా తెచ్చిన ఘనత వీరిది. మొదటగా ఇరగవరంలో శ్రీపాలేశ్వర స్వామి వారికే ఈ లక్ష రుద్రాక్షాభిషేకం జరిగినది.

నేటికీ ప్రాచీన సంప్రదాయాలను పాటిస్తూ - ఆచార వ్యవహారములు కొనసాగిస్తున్న గ్రామం - మా ఇరగవరం. 1962వ సంవత్సరంలో అష్టగ్రహకూటమి ఏర్పడినది, దేశానికి అరిష్టమని ఇరగవరంలో పండితులు, గ్రామస్థులు ఆలోచించి అరిష్టం తొలగిపోతడం కోసం శ్రీ పాలేశ్వరస్వామి వారి ఆలయంలో సశాస్త్రీయంగా మొట్టమొదట రుద్రయాగం మహావైభవంగా జరిపించినారు.

గురుదేవులు బ్రహ్మశ్రీ వడ్డి వెంకట శాస్త్రిగారి అనుగ్రహంతో ఈ చిన్న గ్రంథరచన కొనసాగించడం మా గ్రామస్తులు, వేదాభిమాని ధార్మికులు బ్రహ్మశ్రీ తంగిరాల శ్రీరామచంద్ర ప్రసాద్ గారి ప్రోత్సాహంతో లోగడ సుభాషిత సంగ్రహం వ్రాయడం, దానికి పెద్దల ఆశీస్సులతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి అనుగ్రహం కూడా లభించడం నా పూర్వజన్మ పుణ్యంగా తలుస్తూ, ఈ గ్రంథంలో ఏమైనా పొరపాట్లు దొర్లితే సహృదయతతో మన్నిస్తారని వేడుకుంటూ....

మీ

గుళ్ళపల్లి వెంకట నాగ శ్రీరామ శర్మ

గ్రంథకర్త

ఏనుగునెక్కినాము ధరణీంద్రులు మ్రొక్కగ నిక్కినాము స
న్మానము లందినాము బహుమానములున్ గ్రహియించినార మె
వ్వానిని లెక్క పెట్టక సవారణ దిగ్విజయంబొనర్చి ప్ర
జ్ఞానిధులంచు చేరుకునినారము నీ వలనన్ సరస్వతీ

తిరుపతి వేంకట కవులు



1) శ్రీ దివాకర్ల తిరుపతి శాస్త్రిగారు   2) శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి గారు

దోసమటం చెరింగియును దుందుడు కొప్పగ పెంచినార మీ
మీసల రెండు బాసలకు మేమె కవీంద్రుల మంచు దెల్పగా
రోసము కల్గినం గవివరుల్ మము గెల్వుడు గెల్చిరేని యీ
మీసము తీసి మీ పద సమీపములందున నుంచి మ్రొక్కమే

కృతజ్ఞతలు

శ్రీ అహోబిల మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నృసింహ దివ్యపాదుకా సేవక శ్రీవణ్ శఠకోపశ్రీ నారాయణ యతీంద్ర మహాదేశిక స్వామి వారి పాదపద్మములకు సాష్టాంగ ప్రణామములు అర్పించుచున్నాను.

నా ఈ గ్రంథ రచనకు నన్ను ప్రోత్సహించిన మీకు గ్రంథముద్రణకు ఉదారముగా విరాళములు ఇచ్చిన దాతలకు నాపై అభిమానముతో తమ అమూల్యమైన అభిప్రాయములు ఇచ్చిన పెద్దలు బ్రహ్మశ్రీ డా॥ చిర్రావూరి శ్రీరామశర్మగారికి, బ్రహ్మశ్రీ డా॥ చిర్రావూరి శివరామకృష్ణ శర్మ గార్కి, బ్రహ్మశ్రీ డా॥ ఆచార్య శలాక రఘునాథ శర్మ గార్కి, బ్రహ్మశ్రీ తంగిరాల శ్రీరామచంద్ర ప్రసాద్ గార్కి, బ్రహ్మశ్రీ హరి అన్నయ్య శాస్త్రి గార్కి, బ్రహ్మశ్రీ వాడ్రేవు సుందరరావు గార్కి, బ్రహ్మశ్రీ గండికోట రఘురామారావు గార్కి, బ్రహ్మశ్రీ డా॥ గుళ్ళపల్లి శ్రీరామకృష్ణ మూర్తి గార్కి, జర్నలిస్టు శ్రీ పీసపాటి అనంత పద్మనాభ దైవజ్ఞ శర్మగార్కి, బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి గార్కి.

ఈ భారత సావిత్రి వ్రాయుటకు ప్రేరణ కల్గించిన శ్రీ ప్రయాగ సుబ్రహ్మణ్యంగార్కి, శ్రీమతి యామిజాల బాలా త్రిపుర సుందరి గార్కి, శ్రీ ఈవని సత్య నారాయణ అవధాన్లు గార్కి, శ్రీ నడింపల్లి జగన్మోహన వర్మగార్కి, విదురుని విందు పాట వ్రాసి ఇచ్చిన శ్రీమతి దువ్వూరి మహలక్ష్మమ్మగార్కి, శ్రీ పీసపాటి రామనాథ శ్రౌతి గార్కి, డా॥ బి.వి.ఎస్. మూర్తి గార్కి, శ్రీ తంగిరాల వెంకటసోమయాజులు గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలుపుకొనుచున్నాను.

ఈ గ్రంథమును అందముగా ముద్రించిన శ్రీ రాంషా-శిరీష పబ్లికేషన్స్ అధినేత శ్రీ డా॥ పూషా గార్కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకొనుచున్నాను.

అనువాదకుడు

ఇరగవరం

గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ

శ్రీ పాలేశ్వర స్వామి - క్షేత్ర మహాత్మ్యం (మహిమ)




శ్రీ పాలేశ్వర స్వామి దేవాలయం, ఇరగవరం.

ఇరగవరం వేద, శాస్త్ర, ఆగమ, జ్యోతిష పండితులు తమ విద్యా నైపుణ్యంతో దేశమంతటా పర్యటించి, తమ విద్యను ప్రదర్శించి అనేక సన్మానములను పొంది గ్రామ కీర్తిని ఇనుమడింపచేసిరి. దానికి కారణం స్వయంభూ (స్వయముగా వెలసిన) శ్రీ పాలేశ్వర స్వామి వారి అనుగ్రహమే! అన్ని వర్ణముల వారికి ఇష్టదైవం. శ్రీ స్వామి వారి అనుగ్రహంతో ఈ గ్రామంలోని ప్రజలు అభివృద్ధిలో ఉన్నారు. సుఖ, సంతోషములతో జీవనం కొనసాగిస్తున్నారు. వారి సంతానమునకు (స్వామి వారి పేరు కూడా పెట్టుకొనుచున్నారు) 'పాల' అనే స్వామి వారి పేరును శబ్దమును కలుపుకుని పాలశంకరం, పాల భాస్కరం, పాలేశ్వరి పాల భాస్కరి, పాల లింగయ్య, పాలేశ్వర రావు - పాలయ్య ఇత్యాదిగా పేర్లు పెట్టుకొనుచున్నారు. పాలేశ్వర స్వామి వారు ఈ గ్రామంలో వెలసిన వృత్తాంతమును పెద్దలు

ఈ విధంగా చెప్పుతున్నారు. దీనినే స్థల పురాణమని, క్షేత్ర మాహాత్మ్యం అని చెప్పుకోవచ్చు.

పూర్వ కాలంలో ఈ గ్రామంలో పాలచెట్లు ఉండేవట. దీనినే పాలవనం అనేవాట. ఇచ్చట గొల్లవారు గోవులను, గొర్రెలను, మేకలను మేపుకుని వాటి పాలను, పెరుగును అమ్ముకుని జీవనం సాగిస్తూండేవారు. ప్రతీరోజు పాలను తీసుకుని (పితుకుకొని) ఉట్టెలలో, (కుండలలో) పెట్టుకొనుచుండెడి వారు. ఒక రోజు రాత్రి మామూలుగా ప్రతీరోజువలె పాలను పితికి ఉట్టెలో (కుండలో) పెట్టి నిద్రించారు. తెల్లవారి చూసేసరికి ఆ ఉట్టెలో (కుండలో) పాలు అన్నీ మాయమైపోయినవి. యజమాని అగు గొల్లవాడు పాలు ఎవరైనా తీసినారా అని భార్యా పిల్లలను



శ్రీ పాలేశ్వర స్వామి వారు, ఇరగవరం.

అడుగుగా ఎవరూ మేము తీయలేదని చెప్పినారు. మరల మరునాడు కూడా పాలను తీసి ఉట్టెలో పెట్టినారు. రెండవ రోజు కూడా పాలు మాయం అయినవి. పాలు ఏమౌతున్నవి? ఎవరు తీస్తున్నారు? అని యజమాని మూడవరోజు రాత్రి ఉట్టెలో పాలను పెట్టి గొడ్డలి పట్టుకుని కాపలా కాస్తున్నాడు. ఆ అర్ధరాత్రి ఒక పిల్లి వచ్చి పాలను త్రాగేస్తున్నది. వెంటనే కోపంతో ఆ గొల్లవాడు గొడ్డలితో దాని శిరస్సు మీద రెండు సార్లు కొట్టినాడట. ఆ పిల్లి శిరస్సు మూడు ముక్కలై -లింగంగా అయిపోయినది. ఆ గొల్లవాని కళ్ళు పోయినవి. ఆ గొల్లవానికి పరమేశ్వరుడు కలలో కనబడి “ఓయీ! నేను ఈశ్వరుడను పిల్లి రూపంలో వచ్చి పాలను త్రాగితిని. నీవు ఏమీ భయపడవద్దు. నాకు ఇచ్చట వెలవాలనే ఉద్దేశ్యంతో వచ్చితిని. నీవు గ్రామ పెద్దలతో చెప్పి, నాకు ఒక గుడి కట్టించు. నీకు కళ్ళు వస్తాయి. నాకు ఈ గ్రామంలో ఎల్లప్పుడూ వేదం, శాస్త్రం వినాలనే కోరికతో వెలసితిని. ఈ గ్రామంలో ప్రజలందరూ నన్ను సేవిస్తూ సుఖమును పొందగలరు. ఈ గ్రామంలో కలి ఎంత ఆవరించిననూ ప్రాచీన

సంప్రదాయములను బ్రాహ్మణులు, ప్రజలు ఆచరిస్తూ వేద, శాస్త్రములను అభ్యసిస్తూ ఆచారవంతులై జీవనం గడుపుతారు. ఇతరులు అందరూ బ్రాహ్మణ భక్తి, దైవ భక్తి కలవారై ధార్మిక జీవనమును సాగిస్తారు. నన్ను శ్రీ పాలేశ్వర స్వామిగా అందరూ పూజిస్తూ ఉండండి" అని చెప్పినారట. ఆ గొల్లవాడు గ్రామస్తులతో చెప్పి గుడి కట్టించినాడుట. ఆ గుడి గుండ్రంగా (పాల బుడ్డి) ఆకారంలో ఉన్నది. ఈ ఆకారం గల గుడి ఎచటనూ లేదు. దీనిని పంచపాలక్షేత్రం అని అందురు. అనగా ఐదు పాల శబ్దాలు కలవు.



'మహిషాసుర మర్దని', ఐరగవరం

1) పాలబుడ్డి ఆకారం

2) పాల శిల (తెల్లటి లింగం)

3) పాలేశ్వర స్వామి (స్వామి పేరు)

4) పాలగుండం (గుడికి తూర్పు భాగంలో చెరువు ఉన్నది)

5) పాల చెట్లు (పాలవనం)

ఈ స్వామి వారిని కొలచి (పూజించి) అనేక మంది తమ కోర్కెలను తీర్చుకొనుచున్నారు. చాలా నిదర్శనం కల్గిన స్వామి.

దేవాలయ విశేషాలు

స్వామి వారు భిన్నలింగం (మూడు చెక్కలుగా పగిలి ఉన్న లింగం). ఆగమ శాస్త్రం ప్రకారం పగిలిన లింగమునకు పూజలు చేయకూడదు గాని స్వయంభు(వం) కనుక ఇక్కడ చేయవచ్చు.

సోమ సూత్రం లేదు. గుడి గుండ్రంగా ఉండును.

క్షేత్ర పాలకుడు శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీ కేశవస్వామి వారు. వీరికి అర్చక స్వాములు పెద్దింటి వారు. ఇంకా ఆంజనేయస్వామి దేవాలయం గ్రామ దేవతలు పోలేరమ్మ, పోతురాజు, మహాలక్ష్మి అమ్మవార్లు, మహిషాసుర మర్దిని (అష్టభుజి) దేవాలయాలు కలవు.

స్వామి వారికి కుడిప్రక్క బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, ఎడమప్రక్క సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కలవు. బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఎచ్చటనూ లేదు. ఇక్కడనే ఉన్నది. బ్రహ్మేశ్వరునకు పూజార్హత లేదు. అందుచేత కార్తీకపౌర్ణమి రోజున జ్వాలాతోరణోత్సవం జరుగును. శ్రీ పాలేశ్వర స్వామి దేవాలయమునకు తూర్పు భాగమున గాలి గోపురమును మంగెన వారు కట్టించిరి.

ఈ దేవాలయమునకు 1750 సం॥లో నూజివీడు సంస్థానాధీశులు వెలమదొరగారు, రాజా వేంకటాద్రి అప్పారాయణం బహద్దూర్ వారు ధూప, దీప నైవేద్యాల నిమిత్తం మాన్యం(భూమి) ఇచ్చిరి. వారికి ధర్మదాత అని, ధర్మా అప్పారాయణం గారని బిరుదు కలదు. వారు ఎన్నో చోట్ల అనేక దేవాలయములకు మాన్యములు ఇచ్చిన పుణ్యపురుషులు. బాదంపూడి, పెదపూడి వారి వంశీకులు శ్రీ స్వామి వారిని భక్తితో అర్చిస్తున్నారు.

ఇక దేవాలయ ఉత్సవ విశేషములు

ప్రతీ సంవత్సరం వైశాఖ మాసంలో శుద్ధ ఏకాదశి రోజున రాత్రి మహిషాసుర మర్దనీ సమేత శ్రీ పాలేశ్వర స్వామి వారి కళ్యాణం జరుగును. శివ కళ్యాణం చూడటం చాలా పుణ్యం.

శ్లో॥ రథస్థం కేశవం దృష్ట్వా కల్యాణస్థం మహేశ్వరం అని విష్ణుమూర్తిని రథం మీద ఉండగా చూడడం, శివ కల్యాణం చూడడం చాలా మంచి ఫలితాన్ని ఇస్తాయి. ఆశ్వయుజ మాసంలో నవరాత్రులలో అమ్మవారికి కుంకుమ పూజలు, కార్తిక మాసంలో సోమవారం నాడు లక్ష బిల్వార్చన (లక్షపత్రి పూజలు), పౌర్ణమికి జ్వాలా తోరణం, మార్గశిర శుద్ధ పంచమి రాత్రి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం, షష్ఠి తీర్థం, మాఘమాసంలో మహాశివరాత్రి అభిషేకాలు, శ్రావణ శుద్ధ దశమి రోజున సాయంకాలం వేద శాస్త్ర పండిత సన్మాన సభ జరుగును.

మత సామరస్యం

ఇంకొక విశేషం. ఈదేవాలయంలో ప్రతీయేటా కార్తీక పౌర్ణమికి జ్వాలాతోరణం జరుగును. దానికి మూడు తరముల నుండి సాయబులు (ముస్లిం) గడ్డితో తోరణం కట్టడం ఆచారం. అన్ని మతముల వారు, అన్ని వర్ణముల వారు ఇచ్చట సఖ్యత (స్నేహభావం) గా కలసి మెలసి జీవించెదరు.

ఈ గ్రామంలో "గణపతి భవనం" కలదు. దానిలో ప్రతీ యేటా గణపతి నవరాత్రులు జరుగుటకు, శ్రీ పాలేశ్వర స్వామి వార్కి బ్రాహ్మణ సంఘ వారిచే ప్రతీ సంవత్సరం లక్షబిల్వార్చన లక్షపత్రి పూజ జర్గుటకు నిధులు ఏర్పాటు చేసిన పుణ్యమూర్తులు బ్రహ్మశ్రీ కీ॥శే॥ తంగిరాల కృష్ణప్ప సోమయాజులు గారు.

*

"భారత సావిత్రి" గ్రంథముద్రణకు విరాళములు ఇచ్చిన దాతలు మరియు ప్రోత్సాహకుల పేర్లు

1. శ్రీ పాలేశ్వర స్వామివారి దేవస్థానం, శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానం, ఇరగవరం.
2. శ్రీ గుళ్ళపల్లి సీతారామవధానులు గారు
3. శ్రీ సద్గురు శివానంద మూర్తి గారి శిష్య పరమాణువు శ్రీ గెంటేల వెంకట రమణ గారు, బలుసుపాడు.
4. శ్రీ మంతెన కృష్ణంరాజు గారు శ్రీమతి లక్ష్మీ సన్యాసమ్మ దంపతులు, గోటేరు.
5. శ్రీ పెన్మెత్స వేంకట పతి రాజుగారు సోదరులు, గోటేరు.
6. ఇరగవరం ధర్మాదాయం వారు, గోటేరు.
7. శ్రీమతి పిల్లుట్ల వెంకట లక్ష్మి గారి జ్ఞాపకార్థం. శ్రీ పి. సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, విశాఖపట్నం.
8. శ్రీ కీ॥శే హోతా పెద పిచ్చయ్య గారి జ్ఞాపకార్థం వారి సతీమణి సరస్వతమ్మ గారు, గణపవరం.
9. శ్రీమతి గనిశెట్టి శ్రీ రాఘవమ్మగారు, కాకరపర్రు.
10. శ్రీమతి నడింపల్లి భద్రావతి గారు, తణుకు.
11. శ్రీ కౌతా పూర్ణానందం గారి జ్ఞాపకార్థం, కుమార్తు శ్రీ కౌతా వెంకట సుబ్బారావుగారు, వ్యవస్థాపక వంశ పారంపర్య ధర్మకర్త, పుర్ణానంద విలాస్, విజయవాడ.
12. శ్రీ కౌతా లలితా మనోహర్ గారు, సికింద్రాబాద్.
13. శ్రీ హోతా వెంకట సూర్య శివరామ శాస్త్రి గారి జ్ఞాపకార్థం కుమారులు
    1) హోతా వెంకట సూర్య గంగారావు గారు 2) శ్రీ హోతా వెంకట సూర్య వీరభద్రయ్య గారు
    3) శ్రీ హోతా శ్రీరామచంద్ర మూర్తి గారు 4) శ్రీ హోతా విశ్వేశ్వర రావు గారు, రాజమండ్రి.
14. శ్రీ దువ్వూరి వ్యాఘ్రి వెంకట సత్యరవి కుమార్, S/o శ్రీ D.S.R. శాస్త్రి గారు, బెంగుళూరు
15. శ్రీ యేడిది రామనాథ శాస్త్రి గారు, హైదరాబాదు.
16. శ్రీ గుళ్ళపల్లి రవికుమార్, S/o శ్రీ సుబ్రహ్మణ్యంగారు, బెంగుళూరు.
17. శ్రీ తంగిరాల శ్రీ రామచంద్ర ప్రసాద్ గారు, ఇరగవరం.
18. శ్రీ తల్లాప్రగడ కోదండరమణ గారు, SBI విజయవాడ.
19. శ్రీ తెన్నేటి వెంకట లక్ష్మీనారాయణ గారు రేలంగి (ఇరగవరం దత్తుడు)
20. శ్రీ N.S. శాస్త్రిగారు, హైదరాబాదు.
21. శ్రీ పి. పానకాలరావు గారు, SBI హైదరాబాద్.
22. శ్రీ పి. సుబ్బారావు గారు, SBI హైదరాబాద్.
23. శ్రీమతి ఈవని ఉదయభాస్కరంగారి జ్ఞాపకార్థం, కుమార్తు శ్రీ ఈవని సుబ్రహ్మణ్యంగారు, రామగుండం.
24. శ్రీ కుప్పా కాశీవిశ్వనాథ శర్మగారు, రామగుండం.
25. శ్రీ ఐ. శ్రీనివాసరావు గారు, SBI ఇరగవరం.
26. శ్రీ ఇరగవరపు రామచంద్రరావు గారు, హైదరాబాద్,
27. శ్రీ ఇరగవరపు రామగోపాల్‌గారు, బొంబాయి.
28. శ్రీ తల్లాప్రగడ వెంకటనాగబయ్యపరాజు గారు, BM, SBI, ఇరగవరం.
29. డా॥ శ్రీ జె. ప్రభాకరరావు గారు, తణుకు.
30. శ్రీ కడియాల కామశాస్త్రి గారు, శ్రీమతి వెంకట సుబ్బలక్ష్మి దంపతులు, తణుకు.
31. శ్రీ వాజపేయయాజుల శ్రీరామచంద్రమూర్తిగారి దంపతులు, బెంగుళూరు.
32. శ్రీ తంగిరాల కృష్ణగారు, S/o సుబ్బావధాన్లు గారు, వేదవిజ్ఞాన పరిషత్, ఇరగవరం.
33. శ్రీ తంగిరాల పాలగోపాలకృష్ణ గారు, తణుకు.
34. శ్రీ ఈమని రామశాస్త్రి గారు, ఇండియన్ గ్యాస్, తణుకు.

35. శ్రీ రామచంద్రుల సుబ్రహ్మణ్యంగారు, హైదరాబాద్.
36. శ్రీ వేంద్ర సత్యనారాయణ గారు, సర్పంచ్, ఇరగవరం.
37. శ్రీ దేవళ్ళ వెంకట సూర్య ప్రకాశరావు గారు, శ్రీ వెంకట్రామా మెడ్రన్ రైసుమిల్లు, ఇరగవరం.
38. శ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి గారు, ఇరగవరం.
39. శ్రీ వాజపేయ యాజుల నాగేశ్వరరావు గారు, తణుకు.
40. శ్రీ పి. వెంకటేశ్వర్లు గారు, కాకతీయ సిమెంట్స్, హైదరాబాద్.
41. శ్రీ బుర్రా వెంకట సుబ్రహ్మణ్యంగారు, గోటేరు.
42. శ్రీ మంతెన రామచంద్రరాజు గారు, గోటేరు.
43. శ్రీ లంక సూర్య ప్రకాష్ గారు, హైదరాబాద్.
44. శ్రీ మాగంటి సుబ్రహ్మణ్యం గారు, విజయవాడ.
45. శ్రీ మంగెన రామదుర్గా వరప్రసాద్‌గారు, ఇరగవరం.
46. శ్రీ త్సల్లా వెంకట సూర్య సుబ్రహ్మణ్య శర్మ (దొరబాబు) గారు, నరేంద్రపురం.
47. శ్రీ వేమూరి వెంకట సుబ్బావధాన్లు గారి కుమార్డు సత్యనారాయణ మూర్తి గారు, చెన్నై.
48. శ్రీ బి. ప్రభాకర్‌గారు, హైదరాబాద్.
49. శ్రీ పాలా వెంకన్న, S/o శ్రీ పాలా పాలేశ్వరరావు గారు, ఇరగవరం.
50. శ్రీ డా॥ సి. శ్రీనివాస్ గారు, డా॥ మైథిలి గారు, తాడేపల్లిగూడెం.
51. శ్రీ చేబియ్యం రామకృష్ణ గారు, హైదరాబాద్.
52. శ్రీ దువ్వూరి వెంకట సూర్య ప్రకాశావధాని గారు, రాజమండ్రి.
53. శ్రీ వాజపేయ యాజుల సూర్యనారాయణ శర్మ గారు, హైదరాబాద్.
54. డా॥ శ్రీ శాయికృష్ణ గారు, పాలకొల్లు.
55. శ్రీ గుళ్ళపల్లి నరసింహమూర్తి గారు, హైదరాబాదు
56. శ్రీ గుళ్ళపల్లి విశ్వనాథ శర్మ గారు, బొంబాయి.
57. శ్రీ మార్తి సత్యనారాయణశాస్త్రి గారి జ్ఞాపకార్థం, కుమార్డు శ్రీ మార్తి వెంకటరామశాస్త్రి గారు, హైదరాబాద్.
58. డా॥ శ్రీ మండవిల్లి శ్రీరామచంద్రమూర్తి గారు డా॥ నాగమణి దంపతులు, తణుకు.
59. డా॥ టి.వి. నారాయణ రావు గారు, రాజమండ్రి.
60. శ్రీ ఇందుకూరి పుల్లం రాజు గారు, చింతపల్లి.
61. శ్రీ వాడ్రేవు సుందర రావు గారు, తణుకు.
62. శ్రీ అమ్మనమంచి వీరేశ్వర శాస్త్రి గారు, రాజమండ్రి.
63. శ్రీ జి.వి. సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, ఇంజనీర్, హైదరాబాద్ దంపతులు.
64. శ్రీ వి.ఆర్. సుదర్శన్ గారు, బెంగుళూరు.
65. శ్రీ పీసపాటి పాలశంకర వరప్రసాద్ సిద్ధాంతిగారు, శ్రీ పాలేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్, ఇరగవరం.
66. శ్రీమతి యనమండ్ర రామలక్ష్మి గారు, విశాఖపట్నం.
67. శ్రీ బృందావనం కృష్ణారావు గారు, శ్రీమతి రత్నమాణిక్యం దంపతులు, కుమార్తె నీలిమా రాపాక.
68. శ్రీ ఎ.పి. హనుమాన్ గారు, ఇ.ఓ., శ్రీ పాలేశ్వర స్వామి టెంపుల్, ఇరగవరం.
69. శ్రీ పి. మహేశ్వరరావు గారు, ఇ.ఓ., శ్రీ కేశవస్వామి టెంపుల్, ఇరగవరం.
70. శ్రీమతి సరిదే రాజరాజేశ్వరి గారు, ఇరగవరం.
71. శ్రీ ఇసుకపట్ల పల్లారావుగారు, SBI నర్లజర్ల.
72. శ్రీ యడవల్లి సాంబసదాశివమూర్తి గారు (బాబు), ఇరగవరం.
73. శ్రీ బొమ్మకంటి సీతారామయ్యగారు, పవిప్రరు.
74. శ్రీ ఎస్. కన్నన్ గారు, చెన్నై.

75. శ్రీ హరిదేవర గోపాలకృష్ణ గారు, రాజమండ్రి.
76. శ్రీ పిసుపాటి వెంకటరాయ శర్మ గారు, అడ్వకేటు, హైదరాబాద్.
77. శ్రీ ఉప్పలూరి మురళీ సీతారాం గారు, శ్రీమతి పద్మజ దంపతులు, విజయవాడ.
78. శ్రీ జుత్తిగ త్రిమూర్తులుగారు, ఎర్రాయి చెరువు.
79. Ply Wood House, తణుకు.
90. శ్రీ రాచకొండ సుబ్రహ్మణ్యం గారు, రాజమండ్రి.
81. శ్రీ తంగిరాల సూర్య సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, బాలసిద్ధాంతి గారు, ఇరగవరం.
82. శ్రీ గుళ్ళపల్లి సత్యనారాయణ గారు, LIC అమలాపురం.
83. శ్రీ చేబోలు శేషగిరి శర్మగారు, అమలాపురం.
84. శ్రీ టి. వెంకటరమణ గారు, చెన్నై.
85. శ్రీ తంగిరాల ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతి గారు, రేలంగి.
86. శ్రీ ఓరుగంటి గురుప్రసాద్ శర్మ గారు, రాజమండ్రి.
87. శ్రీ కొలచిన శ్రీరామచంద్రమూర్తి గారు, పరిమెల్ల.
88. శ్రీ వేమూరి వెంకట రామ సుబ్రహ్మణ్య శర్మ గారు, పురుషోత్తపల్లి.
89. శ్రీ బొక్కా భాస్కర రావు గారు, ఇరగవరం.
90. శ్రీ శివకోటి వీర రాఘవశర్మ గారు, సిద్ధాంతి, గోపాలపురం.
91. శ్రీ గుర్రం బ్రహ్మయ్యగారు, సుమంగళి టెక్స్‌టైల్స్, తణుకు.
92. శ్రీ పైడా సత్యప్రసాద్ గారు, కాకినాడ.
93. శ్రీ దంతుర్తి సత్యప్రసాద్ గారు, వెదురుబాక.
94. శ్రీ దశిక నర్సావధానులు గారి కుమార్తు శ్రీ దశిక శ్రీనివాసు గారు, SBI తాడేపల్లిగూడెం.
95. శ్రీ ఎం. సాంబశివరావుగారు, SBI తణుకు.
96. శ్రీ కల్లూరి సత్యనారాయణ గారు, SBI విజయవాడ.
97. శ్రీమతి ఆర్. పూర్ణిమాదేవి గారు, MDO, సబ్బవరం.
98. శ్రీ కూచి రామశాస్త్రి గారు, ద్వారపూడి.
99. శ్రీ కందుకూరి సుబ్బారావు గారు, అట్లపాడు.
100. శ్రీ గమిడి నాగేశ్వరరావు గారు, మెడికల్ షాపు, ఇరగవరం.
101. శ్రీ భమిడిపాటి రాజశేఖర్ గారు, సెంట్రల్ బ్యాంక్, సత్యవాడ.
102. కీ॥శే॥ శ్రీ పాతపాటి సూర్యనారాయణ రాజు గారి కుమార్డు శ్రీ శక్తిరాజు గారు, తేతలి.
103. శ్రీ తంగిరాల సూర్యపట్టాభిరామం గారు, ఇరగవరం.
104. శ్రీ మల్లాది శ్రీరామశాస్త్రి గారు, భీమవరం.
105. శ్రీ ఎం.ఎస్.సి. బోస్ గారు, సి.ఐ. పాలకొల్లు.
106. శ్రీ ఎన్.ఎస్.ఎస్. చక్రవర్తిగారు, సాగర హోమియో, తణుకు.
107. శ్రీ యడవిల్లి శ్రీనివాస్, ఇరగవరం.
108. మణితేజ డ్రెసెస్, తణుకు.
109. శ్రీ యడవల్లి సూర్యప్రకాశ్ రావు గారి జ్ఞాపకార్థం కుమార్డు శ్రీనివాసు గారు, విశాఖపట్నం.
110. రత్నమ్స్ క్లాత్‌షోరూం, తణుకు.
111. డా॥ శ్రీ పెరిశేపల్లి వేంకట శేషశాయి గారు, శ్రీమతి పద్మావతి దంపతులు, హైదరాబాద్.
112. శ్రీ ఆరిమిల్లి రామకృష్ణ గారు, వేల్పూరు.
113. శ్రీ బండారు వెంకటరత్నం గారు, తాడేపల్లిగూడెం.
114. శ్రీ వారణాసి వెంకటరమణ గారి కుమార్డు శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి శ్రీమతి లక్ష్మీశైలజ గార్లు, తణుకు.

115. శ్రీ వారణాసి నాగ రామలింగం గారు, తణుకు.
116. శ్రీ తటవర్తి వెంకట సుబ్బారావు గారు, నరేంద్రపురం.
117. శ్రీ గోరుగంతుల శ్రీరామచంద్రమూర్తి గారు, నరేంద్రపురం.
118. శ్రీ కొంపెల్ల శ్రీరామచంద్రమూర్తి గారు (రామం), కొమ్మర.
119. శ్రీ రేమెళ్ళ వెంకట సత్య బాపన్నావధాని, పొడగట్లపల్లి.
120. శ్రీ యక్కల సూర్యారావుగారు, ఇరగవరం.
121. శ్రీ ఆకురాతి శ్రీనివాసుగారు, తణుకు.
122. శ్రీ దువ్వూరి భాస్కరరావు గారు, హైదరాబాద్.
123. డా॥ శ్రీ వై. సుధాకర్ గారు, ఇరగవరం.
124. శ్రీ దర్భముళ్ళ రామకృష్ణ శాస్త్రి గారు, రాజమండ్రి.
125. శ్రీ మునగాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి జయశ్రీ గారు, USA.
126. ముసునూరి ఆమని గారు, C/o స్వాతి బ్యూటి స్పాట్ , తణుకు.
127. శ్రీ అల్లవరపు దీక్షిత అవధాని గారు, ముక్తేశ్వరం.
128. శ్రీ పూజ్యం కృష్ణ శాస్త్రి గారు.
129. శ్రీ గుళ్ళపల్లి వెంకటేశ్వర అవధానులు గారు, ఇరగవరం.
130. శ్రీ తంగిరాల రామసోమయాజులు గారు, హైదరాబాద్.
131. శ్రీ వెలగల వెంకట పాపారెడ్డి గారు, తణుకు.
132. శ్రీ కర్రి సత్యనారాయణ రెడ్డి గారు, పెనుమంట్ర.
133. శ్రీ చిట్టా సీతారామజోగయ్య శర్మ గారు, పెనుమంట్ర.
134. శ్రీ రేమెళ్ళ కృష్ణ గారు, పెనుమంట్ర.
135. శ్రీ దేవరకొండ వెంకట సుబ్రహ్మణ్యం గారు, పాలకొల్లు.
136. శ్రీ కొత్తపల్లి శివకుమార్ గారు, ఏలూరు.
137. శ్రీ జోస్యుల లక్ష్మణ శాస్త్రి గారు, ఏలూరు.
138. శ్రీ జంధ్యాల వెంకట జగన్నాధం గారు, దువ్వ.
139. శ్రీ సూర్యశ్రీ దైవజ్ఞ గారు, పాలకొల్లు.
140. శ్రీ బులుసు గోపాల కృష్ణగారు, హైదరాబాద్.
141. కీ॥శే॥ యడవల్లి వెంకటరామయ్య సుబ్బలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం, కుమార్డు వెంకటనరశింహం, కరీంనగర్.
142. శ్రీ చిట్టి కన్యకా ప్రసాద్‌గారి జ్ఞాపకార్థం కుమార్డు శ్రీనివాసు గారి సోదరులు, హైదరాబాద్.
143. శ్రీ వేమూరి శ్రీరామమూర్తి గారి జ్ఞాపకార్థం, భార్య శ్రీమతి రాజేశ్వరి, కుమారులు శేషు, దీప్తు, తణుకు.
144. శ్రీ చల్లా శివశంకరం గారు, భీమలాపురం.
145. శ్రీ వేమూరి వెంకటేశ్వరావధాన్లు గారు, జుత్తిగ.
146. శ్రీ కామవరపు వెంకటరమణ మూర్తి గారు, గుడివాడ.
147. శ్రీ తమిరి వీరాచారి గారురు, వేల్పూరు.
148. శ్రీ ఇ.వి.ఎ.పి. శర్మగారు, విశాఖపట్నం.
149. శ్రీ వద్రి విశ్వనాథ మూర్తి గారు, తిరుపతి.
150. శ్రీ మంత్రాల పురుషోత్తమరావు గారు, హైదరాబాద్.
151. శ్రీ విష్ణు వఝుల సుధీర్ దంపతుల వివాహ సందర్భంలో - చిలకంపాడు.
152. శ్రీ పరిమి రామనాధం గారు, పేకేరు.
153. శ్రీ ఆరేటి రామారావు గారు, S/o సింగరయ్యగారు, ఇరగవరం.
154. శ్రీ గుళ్ళపల్లి సూర్యనారాయణ మూర్తి గారి జ్ఞాపకార్థం కుమారుడు వెంకట భాస్కర మూర్తి గారు, హైదరాబాదు.

విషయసూచిక

భారత సావిత్రి ప్రారంభం

* * *

మహాభారతం పుట్టుపూర్వోత్తరాలు

వేదవ్యాస మహర్షి పంచమ వేద రూపమగు మహాభారతమును రచించి ఎవరు వ్రాయుదురా అని ఆలోచించుచుండగా సృష్టికర్త బ్రహ్మదేవుడు వ్యాసాశ్రమమునకు విచ్చేసెను. అంతట సరస్వతీ నాధుడైన బ్రహ్మదేవుని జూచి వ్యాసుడు నమస్కరించి సుఖాసనమిచ్చి ప్రాంజలియై నిలచెను. బ్రహ్మ ఆదేశానుసారము ఆసీనుడాయెను. వ్యాస మహర్షి బ్రహ్మదేవుని ఉద్దేశించి పితామహా! సమస్తలోక పూజితమగు ఉత్తమ కావ్యమును వ్రాసితిని ఈ కావ్యమందు - వేద -వేదాంగముల, సర్వ శాస్త్రముల - ఉపనిషత్తుల - సారమును, ఇతిహాస - పురాణ, సారమును, భూత, భవిష్య, వర్తమాన కాలముల వివరములను వార్ధక్య, మరణ భయ రోగ విశేషములను చాతుర్వర్ణ్యముల వారికి తమతమ కర్తవ్యము వర్ణాశ్రమముల లక్షణములు (వర్ణాశ్రమ ధర్మములూ) తపో బ్రహ్మచర్యానుష్ఠానములనూ తత్ఫలితములనూ భూమ్యాకాశ గ్రహ వివరములనూ కృత-త్రేతా-ద్వాపర-కలియుగ పరిణామ ప్రమాణములను ఋగ్యజుస్సామాధర్వణ వేదముల ఆధ్యాత్మికాభిప్రాయములను ఆధ్యాత్మ (వేదాంత) శాస్త్ర విషయమునూ ఇందు వర్ణింపబడినవి. న్యాయ, దాన, పాశుపత, శిక్ష, చికిత్సాదులును విశదముగా నిరూపించబడినవి. సురా-సుర-నరుల జన్మ కారణములు కూడా ఇందు వివరింపబడినవి. తీర్ధ దేశ, నదీ - నద, గిరి సాగర, అరణ్యమహిమలూ వివరించబడినవి. దివ్య నగర నిర్మాణము, దుర్గ నిర్మాణ, కౌశలమూ, యుద్ధ నైపుణ్యమూ భిన్నభిన్న జాతులు - భిన్న భిన్న భాషలు దేశాచారములు వివరింప బడినవి. లోకోపకారమగు సమస్త పదార్ధ జ్ఞానము నిండి యున్నది. ఐహికాముష్మికావసరములగు సమస్త విషయములూ ఇందు అభివర్ణించబడినవి.

కాన ఈ గ్రంథమునకు భూమండలములో లేఖకుడు లేడను విచారము నన్ను నిరంతరము వేధించుచున్నది, అని వ్యాసుడు బ్రహ్మదేవునితో పలుకగా బ్రహ్మదేవుడు వ్యాసునితో ఈ లోకములో మహత్తర తపస్సు చేసిన వారిలో నీవు శ్రేష్ఠుడవు. జీవేశ్వరుల యధార్ధ విజ్ఞానము తెలిసిన కృష్ణద్వైపాయనా! ఈ జగత్తులో యే కవియు ఈ కావ్యమును మించిన కావ్యము రచించలేదు. మునిశ్రేష్ఠా! భవదీయ కావ్య లేఖనమునకు గణనాయకుని నియమించుకొనుట ఉత్తమము అని పలికి బ్రహ్మ స్వస్థానమునకు (సత్యలోకమునకు) చేరెను.

అంత

వ్యాస మహర్షి గణపతిని స్మరించెను. గణపతి ప్రత్యక్షమాయెను.

వ్యాసుడతనికి హృదయపూర్వకముగా స్వాగతమిచ్చి ఉచితాసీనునిగ చేసి

వ్యాస ఉవాచ

శ్లో॥ **లేఖకో భారత స్యాస్య భవత్వంగణనాయక!**
మయైవ ప్రోచ్యమానస్య మనసా కల్పితస్యచ

తా. ఓ గణ నాయక! నాచే నిర్మితమైన మనసు చేత కల్పితమైన భారతమునకు నీవు లేఖకుడవు కమ్ము. (నేను చెప్పే భారతమును నీవు వ్రాయుము)

అని చెప్పగా

గణపతి రువాచ

శ్లో॥ **శ్రుత్వైతత్ ప్రాహ విఘ్నేశో యది మేలేఖినీ క్షణం**
లేఖనే నా వతిష్ఠేత తదా స్యాం లేఖకో హ్యహం

తా. వ్యాసమహర్షీ! వ్రాయునపుడు నా లేఖిని (ఘంటము) క్షణము కూడా ఆగకుండ చెప్పిన ఎడల నీ భారత గ్రంథమునకు లేఖకుడను కాగలను (వ్రాయగలను).

వ్యాస ఉవాచ

శ్లో॥ **వ్యాసోప్యువాచ తందేవ। మబు ధ్వా మాలిఖ క్వచిత్**
ఓ మిత్యుక్త్వా గణేశోపి। బభూవ కిలలేఖకః॥

తా. వ్యాసమహర్షి వినాయకునితో నిట్లు పలికెను. నీవు అర్థము చేసుకొనకుండ ఏమి వ్రాయకుము అనెను. వినాయకుడందులకు అంగీకరించి లేఖకుడాయెను.

శ్లో॥ **గ్రంథ గ్రంధి తదాచక్రే। మునిర్గూఢం కుతూహలాత్।**
యస్మిన్ ప్రతిజ్ఞయా ప్రాహ। ముని ర్ద్వైపాయనస్త్విదమ్।

తా. అంత వేదవ్యాసుడు కుతూహలముతో గ్రంధమున బాహ్యార్థము వేరుగను, అంతరార్థము గూఢముగను, ఉండునటుల గ్రంథ గ్రంధినొనరించెను.

ఈ విషయమున ద్వైపాయన (వ్యాస) మహాముని ప్రతిజ్ఞా పూర్వకముగ నిట్లనెను

వ్యాస ఉవాచ

శ్లో॥ అష్టౌ శ్లోక సహస్రాణి అష్టౌ శ్లోక శతానిచ
అహంవేద్మి శుకోవేత్తి। సంజయోవేత్తి వానవా।

వ్యాసుల వారు చెప్పెను

తా. భారతమున గూఢార్థ విలసితమైన 8,800 శ్లోకములున్నవి. ఈ శ్లోకముల భావము నేను (వ్యాసుడు) ఎరుగుదును. శుకుడెఱుగును. సంజయుడెఱుగునో యెఱుగడోయనునది సందేహాస్పదమైన విషయము.

(మహాభారతమున 1 లక్ష శ్లోకములు ఉన్నవి)

ఇందులో 8800 శ్లోకములు వ్యాస ఘట్టములని కఠినముగ ఉండును (ఘట్ట శ్లోకములని అందురు) 91,200 శ్లోకములు అర్థమగు రీతిలో ఉండును.

శ్లో॥ తచ్ఛ్లోక కూటమద్యాపి। గ్రథితం సుదృఢం మునే
భేత్తుం నశక్యతే ర్థస్య। గూఢత్వాత్ ప్రశ్రితస్యచ

మునీంద్రా! ఆ శ్లోక సముదాయము యొక్క యర్థము ఈనాటికి కూడా నెవ్వరు అవగాహన చేసుకొన జాలనంత గంభీరమైనది. ఎందుచేత ననగా వానియర్థము గూఢమైనది. శబ్దము కూడా యోగవృత్తి - రూఢవృత్తి మొదలగు రచనా వైచిత్రి వలన గంభీర మయినది.

శ్లో॥ సర్వజ్ఞోపి గణేశోయత్। క్షణమాస్తే విచారయన్
తావచ్ఛ కార వ్యాసోపి। శ్లోకానన్యాన్ బహూనపి॥

తా. గణేశుడు సర్వజ్ఞుడైనను గూఢశ్లోకములు వ్రాయునపుడు భావమును గురించి క్షణము విచారించును ఇంతలో వ్యాసుడు పెక్కు ఇతర శ్లోకములను రచించును.

వ్యాస ఘుట్ట శ్లోకం

భీష్మాచార్యః దుశ్శాసనం ప్రతి ఉవాచ.

శ్లో॥ **అర్జునస్య ఇమేబాణాః నేమే బాణాశ్శి ఖండినః ।**
కృన్తన్తి మమగాత్రాణి మాఘమాంసే గవా ఇవ ॥

పాఠాన్తరం

సీదన్తి మమగాత్రాణి మాఘమాసే గవాఇవ.

టీ. "మాఘమా కర్క టీప్రోక్తా తదపత్యన్తు సేగవా"

యధా - మాఘమాం కర్కటీం మాతరం సేగవాస్తద పత్యాని కృన్తన్తి ఉదర స్థాన్య పత్యాని పృష్ఠం విదార్య బహిర్నిర్గచ్ఛన్తి తద్వదిత్యర్థః తేన ప్రాణాపహారి వేదనా జనకత్వం బాణానాం, నేదం శిఖండి బాణేషు సంభవతి. తేషాం మదంగే పుష్పతుల్యత్వాత్ నీలకంఠీయం.

తా. భీష్మా చార్యుడు - దుశ్శాసనునితో అన్నమాటలు

పీతకడుపులో నుండి సంతానము పృష్ఠ భాగమును ఛేదించుకొని (చీల్చుకుని) ఈవలకువచ్చినట్లు నా శరీరమును ఛేదించుచు ప్రాణాంతకములు అగుచున్న ఈ బాణములు అర్జునునవి కాని శిఖండివికావు. ఒక్క అర్జునుడు తప్ప ఇతర నరపతులెల్లరు కలిసియు నాకు దుఃఖము కలిగింపజాలరు.

శిఖండి బాణములైనచో నాకు పూలవలె బాధా జనకములు కావు.

వ్యాస ఘుట్ట శ్లోకం

శ్లో॥ **ఉచ్ఛిష్టం, శివ నిర్మాల్యం, వమనం, మృత పర్పటం**
కాకవిష్టా సముత్పన్నా పంచైతేఽతి పవిత్రకాః

తా. ఉచ్ఛిష్టము (ఎంగిలి) శివనిర్మాల్యం (నిర్మాల్యమనగా ఒకసారి ఉపయోగించినది) వమనం అనగా ఎంగిలి, మృతపర్పటం (మృతి చెందిన దానికి సంబంధించిన వస్త్రము, కాకవిష్టాసముత్పన్నా (కాకి రెట్ట నుంచి

ఉత్పన్నమయిన (పుట్టిన) వస్తువు, ఈ ఐదూ చాలా పవిత్రమయినవి.

వివరణ

ఉచ్ఛిష్టమనగా ఆవుపాలు, శివనిర్మాల్యమనగా మారేడు పత్రి మరియు గంగ, వమనం అనగా తేనె, మృతపర్పటం అనగా పట్టుపురుగులతో తయారైన పట్టువస్త్రము, కాకివిష్టాసముత్పన్నా అనగా కాకిరెట్టతో ఉద్భవించిన అశ్వత్థ వృక్షము.

వ్యాస ఘట్ట శ్లోకం

భీష్మ ఉవాచ.

శ్లో॥ చతుర్భిశ్చ చతుర్భిశ్చ ద్వాభ్యాం పంచభిరేవచ ।
హూయతేచ పునర్ద్వాభ్యాం సమేవిష్ణుః ప్రసీదతు ॥

భీష్ముడు చెప్పుచున్నాడు.

17 అక్షరములు సాదనములుగా యజ్ఞములందు హోమము చేయబడును. అటుల చేయబడు ఈ 17 అక్షరములు విష్ణు స్వరూపము. ఆ యజ్ఞ స్వరూపుడైన (యజ్ఞోవై విష్ణుః) విష్ణువు నన్ను అనుగ్రహించుగాక ! (ప్రజాపతి స్వరూపుడు)

వివరణ

(ఆశ్రావయేతి చతురక్షరం - అస్తు శ్రౌషట్ - ఇతి చతురక్షరం - యజ. ఇతి ద్వ్యక్షరం యేయజామహ ఇతి - పంచాక్షరం - ద్వ్యక్షరో వషట్కార ఏషవై సప్తదశః ప్రజాపతిః)

ఆశ్రావయ అనునవి 4 అక్షరములు అస్తు శ్రౌషట్ అనునవి 4 అక్షరములు, యజ అనునవి 2 అక్షరములు, యే యజామహే అనునవి 5 అక్షరములు, వషట్ అనునవి 2 అక్షరములు, ఈ 17 అక్షరములు. ప్రజాపతి స్వరూపము.

మహాభారతంలో 4 రాయబారములు ఉన్నవి.

వాటి సారాంశములు

ద్రుపద పురోహితుని రాయబారము

పాంచాల రాజపురోహితుడు పాండవుల పక్షమున దూతగా కౌరవుల వద్దకు హస్తినాపురం వెళ్ళి కురుసభలో సభను ఉద్దేశించి అనుకున్న ఒప్పందం ప్రకారం పాండవులు 12 సం॥లు అరణ్యావాసము, 1 సం॥ము అజ్ఞాత వాసమును ముగించినారని పాండవులు నీయందు భక్తి శ్రద్ధలు కలిగి ఉన్నారని, పాండవులు శాంతిని కాంక్షిస్తున్నారని, ధర్మ బద్ధముగా వారికి రావలసిన అర్ధరాజ్యము వారు కోరుచున్నారని విన్నవించి, భీష్మ, ద్రోణ, విదురాదులను వారి అభిప్రాయమును వ్యక్త పరచండని కోరెను. అంతట భీష్మ పితామహుడు లేచి పాండవుల శాంతి కాముకతకు సంతోషించి, ధృతరాష్ట్రునితో వారి అర్ధ రాజ్యమును వారికి ఇవ్వవలెనని చెప్పెను. వెంటనే కర్ణుడు లేచి అర్జునుడు అజ్ఞాత వాసము ముగియ కుండగనే ఉత్తర గోగ్రహణమున బయల్పడెననియు అందుచేత మరల వారు అరణ్యా, అజ్ఞాత వాసములు చేయవలెనని చెప్పెను. కర్ణుని మాటలు విని భీష్ముడు - కర్ణా! మా కుటుంబ వ్యవహారములో నీ జోక్యమెందుకు ధృతరాష్ట్రుడే సమాధానము చెప్పునని మందలించి, ఉత్తర గోగ్రహణ సమయమునకు ముందే అజ్ఞాతవాసము ముగిసెనని చెప్పెను. అంతట ధృతరాష్ట్ర మహారాజు పాండవ రాయబారి అయిన ద్రుపద పురోహితునితో ఇట్లనెను.

పాండవులకు నా ఆశీస్సులు త్వరలో సంజయుని మా రాయబారిగా పంపుదమని చెప్పి ద్రుపద మహారాజుకు, విరాట మహారాజుకు నా అభినందనలు తెలుపుమని చెప్పెను.

సంజయ రాయబారం సారాంశం

సంజయుడు ఉపప్లావ్యమునకు రాయబారియై వచ్చి కుశల ప్రశ్నలు వేసి దుర్యోధనుడు అతని మిత్రులు, ధృతరాష్ట్రుడు, భీష్ముడు, ద్రోణుడు, విదురుడు మొదలైనవారు ఎంతమంది ఎన్ని విధాల చెప్పినా వినిపించు కోవడం లేదని దుర్యోధనుడు మీకు రాజ్యంలో భాగం పంచి ఇవ్వక పోయినా మీరు మాత్రం ఓర్పు వహించి ఉండమని యుద్ధం చేసి రాజ్యం సంపాదిచడం శ్రేయస్కరం కాదని

ఈ పోరు వల్ల మీ కులం నాశనం అవుతుందని మీరు ఏ రాజ్యంలోనైనా భిక్షాటనం చేస్తూ అయినా జీవించండని యుద్ధం మాత్రం వద్దని చెప్పినాడు.

అప్పుడు ధర్మరాజు సంజయునితో

సంజయా! నా ఉద్దేశ్యమూ అదే! యెలాగైనా శాంతిగా బతకాలనే నా కోరిక ఇంతకాలం అరణ్యాలలో పడరాని కష్టాలు పడ్డాం భరించరాని అవమానాలను భరించాం ఇపుడు మాకు నిలవ నీడ కూడా లేకుండా పోయింది. పోనీ మేము ఐదుగురం ఉండడానికి కనీసం ఐదూళ్ళిమ్మని ధృతరాష్ట్రునితోనూ దుర్యోధనుని తోనూ చెప్పండి చాలు అని వేడుకొన్నాడు.

మరల శ్రీకృష్ణుని ధర్మరాజు రాయబారానికి పంపినాడు

శ్రీ కృష్ణ రాయబారం సారాంశం

మామా సత్యవతీ పౌత్రా -

పాండవులు అర్థ రాజ్యమును కోరుచున్నారు. అటులివ్వనిచో కనీసం ఐదుగురకు ఐదూళ్ళు ఇమ్మనిరి. ధర్మముగా ఇవ్వనిచో యుద్ధం తప్పదని భీమార్జునుల పరాక్రమములతో దుర్యోధన దుశ్శాసన కర్ణ ప్రభృతులను జయించగలరని చెప్పెను. ఈ రాయబారం మొదటిలో వివరంగా వ్రాసితిని

ఇక 4వ (ఆఖరి) రాయబారం

ఉలూకుని రాయబారం సారాంశం

శ్రీకృష్ణునిరాయబారం విఫలమైందని విన్న ధర్మరాజు శ్రీకృష్ణునితో - సోదరులతో విరాట, ద్రుపద, ధృష్టద్యుమ్న, శిఖండి, సాత్యకి మొదలగు మిత్రరాజులతో యుద్ధ సన్నాహములను గూర్చి వివరించుచుండగా (చర్చించు చుండగా)దుర్యోధనుడు పంపిన శకుని కుమారుడైన ఉలూకుడు రాయబారిగా వచ్చి అతడు (దుర్యోధనుడు) యుద్ధమే తమ సమస్యలకు పరిష్కారమని కౌరవులు చెప్పినారని ధర్మరాజాదులతో చెప్పెను.

ఆహవ(రణ)రంగము కురుక్షేత్రమనియు చెప్పెను. దుర్యోధన ప్రేషితుడైన ఉలూకుడు దుర్యోధనుడు పాండవులతో చెప్పుమన్న పరుష వాక్యములను పలికెను.

దుర్యోధనుని తులువపలుకులను నిర్భయముగా తెలిపిన ఉలూకుని యుధిష్ఠిరుడు గౌరవించి ప్రత్యుత్తరముగా భీమార్జున పరాక్రమములను గూర్చియు వారొనర్చిన ప్రతిజ్ఞలను గూర్చియు పూర్వము చిత్రసేనునితోనూ, ఉత్తర గోగ్రహణకాలంలోనూ యుద్ధం సంభవించినపుడు దుర్యోధనుడి శౌర్య పరాక్రమాలు ఏమైనవో గుర్తు చేసుకోమనియు చెప్పెను మరియు అర్జుననకు శ్రీకృష్ణుని సారధ్యము కలదన్న విషయమును మరువవలదని చెప్పమనెను. (ఉలూకుని సగౌరవంగా పంపించెను ఇది ధర్మరాజు యొక్క ఉదాత్త వైఖరి.)

హరిః ఓం తత్సత్
శ్రీకృష్ణార్పణమస్తు

మహాభారతంలో 4 గురు కృష్ణ శబ్దము గలవారు కలరు.

1) శ్రీకృష్ణుడు - (వాసుదేవుడు)

2) కృష్ణద్వైపాయనుడు - (వ్యాసుడు)

3) కృష్ణుడు - (అర్జునుడు)

4) కృష్ణ - (ద్రౌపది)

సంజయుని గురించి

సంజయస్తు పరంతపః

సంజయుడు - సూతపుత్రుడు - సద్గుణ సంపన్నుడు - సకల విద్యాపారంగతుడు - బుద్ధిమంతుడు - సచ్ఛీలుడు సహృదయుడు - మితభాషి ఇతడు సదా ధృతరాష్ట్రుని వద్ద ఉండి అతనికి ఉపచారములను చేయుచుండెడివాడు.

ధృతరాష్ట్ర మహారాజుకు సమస్త విషయములును చెప్పువాడు. వ్యాస మహర్షి మహాభారతయుద్ధ విశేషములను వినిపించమని ఇతనిని నియోగించెను.

కురు వంశ క్రమము

భీష్ముని గురించి

ప్రతీప మహారాజు ఒక రోజున గంగానది ఒడ్డుకు వెళ్ళగా అతనిని గంగానది వరించి వచ్చి కుడితొడ మీద కూర్చున్నది. గంగాదేవి "నన్ను వివాహం చేసుకోమని కోరగా", ప్రతీపుడు "నీవు నా కుడి భాగంలో కూర్చున్నావు కనుక నిన్ను నా కోడలిగా స్వీకరింతు" నని చెప్పెను. ప్రతీప మహారాజు కుమారుడైన శంతనుడు ఒకరోజున గంగానదీ తీరమునకు వెళ్ళగా, గంగానది అతనిని వరించి, వివాహం చేసుకున్నది. వీరిద్దరికీ గాంగేయుడు పుట్టినాడు. ఇతనికి దేవవ్రతుడు అను పేరు గలదు. తండ్రి కోర్కె తీర్చే నిమిత్తం భీషణ ప్రతిజ్ఞ చేసిన కారణంగా ఇతనికి భీష్ముడు అను పేరు వచ్చింది.

తరువాత శంతను మహారాజు సత్యవతీ దేవిని వివాహం చేసుకొనెను. వీరివురికీ చిత్రాంగదుడు, విచిత్ర వీర్యుడు అను ఇద్దరు కుమారులు కలిగిరి. చిత్రాంగదుడు మరణించినాడు. విచిత్ర వీర్యునికి అంబిక, అంబాలిక అను ఇరువురు కన్యలతో వివాహం జరిగెను. విచిత్ర వీర్యుడు కూడా సంతతి లేకుండగా మరణించినాడు. అపుడు సత్యవతీ దేవి తన కుమారుడైన వ్యాస మహర్షిని తలవగా వ్యాస మహర్షి వచ్చినాడు. తల్లి ఐన సత్యవతి వ్యాసునితో "నాయనా! నీవు భరత వంశమును నిలుపు" మని కోరగా వ్యాస మహర్షి తపః ప్రభావంతో అంబికకు ధృతరాష్ట్రుడు కల్గినాడు. కాని అంధుడైన కారణంగా మరల అంబాలికకు వ్యాస మహర్షి వర ప్రభావంతో పాండురాజు కల్గినాడు. మరల దాసి వల్ల విదురుడు కల్గినాడు.

వంశ క్రమం

పాండురాజు కుమారుడు - అర్జునుడు

అర్జునుని కుమారుడు - అభిమన్యుడు

అభిమన్యుని కుమారుడు - పరీక్షిత్తు

పరీక్షిత్తు కుమారుడు - జనమేజయుడు

ఈ జనమేజయుడు సర్పయాగం చేసినాడు. జనమేజయునికి వైశంపాయనుడు మహాభారతం వినిపించాడు.

వ్యాస మహర్షి వంశక్రమం

వశిష్ఠ మహర్షి కుమారుడు - శక్తి మహర్షి

శక్తి మహర్షి కుమారుడు - పరాశర మహర్షి

పరాశర మహర్షి కుమారుడు - వ్యాస మహర్షి

వ్యాస మహర్షి కుమారుడు - శుక యోగీంద్రుడు

వ్యాస మునీంద్రుడు, పరాశర మహర్షి వర ప్రభావం వల్ల సత్యవతీ దేవికి కల్గినాడు.

"వ్యాస స్సత్యవతీ సుతః"

కర్ణుని గురించి

కున్తీ దేవికి దూర్వాస మహర్షి మంత్రోపదేశం చేసినాడు. ఆ మంత్రమును పరీక్షింపగోరి ఒకనాడు సూర్యుని ఆహ్వానించగా సూర్యుడు వచ్చి తన అంశతో ఒక కుమారుని ప్రసాదించినాడు. ఆ కుమారుని గంగలో విడిచిపెట్టగా అతిరధుడు అను సూతునకు దొరికినాడు. అతడు తన భార్య ఐన రాధకు ఇచ్చినాడు. కర్ణకుండలములు కల్గి యుండుట చేత కర్ణుడనియు. రత్నములతో ధనముతో దొరికిన వాడు కనుక వసుసేనుడనియు - రాధ చే పెంచబడిన వాడు కనుక రాధేయుడని సూతుని ఇంట పెరుగుటచే సూతపుత్రుడనియు పిలవబడినాడు.

ధృతరాష్ట్ర మహారాజు - గాంధార రాజైన సుబలుని కుమార్తె శకునిసోదరి ఐన గాంధారిని వివాహం చేసుకొనెను. గాంధారితో పాటు తన చెల్లెళ్ళు పదిమందిని వివాహం చేసుకొనెను. వారి పేర్లు 1) సత్యవ్రత , 2) సత్యసేన , 3) సుధేష్ణ , 4) సింహిత , 5) తేజశ్రవ , 6) సుశ్రవ , 7) నికృతి, 8) శుభ, 9) సంభవ , 10) దశార్ణ,

పాండురాజు - శూర సేనుని కుమార్తె. కుంతి భోజుని పెంపుడు కుమార్తె. వసుదేవుని చెల్లెలు అగు - కున్తి (పృథ) ని వివాహము చేసుకొనెను. (శ్రీకృష్ణునకు మేనత్త) మద్రదేశాధిపతి అగు శల్యుని సోదరి మాద్రిని వివాహము చేసుకొనెను.

విదురుడు - దేవక మహారాజు కుమార్తె ఐన బాలామణి (పరాశవి) ని వివాహం చేసుకొనెను.

భారతంలో అన్నా చెల్లెళ్ళు

1) కృపాచార్యుని చెల్లెలు, కృపి ద్రోణాచార్యుని భార్య.
2) శకుని చెల్లెలు గాంధారి ధృతరాష్ట్రుని భార్య.
3) వసుదేవుని చెల్లెలు కున్తి (పృథ) పాండురాజు భార్య.
4) శల్యుని చెల్లెలు మాద్రి పాండురాజు భార్య.
5) కంసుని చెల్లెలు దేవకి వసుదేవుని భార్య.
6) రుక్మి చెల్లెలు రుక్మిణి శ్రీకృష్ణుని భార్య.
7) శ్రీకృష్ణుని చెల్లెలు సుభద్ర అర్జునుని భార్య.
8) ధృష్టద్యుమ్నుని చెల్లెలు ద్రౌపది పాండవుల భార్య.
9) దుర్యోధనుని చెల్లెలు దుశ్శల సైంధవుని భార్య.
10) ఉత్తరకుమారుని చెల్లెలు ఉత్తర అభిమన్యుని భార్య.
11) హిడింబాసురుని చెల్లెలు హిడింబి భీముని భార్య.

భారత ప్రశంసా

శ్లో॥ ధర్మేచార్థేచ కామేచ మోక్షేచ భరతర్షభ
యదిహాస్తితదన్యత్ర యన్నేహాస్తి నతత్ క్వచిత్

తా॥ ధర్మము నందు - అర్థము నందు - కామము నందు - మోక్షము నందు ఏదైతే ఇక్కడ (మహాభారతంలో) ఉన్నదో అది సర్వత్ర (అన్నిచోట్ల) ఉన్నది. ఏదైతే ఇక్కడ (మహాభారతంలో) లేదో అది ఎక్కడను లేదు.

భా॥ మహాభారతంలో ఏముందో అది అన్నిచోట్లా ఉన్నది. మహాభారతంలో ఏది లేదో అది ఎక్కడను లేదు అన్ని విషయములూ భారతంలో ఉన్నవి.

సీ॥ ధర్మతత్త్వజ్ఞులు ధర్మ శాస్త్రంబని
యధ్యాత్మవిదులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహమని
యైతి హాసికులితి హాసమనియు
పరమపౌరాణికుల్ బహుపురాణ సముచ్చయం
బని మహిఁ గొనియాడుచుండ

వె॥ వివిధ వేదతత్త్వవిదుడు వేద వ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణు సన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండఁ జేసె భారతంబు

వ్యాసస్తుతి

శ్లో॥ త్వాం వేద శాస్త్ర పరినిష్ఠిత శుద్ధ బుద్ధిం
చర్మాంబరం సురమునీంద్ర కవీంద్ర వంద్యం
కృష్ణత్విషం కనకపింగ జటాకలాపం
వ్యాసంనమామి శిరసాతిలకం మునీనాం

ప్రాంశు పయోదనీల తనుభాసితు ఉజ్జ్వలదండ ధారుపిం
గాంశు జటాచ్ఛటా భరణు ఆగమపుంజ పదార్థతత్వ ని
స్సంశయకారు కృష్ణమృగ చర్మ కృతాంబరకృత్యు భారతీ
వంశ వివర్ధనున్ త్రిదశవందితు సాత్యవతేయు గొల్చెదన్

తా. వేద శాస్త్రములయందు పరిపూర్ణమైన శుద్ధమైన బుద్ధి కల్గినటువంటిన్నీ చర్మములనే వస్త్రములుగా ధరించినటువంటిన్నీ దేవతల చేతనూ, మునీంద్రులచేతనూ, కవీంద్రుల చేతనూ స్తుతింపబడేటటువంటి (కొనియాడబడేటువంటి) లేడి చర్మమును ధరించినటువంటిన్నీ బంగారం వలె పచ్చనైన జటలు ధరించినటువంటిన్నీ మునులకు కిరీటమైన (శిరోధార్యమైన) వేదాలను విభజించిన వ్యాసమునీంద్రుడవైన నిన్ను శిరసు వంచి నమస్కరించుచున్నాను.

శ్లో॥ **శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

తా. తెల్లని వస్త్రమును ధరించిన వాడును. అంతటనూ వ్యాపించిన వాడును, చంద్రుని వంటి తెల్లని వర్ణం కలవాడును. నాలుగు చేతులు కలవాడును నవ్వుతూ ఉండే ముఖం కలవాడును అయిన విఘ్నేశ్వరుని సర్వ విఘ్నములనూ శాంతింప చేయుట కొరకు భక్తితో (నమస్కరించుచున్నాను) ధ్యానించుచున్నాను.

శ్లో॥ **వ్యాసం వశిష్ఠ నప్తారం శక్తేః పౌత్రమకల్మషం**
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిం

తా. వశిష్ఠ మహర్షికి ముని మనవడునూ శక్తి మహర్షికి మనవడును, పరాశర మహర్షికి పుత్రుడును శుక మహర్షికి తండ్రియును అయినట్టి తపోనిధి అకల్మషుడు అయిన వ్యాస మహర్షికి నమస్కరించుచున్నాను.

శ్లో॥ **వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే**
నమోవై బ్రహ్మ నిధయే వాశిష్ఠాయ నమోనమః

తా. విష్ణుస్వరూపుడైన వేదములను విభజించిన బ్రహ్మనిధియైన వాశిష్ఠుడైన వ్యాసమహర్షికి నమస్కారము

శ్లో॥ **అచతుర్వదనో బ్రహ్మ ద్విబాహురపరోహరిః**
అఫాలలోచనశ్శంభుః భగవాన్ బాదరాయణః

తా॥ బాదరాయణుడగు వేదవ్యాసుడు - నాలుగు ముఖములు లేని బ్రహ్మ. రెండు చేతులు మాత్రమే కలిగియున్న విష్ణువు. నుదుట మూడవనేత్రము లేని శంభువు (శివుడు) అనగా వేదవ్యాసుడు త్రిమూర్త్యాత్మకుడని భావము.

శ్లో॥ **మునిం స్నిగ్ధాంబుదాభాసం వేదవ్యాసమకల్మషం**
వేదవ్యాసం సరస్వత్యా వాసంవ్యాసం నమామ్యహం

తా. దట్టమైన మేఘమువలె ప్రకాశించువాడు, వేదములను విభజించినవాడు - దోషములు లేనివాడు, సరస్వతీదేవికి నివాసమైన వాడు వేదవ్యాసుడనే పేరు గల్గిన వ్యాస భగవానునికి నమస్కారము.

శ్లో॥ **నారాయణం నమస్కృత్య నరం చైవనరోత్తమం**
దేవీం సరస్వతీం వ్యాసంతతో జయముదీరయేత్

తా. శ్రీకృష్ణార్జులను, సరస్వతీదేవిని, వ్యాసుని నమస్కరించి పిమ్మట జయమను పేరుగల మహాభారతమును ఆరంభించవలెను.

తా. నారాయణస్వరూపుడగు శ్రీకృష్ణ భగవానుని, నరశ్రేష్ఠుడగు అర్జునుని, సరస్వతీదేవిని ప్రవక్తయైన వ్యాసమహర్షిని నమస్కరించి జయమను పేరుగల భారతమును పఠించవలెను.

భారత సావిత్రి ప్రారంభం

శ్లో॥ **ద్వారావత్యాం స్థితం కృష్ణం సమాహూయ యుధిష్ఠిరః।**
సంధ్యర్థం ప్రేషయామాస కురూణాంపాండవైః సహ

తా. ధర్మరాజు ద్వారకలో ఉన్నటువంటి శ్రీకృష్ణుని సగౌరవముగా ఆహ్వానించి పాండవులతో కౌరవులకు సంధి చేయుట కొరకు హస్తినాపురమునకు పంపెను.

శ్లో॥ **కౌముదేమాసి రేవత్యాం శరదన్తే హిమా గమే**

తా. కార్తీక శుద్ధ ద్వాదశి రోజున-రేవతీ నక్షత్రంలో శ్రీకృష్ణుడు (సాధనతారలో) హస్తినాపురమునకు రాయబారమునకు వెళ్ళెను.

శ్లో॥ **పాండవానాం హితార్థాయ శీఘ్రం కృష్ణేన గమ్యతాం**
శ్రీకృష్ణో రథ వేగేన గత్వావై హస్తినాపురీం

తా. పాండవుల యొక్క హితము కొరకు శీఘ్రముగా శ్రీకృష్ణుడు వెళ్ళునుగాక అని ధర్మజుడు కోరగా ఉపప్లావ్యము నుండి శ్రీకృష్ణుడు వేగము కలిగిన రథముపై హస్తినాపురమునకు వెళ్ళి

శ్లో॥ **విదురస్య గృహంగత్వా దృష్ట స్తేన జనార్దనః**
(విదురశ్చాగతం దృష్ట్వా ఇదం వచనమబ్రవీత్)
విదురోదృష్టవాన్ కృష్ణం ప్రణిపత్యేదమ బ్రవీత్

తా. విదురుని యొక్క ఇంటికి వెళ్ళగా విదురుడు చూచి, స్వాగతించి శ్రీకృష్ణుని నమస్కరించి ఇట్లనెను.

విదుర ఉవాచ

శ్లో॥ స్వాగతం వో మహాభాగ స్వాగతం వో మహాప్రభో
భవద్దర్శన మాత్రేణ కృతకృత్యోస్మ్యహంప్రభో

శ్లో॥ అద్యమే సఫలం జన్మ అద్యమే సఫలం తపః
అద్యమే పితరస్తుష్టా గోవిందే గృహమాగతే

శ్లో॥ అద్యాష్టమీచ నవమీచ చతుర్దశీచ
అద్యాయనంచ విషువచ్చ దినత్రయంచ
అద్యైవ పిండపితృ యజ్ఞ మఖస్యకాలో
దామోదరేణ సహసా గృహమాగతేన

తా. విదురుడు పలుకుచున్నాడు
స్వాగతం మహానుభావా స్వాగతము ఓ కృష్ణా! నీ దర్శన మాత్రం చేత నేను కృతకృత్యుణ్ణి (ధన్యుణ్ణి) ఐతిని. ఈ రోజు నా జన్మ సఫలం(ధన్యం) ఐనది. నా తపస్సు ఫలించినది. గోవిందుడవైన నీ రాక చేతను నా పితృ దేవతలు సంతుష్టులైరి.
దామోదరుడవైన నీవు నా గృహమునకు దయచేయడం (రావడం) చేత శ్రీకృష్ణజన్మాష్టమియు, శ్రీరామ నవమియు, అనంత పద్మనాభ చతుర్దశియు దక్షిణాయన ఉత్తరాయణ పుణ్యకాలమ్ములునూ, విషువత్పుణ్యకాలమ్మును, దినత్రయమ్మును పిండ పితృయజ్ఞకాలమ్మును అమావాస్య పుణ్యకాలమ్మును, యాగకాలమ్మును మొదలగు పుణ్యతిథులు అన్నియు అగుచున్నవి.

విదురుని విందు

ప॥ విదురుని ఇంటికి వేణుగోపాలుడు
విందునారగించ వేగమె వచ్చెను.

1. బొజ్జలో బ్రహ్మాండ బలమునమర్చుకు
ముజ్జగమ్ములు నిండిన మోహన రూపుడు



విదురుని యింటిలో విందారగిస్తున్న శ్రీకృష్ణుడు

2. అక్రూరార్జునులను చింతించకు
చక్రధరుడు జ్ఞానేంద్రియ రథమెక్కి
విషయ దూరుడగు విదురుని ఇంటికి
వసుదేవ తనయుడౌ వయ్యారి కృష్ణుడు ॥విదురుని॥

3. సుందర కృష్ణుని బందలయుందని తొందరతో కృష్ణుని
పదములు కడిగెను. విదురుడు ఏకాంత భక్తి తోముదముతో
పట్టు పీతాంబరం, కృష్ణునకొసగెను.

4. వచ్చితి విదుర నీ కిచ్చితి అభయము
మెచ్చితిని తదేక భక్తి అంది తిననెను
దిట్టమౌ సుజ్ఞాన పీట మదిని వేసి
కృష్ణుని విదురుడు కూర్చుండబెట్టెను ॥విదురుని॥

5. జ్ఞాన బోధ వైరాగ్య పాలు పంచదార
పూనికతో విదురుడు నీలవర్ణున కొసగె

ఒప్పయిన వైరాగ్య పప్పు పులుసు పెరుగు
ఆళవమళ రహితానంద అన్నం విదురుడు పెట్టె ॥విదురుని॥

6. తురియా తీతానంద కృష్ణుడన్నము తిని నిర్వికల్ప నిత్యానంద
పదవి విదురున కొసగె
ఏక బ్రహ్మానంద పదవి విదురున కిచ్చి
యజ్ఞ మహాలక్ష్మి హృదయములో కృష్ణుడు నిలచెను ॥విదురుని॥

శ్లో॥ **కిమా సనంతే గరుడాసనాయ**
కిం భూషణం కౌస్తుభ భూషణాయ
లక్ష్మీ కళత్రాయ కిమస్తి దేయం
వాగీశ కింతేవచనై స్తవైశ్చ

తా. ఓ కృష్ణా! గరుడాసనం కల్గిన నీకు నేను ఏమి ఆసనం ఇవ్వగలను. కౌస్తుభమణిని ధరించిన నీకు నేను ఏమి ఆభరణములు ఈయగలను. లక్ష్మీదేవి భార్యగా కలిగిన నీకు నేను ఏమి ధనములను ఈయగలను వాక్కులకే ప్రభువైన నిన్ను ఏమని స్తవం చేయగలను (ఏమని స్తుతించగలను)

శ్రీ భగవానువాచ

శ్లో॥ **సాధుసాధు మహాప్రాజ్ఞ సర్వశాస్త్రవిశారద**
తృప్తోస్మితే వరంబ్రూహి దదామి కురునందన!

తా. శ్రీ కృష్ణుడు పలుకుచున్నాడు.
ఈ ప్రకారంగా పలికిన విదురుని పలుకులను శ్రీ కృష్ణుడు విని ఆనందించి విదురునితో సకల శాస్త్రములను చదివినటువంటి సాధుస్వరూపుడవైన బుద్ధిమంతుడవైన నీ పలుకులకు సంతసించితిని. నీ ఆతిథ్యానికి తృప్తుడనైతిని. నీకు వరమును ఇచ్చుచున్నాను. కోరుకొమ్మనెను.

విదుర ఉవాచ

శ్లో॥ భోజనం విప్రసంకీర్ణం బంధు సంకీర్ణ మందిరం
శయనం సుత సంకీర్ణం దేహిమే మధుసూదన!

విదురుడు పలికెను

తా. మధుసూదనా! నా యింట వేలకొలది బ్రాహ్మణులు భుజింపవలయును. నా ఇల్లు బంధువులతో నిండి యుండవలయును. నాయిల్లు పిల్లా, పాపలతో నిండి కలకల్లాడుచూ యుండవలయును అని విదురుడు ప్రార్థించెను. శ్రీకృష్ణుడు అట్ల ఇచ్చితిననెను.

శ్లో॥ కృష్ణస్యాగమనం శ్రుత్వా రాజరాజ స్సుయోధనః
విదురస్య గృహంగత్వా ఇదం వచనమబ్రవీత్

తా. శ్రీకృష్ణుని రాకను విని రాజరాజగు సుయోధనుడు విదురుని యొక్క ఇంటికి వెళ్ళి శ్రీకృష్ణునితో ఈ ప్రకారంగా పలికినాడు.

దుర్యోధన ఉవాచ

శ్లో॥ భీష్మ ద్రోణౌ పరిత్యజ్యమాంచైవ మధుసూదన
కిమర్థం పుండరీకాక్ష కృతం వృషలభోజనం

దుర్యోధనుడు పలుకుచున్నాడు

తా. మధుసూదనా! భీష్మ ద్రోణులను విదిలి, నా ఇంటికి రాక, శూద్రుడైన విదురుని ఇంట ఏల భుజించితివి అని అడిగెను.

శ్రీ భగవానువాచ

శ్లో॥ నశూద్రా భగవద్భక్తాః విప్రాభాగవతాస్మృతాః
సర్వవర్ణేషు తే శూద్రాః యేహ్యాభక్తా జనార్ధనే

తా. భగవంతుడగు కృష్ణుడు పలుకుచున్నాడు. దుర్యోధనా! భగవద్భక్తి

(భగవంతుని మీద భక్తి) కల్గినవారు శూద్రులు కారు. దేవుని మీద భక్తి కల్గిన వారే విప్రులు. అన్ని వర్ణములయందును ఎవరైతే భగవద్భక్తి లేనివారో వారంతా శూద్రులే.

శ్లో॥ **శుద్ధం భాగవతస్యాన్నం శుద్ధం భాగీరథీ జలం**
శుద్ధం విష్ణు పదధ్యానం శుద్ధమేకాదశీ వ్రతం

తా. దుర్యోధనా! పరమ భాగవతోత్తముని యొక్క భోజనమును, గంగాజలమునూ, విష్ణు పదధ్యానమునూ, ఏకాదశీవ్రతమునూ, చాలా పవిత్రమయినవి. కావున భాగవతోత్తముడగు విదురుడు పెట్టే భోజనం చాలా పవిత్రమయినదని భావము.

విదురుని పూర్వ జన్మ వృత్తాంతము

పూర్వము మాండవ్యుడనే మహర్షి ఉండేవాడు. ఆయన సత్య సంధుడు, మాండవ్యుడు తపస్సు చేసుకుంటూ ఉండగా కొందరు దొంగలు సొమ్ముతో అటువైపు పరిగెత్తుకుంటూ వచ్చారు. రాజభటులు వెంబడించగా వారు భయంతో పారిపోయి వచ్చి మాండవ్య మహర్షి ఆశ్రమంలో చేరినారు. దొంగసొమ్ము అక్కడ ఒక చోట పాతిపెట్టి తాము కనిపించకుండా దాక్కున్నారు. అప్పుడు రాజభటులు అక్కడికి వచ్చారు మాండవ్యమునిని చూచారు. మహర్షీ! దొంగలు పారిపోయి ఇటువచ్చారు. మీరు చూశారా? వాళ్ళు ఎటువైపు వెళ్ళారు? చెప్పండి? అని అడిగారు.

కాని తపస్సులో మునిగి ఉన్న మాండవ్యుడు బదులు పలుకలేదు. భటులు ఆశ్రమమంతా వెతకగా పాతిపెట్టిన ధనం కనిపించింది. దొంగలు కూడా పట్టుబడ్డారు. భటులు ఆ సొమ్మును దొంగలను తీసుకుపోయి రాజుకు అప్పగించారు.

ఒక బ్రాహ్మణుడు ముక్కు మూసుకొని తపస్సు చేసుకుంటున్నట్లు నటిస్తూ ఇలా దొంగల ముఠాను నడుపుతున్నాడని భటులు రాజుకు విన్నవించారు మహారాజు మాండవ్య మహర్షిని కూడా దొంగగా తలచి వానిని శూలాలతో పొడవమని ఆజ్ఞాపించాడు భటులు మాండవ్యుని అనేక విధములు హింసించారు. కొరత వేసారు. అయినా మహాత్ముడైన మాండవ్యుడు యోగ సమాధిలో ఉన్నందున

చనిపోలేదు. ఎంతో కాలంగా అలాగే శూలానికి గుచ్చబడి ఉన్నాడు. అంతట అక్కడ ఉన్న మునులంతా ఆయన చుట్టూ చేరారు. మహర్షి దురవస్థకు ఎంతో చింతించారు మహాత్మా! మీకు ఇంత పెద్ద కష్టం ఎందుకు వచ్చింది? ఎవరు మిమ్మల్ని ఇలా హింసించారు అని అడిగారు అపుడు మాండవ్యుడు ఈ దేశపు రాజు ఆజ్ఞ ప్రకారం భటులు ఈ పని చేసారు. వారి ధర్మం వారు నిర్వర్తించారు. ఇందులో ఎవరి దోషమూ లేదు. అని మునులకు బదులు చెప్పాడు. అడవిలో ఇలా ఉన్న మాండవ్యుని గురించి భటులు రాజుకు చెప్పగా వెంటనే రాజు పరివారంతో బయలుదేరి మాండవ్యుని దగ్గరకు వెళ్ళాడు. ఆయనను శూలం నుంచి విడిపించమని భటులకు ఆజ్ఞాపించాడు. తన తప్పు క్షమించమని ఆయన పాదాలపై పడ్డాడు. మాండవ్యుడు రాజుపై కోపం తెచ్చుకోలేదు. రాజును మన్నించి పంపించివేశాడు. అయితే ఆయన శరీరానికి గుచ్చిన శూలం లాగినపుడు అది విరిగిపోయి ఒక ముక్క దేహంలోనే ఉండిపోయింది. అందువల్లనే ఆయనకు అణిమాండవ్యుడు అనే పేరు వచ్చింది.

తరువాత మాండవ్యుడు యమధర్మరాజు వద్దకు వెళ్ళి - యమధర్మరాజా! నాకిలాంటి దురవస్థ రావడానికి నేను ఏం పాపం చేసాను? అని ప్రశ్నించాడు. మహానుభావుడైన మహర్షిని చూడగానే యముడికి భయం కలిగింది! మహర్షీ! నీవు బాలుడుగా ఉన్నప్పుడు తూనీగలను పట్టుకొని వాటి తోకలకు ముళ్ళు గుచ్చావు. ఆ పాప ఫలితంగా నీకు ఈ అవస్థ వచ్చింది. పాపపుణ్యాలు ఎంత స్వల్పమైనవైనా వాటిని అనుభవించవలసినదే మహాత్ముడవైన నీకు ఈ సంగతి తెలియకపోదు అని వినయంగా చెప్పాడు. అపుడు ముని - యమధర్మరాజా! పన్నెండేళ్ళ వరకూ బాలుడు ఏ తప్పు చేసినా దాని వలన అతనికి పాపం అంటదు అయినా నేను చేసిన చిన్న తప్పుకు నీవు పెద్ద శిక్ష విధించావు కనుక నీవు భూలోకంలో శూద్ర స్త్రీ గర్భాన జన్మించు! అని శాపం ఇచ్చి వెళ్ళిపోయాడు. అలా ముని శాపం వలన యమ ధర్మరాజు దాసీ గర్భాన విదురుడయి జన్మించాడు. కనుకనే విదురుడు గొప్ప ధర్మజ్ఞుడు. సకల నీతి పారంగతుడు ధర్మ స్వరూపుడు అయినాడు. దుర్యోధనునితో శ్రీ కృష్ణుడు విదురుని యొక్క గొప్పతనమును వివరించుట పాఠకులు గమనించగలరు. ఇక్కడ ఇంకొక విశేషము ఏమనగా యమధర్మరాజు అంశ విదురుడు. యమధర్మరాజు వర ప్రభావం వల్ల ధర్మరాజు కున్తీదేవికి కల్గినాడు - విదురునికి ధర్మరాజు కుమారుడు వరస అయినాడు.

శ్లో॥ చాండాలంమమభక్తంవా నావమన్యేత బుద్ధిమాన్
యో వ మన్యేత మూఢాత్మా రౌరవం నరకం వ్రజేత్

తా. నా భక్తుడు చండాలుడైనప్పటికీ బుద్ధిమంతుడు వానిని అవమానించరాదు. మూఢుడై ఎవడైతే నా భక్తుని అవమానిస్తాడో వాడు రౌరవ నరకమును పొందును.

శ్లో॥ కస్యదోషః కులేనాస్తి వ్యాధినాకోనపీడితః
వ్యసనం కైర్న సంప్రాప్తం కస్య సౌఖ్యం నిరంతరం

తా. ఎవని యొక్క కులమందు దోషము లేదు. ఎవడు వ్యాధుల చేత పీడింపబడుటలేదు. ఎవడు కష్టములను పడుట లేదు. ఎల్లప్పుడు సుఖముగా ఎవడు ఉంటున్నాడు. (ఎవనికి ఎల్లప్పుడు సుఖం కల్గుతోంది).

శ్లో॥ భోజనం పృచ్ఛసే రాజన్ ఆదరం కింన పృచ్ఛసి
భోజనం గత జీర్ణంస్యాత్ ఆదరస్త్వజరామరః

తా. దుర్యోధనా! నీవు నన్ను భోజనమును గురించి అడుగుచున్నావు! కాని ఆదరముగా పలుకుట లేదు. భోజనము ఒక జాములోనే (3 గంటలు) అరిగిపోవును. గాని ఆదరము మాత్రం శాశ్వతముగా నిలచి ఉండును.

శ్లో॥ ఆదరేణోపనీతాని శాకాన్నాని సుయోధన
ప్రీణంతి మమగాత్రాణి నామృతం మానవర్జితం

తా. సుయోధనా! ఆదరముతో కూడిన భోజనం కూర అన్నము అయిననూ అమృతముతో సమానము. నా సర్వావయములనూ తృప్తి పరచును. ఆదరములేని (భక్తిలేని) భోజనము అమృతమైననూ తృప్తి పరచదు (రుచించదు).

శ్లో॥ సంప్రీతి భోజ్యాన్యన్నాని ఆపద్భోజ్యాని వాపునః
నచ సంప్రీయసే రాజన్ నచైవాపద్గతావయం

తా. దుర్యోధనా! ప్రీతితో కూడుకున్న భోజనమును భుజింపవలెను. ఆపత్సమయంలో ఎచటనైనను భుజింపవచ్చును. (నీవు ప్రీతితో భోజనము పెట్టుటలేదు) నీవు పెట్టే భోజనం ప్రీతితో కూడినది కాదు. కావున తినరాదు. మేము ఆపదలలో లేము. అందుచేతను నీ భోజనము తినరాదు. నీ ఇంటికి రాలేదు.

శ్లో॥ **ద్విషదన్నం నభోక్తవ్యం, ద్విషంతంనైవ భోజయేత్ ।**
పాండవాన్ద్వేష్టి భోరాజన్ । మమ ప్రాణాహిపాండవాః ।

తా. దుర్యోధనా! శత్రువు ఇంటిలో భోజనము చేయకూడదు. శత్రువుకి భోజనం పెట్టకూడదు. నీవు పాండవులను ద్వేషించుచున్నావు. పాండవులు నాకు ప్రాణ సమానులు. (నా ప్రాణములే పాండవులు) అందుచేత నీ ఇంటికి భోజనమునకు రారాదు.

శ్లో॥ **మమవాక్యం కురుశ్రేష్ఠ! శాంతిమిచ్ఛ సుయోధన**
రాజ్యంతేషాం సమం దత్వాయూయం పంచోత్తరం శతం

తా. కురుశ్రేష్ఠా! సుయోధనా! నా మాట వినుము సంధిని కోరుకొమ్ము రాజ్యమును సమముగా వారికి ఇచ్చి మీరు అందరూ కలిసి నూట ఐదుగురుగా ఉండుడు.

శ్రీ కృష్ణుడు ధృతరాష్ట్రునితో కౌరవసభలో

మామా సత్యవతీ పౌత్రా! ధార్తరాష్ట్రులకును పాండవులకునూ సంధి కావించి ఈ రాజలోకమునెల్ల కాపాడుమని పాండవ దూతనై నీ వద్దకు వచ్చితిని.

క. **తమ్ముని కొడుకులు సగపా**
లిమ్మనిరటులిష్టపడవయేని ఐదూ
ళ్లిమ్మని రైదుగురకు ధ
ర్మమ్ముగ నీ తోచినట్లు మనుపుము వారిన్

చ. పతితులు గారు నీ యెడల భక్తులు, శుంఠలు గారు విద్యలం
జతురులు. మంచివారు. నృప సంతతికిన్, తలలోని నాల్కల
చ్యుతునకుఁ గూర్చువారు - రణ శూరులు పాండవులట్టివారలీ
గతి నతి దీను లై యడుగఁ నికనేటికి సంశయింపగన్


ఫలితార్థమును జెప్పితి నట్లు చేయుము.

శ్లో॥ గోత్రక్షయోనకర్తవ్యో రాజ్ఞాంబంధుజనైః సహ
కుర్వంస్తుతే హితం వాక్యం మమ బోధం విబోధయ

తా. రాజులకు బంధుజనులతో వంశక్షయము చేయదగినది కాదు నీకు హితమగు మాటను చెప్పుచున్నాను. నా మాటను వినుము.

భావా సుయోధనా! పదుగురుగుండగనె నే చెప్పబోవు పల్కులనాలింపుము

ఉ. చెల్లియొ చెల్లకో తమకు చేసిన యెగ్గులు సైచిరందరుం
తొల్లి గతించె నేడు నను దూతగ బంపిరి సంధి సేయనీ



సభలో రాయబార సారాంశమును తెలుపుచున్న శ్రీకృష్ణుడు

పిల్లలు పాపలున్ ప్రజలు పెంపు వహింపగ బొందుసేసెదో
యెల్లి రణంబు గూర్చెదవో! యేర్పడజెప్పుము కౌరవేశ్వరా!

శ్లో॥ వనేద్వాదశ వర్షాణి అజ్ఞాతంచ త్రయోదశం
పంచగ్రామార్థినో రాజన్ పాండవాస్సయుధిష్ఠిరాః

తా. దుర్యోధనా పాండవులు పన్నెండు సంవత్సరములు అరణ్యావాసమును చేసినారు. ఒక సంవత్సరము అజ్ఞాతవాసము చేసినారు. ఇపుడు వారు ధర్మరాజుతో కలిపి ఐదు గ్రామములను కోరుచున్నారు.

శ్రీ తిరుపతి వేంకటకవులు - పాండవోద్యోగం

దుర్యోధన ఉవాచ

శ్లో॥ యంత్రస్య గుణ దోషౌ న యంత్రిణః పురుషోత్తమ
అహం యంత్రో భవాన్ యంత్రీ మమ దోషో న విద్యతే

తా. పురుషోత్తమా! యంత్రమునకు సంబంధించినవి (గా కనపడు) గుణ దోషములు వాస్తవమునకు యంత్రమునకు చెందవు. యంత్రము నడిపించు వానికే చెందును. నేను యంత్రము వంటి వాడను నీవు నడిపించువాడివి (అనగా యంత్రివి) కావున 21వ శ్లోకములో చెప్పిన దోషము నాది కాదు. సత్కర్మ, దుష్కర్మలయందు కర్త స్వతంత్రుడు కనుక దుర్యోధనుడు చెప్పిన మాట యుక్తము కానందున ఉపేక్షించి పాండవులు కోరిన ఐదు గ్రామములను శ్రీ కృష్ణుడు వివరించుచున్నాడు.

శ్రీ భగవానువాచ

శ్లో॥ ఇంద్రప్రస్థం, యమప్రస్థం, అవన్తీం, వారణావతీం,
దేహిమే చతురోగ్రామాన్ పంచమం హస్తినాపురం

శ్రీ కృష్ణుడు చెప్పుచున్నాడు.

తా. ఇంద్రప్రస్థము, యమప్రస్థం, అవన్తీ, వారణావతి, హస్తినాపురం. ఈ ఐదు గ్రామములను కోరుతున్నారు.

దుర్యోధన ఉవాచ

శ్లో॥ ఇంద్రప్రస్థం గురోర్దత్తం, యమప్రస్థం కృపస్యచ!
అవన్తీ సూర్యపుత్రస్య భీష్మే వై వారణావతీ

శ్లో॥ హస్తినాపుర మస్మాకం పంచ గ్రామానను క్రమాత్
ఏవంవ్యవ స్థితాన్ గ్రామాన్ శ్రుణు దేవకినందన

తా. దుర్యోధనుడు పలుకుచున్నాడు. కృష్ణా ఇంద్రప్రస్థము గురువుగారగు ద్రోణాచార్యునకు ఈయబడినది. యమ ప్రస్థం, కృపాచార్యునకు అవన్తీపురం కర్ణునకు వారణావతీ భీష్మాచార్యునకు ఈయబడినది ఇక హస్తినాపురము మాకు అట్టే పెట్టుకొంటిమి ఈ ప్రకారముగా ఐదు గ్రామములు నిశ్చితములు అయి ఉన్నవి గావున అవి ఇచ్చుట కుదరదని భావము. ఈ విధముగా చెప్పి వేరే నగరములను కోరుదురేమోనని తన అభిప్రాయమును దుర్యోధనుడు వ్యక్తము చేయుచున్నాడు.

శ్లో॥ సూచ్యగ్రేణ సుతీక్ష్ణేన యావద్భిద్యతి మేదినీ
తావన్నహి ప్రదాస్యామి వినాయుద్ధేన కేశవ!

తా. కేశవా! పాండవులకు పదునైన సూది మోపినంత భూమిని కూడా యుద్ధం లేకుండా ఇవ్వను.

పదునైన సూది మొన ఎంత భూమి గుచ్చబడుతుందో అంత భూమిని కూడా యుద్ధం చేయకుండా ఇవ్వను అని భావం.

శ్రీకృష్ణ ఉవాచ

శ్లో॥ యదా యదా పశ్యసి వానర ధ్వజం
ధనుర్ధరం పాండవ మధ్యమంరణే
గదా ప్రహారం బలినం వృకోదరం
తదాతదా దాస్యసి సర్వమేదినీం

శ్రీకృష్ణుడు పలుకుచున్నాడు.
దుర్యోధనా! ఎప్పుడైతే వానర (కపి) ధ్వజుడైన ధనుర్ధరుడైన, పాండవ మధ్యముడైన అర్జునుని రణమందు (యుద్ధమునందు) చూచెదవో అటులనే క్రోధాగ్నిచే జ్వలించేటటువంటి (మండేటటువంటి) గదను తిప్పేటటువంటి బలవంతుడైనటువంటి భీముని చూచెదవో అప్పుడు సమస్త రాజ్యమును పాండవులకు ఇవ్వగలవు అని.

శా. సంతోషంబున సంధి చేయుదురె వస్త్రం బూడ్చుచో ద్రౌపదీ
కాంతన్ చూచిన నాడు చేసిన ప్రతిజ్ఞల్ దీర్ప భీముండు నీ
పొంతన్నీ సహజన్ము రొమ్ము రుధిరమ్ముం ద్రావు నాడైన ని
శ్చింతన్ దద్గదయున్ ద్వదూరు యుగమున్ ఛేదించునాడేనియున్

శా. జెండాపై గపిరాజు ముందు సితవాజిశ్రేణియుం గూర్చినే
దండంబున్గొని తోలుస్యందనము మీదన్ నారి సారించుచున్
గాండీవమ్ము ధరించి ఫల్గునుడు మూకన్ జెండుచున్నప్పుడా
క్కండున్ నీ మొఱలాలకింపడుకురుక్ష్మానాథ! సంధింపగన్

పాండవోద్యోగ విజయం - శ్రీ తిరుపతి వేంకట కవులు

శ్లో॥ యదాయదా ద్రోణవికర్ణ కర్ణైః
సంక్షిప్త మాత్రేఖలు భీష్మ శల్యౌ
కృపశ్చయోధాః పతితారణాం గణే
తదాతదాదాస్యసి సర్వమే దినీం

తా. ఎప్పుడైతే, ద్రోణ, వికర్ణ, కర్ణులతో భీష్ముడు, శల్యుడు, కృపాచార్యుడు మొదలైన యోధులు యుద్ధభూమిలో అర్జునుని చేత సునాయాసముగా పడిపోదురో అపుడు పాండవులకు సమస్త భూమండలమునూ ఇవ్వగలవు అనిన.

దుర్యోధన ఉవాచ

శ్లో॥ **హిరణ్య వర్ణం పరిపూర్ణ గాత్రం**
మేఘోన్నతం మత్త గజేంద్రతుల్యం
ఆదిత్యపుత్రం బహు శత్రునాశం
పశ్యన్తు కర్ణం రథమారుహన్తం

తా. దుర్యోధనుడు పలుకుచున్నాడు బంగారు వర్ణం కల్గినటువంటిన్నీ పరిపూర్ణమైన శరీరం కల్గినటువంటిన్ని మేఘము వలె ఉన్నతమైనటు వంటిన్నీ మదించిన ఏనుగుతో సమానమైనటువంటిన్నీ సూర్య పుత్రుడైనటు వంటిన్నీ, శత్రు సైన్యమును నాశనము చేసేటటువంటి రథముతో చిత్రమైన గతులు కల్గినటువంటి రథము అధిరోహించిన కర్ణుని యొక్క పరాక్రమమును చూచెదవు గాక అనెను.

శ్రీ భగవానునువాచ

శ్లో॥ **ద్వావిమౌ పురుషౌ మూర్ఖౌ దుర్యోధన దశాననౌ**
గోగ్రహం వనభంగంచ దృష్ట్వా యుద్ధం పునఃపునః

తా. శ్రీకృష్ణుడు పలుకుచున్నాడు! ఉత్తర గోగ్రహణమున తలపాగలు కోయించు కొని పరాజయమును పొంది మరల యుద్ధమునకు బూనిన దుర్యోధనుడు, పూర్వము త్రేతాయుగమున ఆంజనేయుడు ఒక్కడు లంకకు వచ్చి అశోక వనమును ధ్వంసము చేసి రావణుని కుమారుడైన అక్షకుమారుని చంపి, లంకాదహనము చేసిననూ, రావణుడు యుద్ధమునకు సిద్ధమయినాడు. మీరు ఇద్దరునూ మూర్ఖులు అని కృష్ణుడు అనెను.

శ్రీ భగవానువాచ

శ్లో॥ **నరేచతుష్కం తురగేచ షోడశం**
గజేశతం పంచశతం రథేషు
క్రుద్ధోర్జునో ముంచతి బాణవర్షం
స్వాతీగతః శుక్ర ఇవాతి వృష్టిం

శ్రీకృష్ణుడు పలుకుచున్నాడు

దుర్యోధనా! శుక్రుడు స్వాతీగతుండై అతివృష్టి కురుయునట్లుగా కాల్బలం మీద నాలుగేసి బాణములను గుర్రముల మీద పదునారు బాణములను, యేనుగుల మీద నూరేసి బాణములను రథములపై ఐదువందల బాణములను వేసి కోపముతో గూడిన అర్జునుడు బాణ వర్షములను కురియింప గలడని చెప్పెను.

శ్లో॥ **ఏకధాదశధా చైవ, శతధాచ సహస్రధా**
రణే పార్థశరా వృష్టి ర్దానం బ్రహ్మ విదోయథా

తా. పార్థుని చేత వేయబడినటువంటి బాణ వర్షము ఒక్కొక్కటిగా గాని పదేసి గాని, వందేసి గాని, వెయ్యేసి గాని, యుద్ధమందు - బ్రహ్మవేత్తకు దానం చేసినటువంటి దాన ఫలితం అనంత ఫలమును ఇచ్చినట్లుగా అనంత రూపములతో మీపై పడును.

శ్లో॥ **కింకర్ణేన సహస్రేణ దుర్యోధన శతైరపి**
శర గర్జిత మేఘేన వృథాకర్ణేన గర్జితం

తా. వేయి మంది కర్ణుల చేత గాని వందలమంది (నూరులమంది) దుర్యోధనుల చేతగాని ఏమీ ప్రయోజనము అర్జునుని శరమనే మేఘ గర్జనతో కర్ణుని గర్జన వృథా అగును.

చం. అలుగుటయే యెఱుంగని మహామహితాత్ము డజాతశత్రుడే!
యలిగిన నాడు సాగరములన్నియు నేకముగాకపోవు క
ర్ణులు పది వేవురైన నని నొత్తురు చత్తురు రాజరాజనా
పలుకులు విశ్వసింపుము, విపన్నుల లోకుల గావు మెల్లరన్

పాండవోద్యోగ విజయం నాటకం నుండి శ్రీ తిరుపతి వేంకట కవులు

శ్రీకృష్ణ ఉవాచ

శ్లో॥ ఏకాకీ పాద చారేణ యదినా యాసికౌరవ
ధర్మశాస్త్ర ప్రవక్తారో మన్వాద్యామద్యపాయినః

శ్రీకృష్ణుడు పలుకుచున్నాడు.

సుయోధనా! నీ బలమ్మును నమ్మితివేని నీ యేనుగులు, గుఱ్ఱములు, రథమ్ములు లేక (నశించి) ఒంటరివై చిక్కి పాదచారివై పలాయనము (పరుగెత్తుట) చేయగలవాడవగుదువని చెప్పి మరియు అటుల గాని ఎడల ధర్మ శాస్త్రములు వ్రాసిన, మనువు, యాజ్ఞవల్క్యుడు మొదలగువారు మద్యపానము (కల్లు త్రావుట) చేసిన వారలగుదురు అని భావము.

ధృతరాష్ట్ర ఉవాచ

శ్లో॥ బ్రూహిసంజయ యద్వృత్తం యుద్ధేతేషాం మహాత్మనాం
పాండవానాం కురూణాంచ సంప్రవృత్తే మహాహవే

ధృతరాష్ట్రుడు పలుకుచున్నాడు.

సంజయా! గొప్ప పరాక్రమవంతులగు పాండవులకు - కౌరవులకు జరిగిన యుద్ధ విశేషములను, వ్యూహారచనమూ విధానమునూ చెప్పమని అడిగెను.

శ్లో॥ ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతాయుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ

తా. సంజయా! ధర్మక్షేత్రమగు కురుక్షేత్ర మందు యుద్ధము చేయ సమావేశమయిన నావారును, పాండవులును ఏమేమి చేసిరి. (అనగా యుద్ధమెట్లు సాగెను?)

శ్లో॥ **కేతత్ర ప్రముఖా యోధాః, కేచతత్ర మహారథాః**
మహా బలాశ్చ కేతత్ర కథంతే వినిపాతితాః

తా. సంజయా! యుద్ధమందు ప్రముఖులు అగు యోధులు ఎవరు. ఎవరు మహారథులు గొప్ప బలవంతులు· ఎవరు ఎట్లు ఎవరిచేత ఎవరు పరాజితులైరి. ఎవరిచేత ఎవరు పాతులైరి.

శ్లో॥ **భీష్మ ద్రోణౌ కథం భగ్నౌ కర్ణ శల్యౌకథం హతౌ**
కథం దుర్యోధనోరాజా భీమసేనేన పాతితః

తా. సంజయా! భీష్మ ద్రోణులు ఎట్లు పడిపోయిరి. కర్ణుడు, శల్యుడు ఎట్లు హతులైరి (చనిపోయిరి). రాజైన దుర్యోధనుడు భీమసేనుని చేత ఎట్లు పడగొట్టపడినాడు.

సంజయ ఉవాచ

శ్లో॥ **శ్రుణురాజన్ ప్రవక్ష్యామి యథావృత్తం మహాత్మనాం**
పాండవానాం బలే యోధాః సర్వే విష్ణు పరాక్రమాః

సంజయుడు చెప్పుచున్నాడు!

ధృతరాష్ట్ర మహారాజా! చెప్పుచున్నాను వినుము. మహాత్ముల యొక్క జరిగిన చరితము (యుద్ధము) ఏ ప్రకారముగా ఉన్నదో వినుము పాండవుల యొక్క బలమందు యోధులందరూ విష్ణు పరాక్రమము కలవారు మరియు

శ్లో॥ **యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః**
తత్రశ్రీ ర్విజయో భూతిర్ధ్రు వానీతిర్మతిర్మమ

తా. ఎక్కడైతే యోగేశ్వరుడైన కృష్ణుడు ఉంటాడో, యెక్కడైతే ధనుర్ధరుడైన పార్థుడు (అర్జునుడు) ఉంటాడో అక్కడ విజయము ఐశ్వర్యము నీతి ఉండునని నాయొక్క ధృఢమైన విశ్వాసము.

శ్లో॥ మేది నీ భార నిర్వారం పార్థ సారథి మచ్యుతం
ప్రణమామిహృషీకేశం విక్రమం చక్రపాణినం

సంజయుడు పలుకుచున్నాడు

ధృతరాష్ట్ర మహారాజా! గొప్పదైన భూభారమును పొగొట్టేటటువంటి, అర్జునునకు సారధ్యము చేయునటువంటి అచ్యుతునకు, హృషీకేశునకు విక్రమునకు, చక్రపాణికి నమస్కారము చేయుచున్నాను.

శ్లో॥ దుర్లభా విప్రగోష్ఠీ చ దుర్లభా భారతీ కథా
దుర్ల భా హరి భక్తి శ్చ గంగాస్నానంచ దుర్లభం

తా. బ్రాహ్మణులతో సద్గోష్ఠియు, భారత కథ హరిభక్తి, గంగాస్నానము దుర్లభమైనవి మహత్తు గలవి గొప్పవి సులభముగా దొరకవు కదా!

శ్లో॥ సద్భిశ్చ సహవాసేన జాహ్నవ్యాదర్శనేనచ
విష్ణోః స్మరణ మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే

తా. సజ్జనుల సహవాసం చేత గంగా దర్శనము చేతను విష్ణు స్మరణ మాత్రము చేత జీవుడు అన్ని పాపముల నుండి విముక్తుడగును.

(లేక) సజ్జనుల సహవాసము, గంగా దర్శనము, విష్ణుస్మరణముల చేతను (జీవుడు) మనుష్యుడు అన్ని పాపములచేత విడవబడు చున్నాడు.

శ్లో॥ అర్జున స్సాత్యకిశ్చైవ ధృష్టద్యుమ్నో ఘటోత్కచః
శిఖండిశ్చాభి మన్యుశ్చ వాయు పుత్రో మహాబలః

శ్లో॥ నకులః సహదేవశ్చ ధర్మపుత్రో యుధిష్ఠిరః
విరాట శ్చోత్తర శ్చైవ ద్రుపదశ్చ మహారథాః

శ్లో॥ కౌరవాణాంబలేయోధాః త్రయోదశ మహారథాః
పాండవానాం బలేయోధాః సర్వేవిష్ణు పరాక్రమాః

ధృతరాష్ట్ర మహారాజా!

పాండవసైన్యములో పదముగ్గురు మహారథులు కలరు. వారు 1. అర్జునుడు, 2. సాత్యకి (శ్రీకృష్ణుని సోదరుడు) 3. ధృష్టద్యుమ్నుడు (ద్రుపద మహారాజు కుమారుడు) 4. ఘటోత్కచుడు (భీమసేనుని కుమారుడు) 5. శిఖండి (ద్రుపద మహారాజు కుమారుడు), 6. అభిమన్యుడు (అర్జునుని కుమారుడు), 7. మహాబలుడైన భీమసేనుడు 8. నకులుడు, 9. సహదేవుడు 10. ధర్మరాజు, 11. విరాట మహారాజు 12. ఉత్తరుడు, 13. ద్రుపద మహారాజు.

పాండవుల యొక్క సైన్యములోని సైనికులు అందరూ విష్ణువుతో సమానమైన పరాక్రమం కల్గిన వారు.

కురువంశ శబ్దానికి వివరణ

కురువంశానికి చెందిన వారు అందరూ కౌరవులే. కౌరవులంటే ధృతరాష్ట్రుని కుమారులని ప్రతీతి గాని కౌరవులు అనగా కురువంశానికి చెందినవారని అర్థం ఇది వంశ నామము. కురు వంశానికి చెందిన వారు కావున పాండవులు కూడా కౌరవులుగా వచ్చును. పాండవులు అనగా - పాండురాజు కుమారులు

ధార్తరాష్ట్రులు అనగా ధృతరాష్ట్రుని కుమారులు.ఇది పితృశబ్దవాక్యం.

కౌరవులు అను పదము ధార్తరాష్ట్రులను, పాండవులను గూడ చెప్పవచ్చును.

సంజయ ఉవాచ

శ్లో॥ శకునిః సౌబలో భీష్మః కృతవర్మాజయద్రథః
భూరిశ్రవాశ్చ బాహ్లీకో భగదత్త స్తథైవచ

శ్లో॥ ఉలూకః సోమదత్తశ్చ శశిబిందు శ్చ పార్థివః
ద్రోణో ద్రౌణిః కృపః శల్యో వృషసేనో హలాయుధః

శ్లో॥ వైకర్తనో వికర్ణశ్చ కళింగస్తు తథైవచ
దుశ్శాసనో విచిత్రశ్చ రాజా దుర్యోధనస్తథా

శ్లో॥ ఏతేద్వావింశతిః ప్రోక్తా భారతేషు మహారథాః
కౌరవాః పాండవాశ్చైవ ఏతే యుద్ధ విశారదాః

సంజయుడు చెప్పుచున్నాడు.

ధృతరాష్ట్ర మహారాజా! ఇక (మన సైన్యంలో) కౌరవసైన్యంలో ఇరువది ఇద్దరు మహావీరులను చెప్పుచున్నాను.

1. సుబలుని కుమారుడైన శకుని
2. భీష్మాచార్యుడు
3 కృతవర్మ
4. జయద్రధుడు (సైంధవుడు)
5. భూరిశ్రవుడు
6. బాహ్లీకుడు
7. భగదత్తుడు
8. ఉలూకుడు
9. సోమదత్తుడు
10. శశిబిందుడు
11. ద్రోణాచార్యుడు
12. అశ్వత్థామ
13. కృపాచార్యుడు
14. శల్యుడు
15. వృషసేనుడు
16. హలాయుధుడు
17. వైకర్తనుడు (కర్ణుడు)
18. వికర్ణుడు (దుర్యోధనుని సోదరుడు)

19. కళింగుడు
20. దుశ్శాసనుడు
21. విచిత్రుడు
22. రాజైన దుర్యోధనుడు
వీరు ఇరువది ఇద్దరు.

భీష్మ ఉవాచ

శ్లో॥ అర్జునః సహపుత్రేణ ద్రోణః సహసుతేనచ
అహంభూరి శ్రవాశ్చైవ షడేతేతిరథాః స్మృతాః

భీష్ముడు చెప్పుచున్నాడు.

ఇరు సైన్యములయందు అతి రథ, మహారథ, సమరథ, అర్ధ రథులను గురించి, 1. అర్జునుడు, 2. అభిమన్యుడు, 3. ద్రోణాచార్యుడు, 4. అశ్వత్థామ 5. నేను (భీష్మాచార్యుడు), 6. భూరిశ్రవుడు
మేము ఆరుగురమూ అతిరథులుగా చెప్పబడినవారలము.

శ్లో॥ కృపశ్చ కృతవర్మాచ మద్రరాజో యుధిష్ఠిరః
విరాటో భీమసేనశ్చ షడే తేచ మహారథాః

కృపాచార్యుడు, కృతవర్మ, శల్యుడు, ధర్మరాజు, విరాటరాజు, భీమసేనుడు, ఈ ఆరుగురు మహారథులుగా చెప్పబడతారు.

శ్లో॥ సాత్య కిశ్చ శిఖండిశ్చ ధృష్టద్యుమ్నో విరాటజః
శకునీ రాజపుత్రశ్చ ఏతే సమరథా స్మృతాః

సాత్యకి, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుని పుత్రుడు ఉత్తరుడు, శకుని, రాజపుత్రుడు అగు దుర్యోధనుడు వీరు ఆరుగురు సమరథులుగా చెప్పబడుచున్నారు.

శ్లో॥ దుశ్శాసనశ్చ, కర్ణశ్చ, వృషసేనో పిసైంధవః
నకుల స్సహదేవశ్చ షడేతే ర్ధ రథాః స్మృతాః

తా. దుశ్శాసనుడు, కర్ణుడు, వృషసేనుడు, సైంధవుడు, నకులుడు, సహదేవుడు వీరు ఆరుగురు అర్ధరథులుగా చెప్పబడతారు.

భీష్మ ఉవాచ

శ్లో॥ అహమేకం త్రిభిర్ద్రోణః పంచభిః సూర్యనందనః
నిమేషం ద్రోణ పుత్రస్తు నిమేషార్ధం ధనం జయః॥

భీష్ముడు చెప్పుచున్నాడు.

తా. పదునెనిమిది అక్షౌహిణుల సైన్యంబును నేను ఒక్క రోజునందు సంహరింపగలను. ద్రోణాచార్యుడు 3 రోజులలోనూ కర్ణుడు 5 రోజులలోనూ సంహరించగలరు. అశ్వత్థామ ఒక్క నిమేషమ్ములో సంహరించగలడు. అర్జునుడు అర నిమిషములో సంహరించగలడని భీష్మాచార్యుడు చెప్పినాడు.

శ్లో॥ చతుర్వింశతి రేతేవైవీరా భారత సత్తమాః
నానా శస్త్ర ప్రహరణాః సర్వే యుద్ధ విశారదాః

తా. ఈ ప్రకారంగా భీష్ముడు 24 మంది వీరులను యుద్ధ విశారదులుగా కేటాయించి వివరించి చెప్పినాడు (ఉభయ సైన్యములలోని వారిని)

శ్లో॥ ఆదిపర్వ సభాపర్వ పర్వ చారణ్యాకంత థా
విరాట పర్వవిజ్ఞేయం చతుర్థంతదనంతరం

శ్లో॥ ఉద్యోగం పంచమం పర్వం భీష్మ పర్వ తతఃపరం
సప్తమంద్రోణ పర్వతు కర్ణపర్వ తథాష్టమం.

శ్లో॥ నవమం శల్య పర్వాఖ్యం గదా పర్వతతః పరం
సౌషుప్తికం తదాపర్వ గర్భ పాత నమేవచ

శ్లో॥ ఏకాదశంతు స్త్రీ పర్వ ప్రదానముదకస్యచ
శాంతి పర్వ తథా ప్రోక్తం అనుశాసనమేవచ

శ్లో॥ అశ్వమేధం తథాపర్వ ఆశ్రమం మౌసలంతథా
మహాప్రస్థాన పర్వాఖ్యం స్వర్గారోహణ మిత్యపి

శ్లో॥ శేషధర్మః తథాప్రోక్తో హరి వంశస్త్ర థైవచ
అష్టా దశానాం పర్వాణి భారతం మునిరబ్రవీత్

శ్లో॥ ఇత్యష్టాదశపర్వాణి సంఖ్యా ద్వైపాయనేనతు

పర్వములను వివరించుచున్నాడు.

1. ఆది పర్వం, 2. సభాపర్వం, 3. అరణ్యపర్వం, 4. విరాటపర్వం, 5. ఉద్యోగ పర్వం ఈ ఐదు పర్వములను ఆది పంచకమని అందురు.

6. భీష్మపర్వం, 7. ద్రోణ పర్వం 8. కర్ణ పర్వం, 9. శల్య పర్వం, 10. సౌప్తిక పర్వం ఈ ఐదు పర్వములను యుద్ధ పంచకం అని అందురు. ఈ ఐదు పర్వములలో యుద్ధ విశేషములు ఉండును.

11. స్త్రీ పర్వం, 12. శాంతి పర్వం, 13. అనుశాసనపర్వం, ఈ మూడు పర్వములను శాంతిత్రయం అందురు (శాంతి పర్వము నుండి చివరి 7 పర్వములను శాంతిసప్తకం అనియు అందురు)

14. అశ్వమేధ పర్వం, 15. ఆశ్రమవాసపర్వం, 16. మౌసల పర్వం, 17. మహాప్రస్థాన పర్వం, 18. స్వర్గారోహణ పర్వం. ఇవి ఐదు అశ్వమేధ పంచకమని అనబడును వీటిని 18 పర్వములుగా వ్యాసమహర్షి చెప్పెను.

శ్లో॥ భాతి సర్వేషు వేదేషు రతిః సర్వేషు జంతుషు
తరణం సర్వపాపానాం యస్మాత్ భారత ముచ్యతే

తా. సర్వవేదముల యందును సర్వ ప్రాణుల యందు ప్రీతి ఉండవలెనని చెప్పబడినది. సర్వ పాపముల యొక్క నాశము ఈ పై రెండును ఎందు చెప్పబడినవో అది యే భారతము.

శ్లో॥ భారతస్య సముద్రస్య మేరోర్నారాయణస్యచ
అప్రమేయాణి చత్వారి పుణ్యంతోయాగుహాగుణాః

తా. భారతము యొక్క సముద్రము యొక్క, మేరు పర్వతము యొక్క, నారాయణుని యొక్క, గుణములు ఈ నాల్గు తెలుసుకోవడానికి శక్యము కానటువంటివి.

భారతము పఠించడం వలన వచ్చే పుణ్యము సముద్రము యొక్క ఉదకము మేరు పర్వతము యొక్క గుహ, నారాయణుని యొక్క గుణములు, ఈ నాలుగు తెలుసుకోవడానికి శక్యము కానటువంటివి.

శ్లో॥ హేమన్తే ప్రథమే మాసే శుక్ల పక్షేత్ర యోదశీ
ప్రవృత్తం భారతం యుద్ధం నక్షత్రం యమదైవతం

తా. మహాభారత యుద్ధము మార్గశీర్ష శుక్ల (శుద్ధ) త్రయోదశినాడు భరణీ నక్షత్రంలో ప్రారంభమాయెను.

శ్లో॥ అష్టౌరథ సహస్రాణి నవదన్తి శతానిచ
రాజపుత్ర సహస్రైకం హత్వా భీష్మో నివర్తతే॥

భీష్ముడు ఒక్కొక్క రోజున 8 వేల రథములను 9 వందల ఏనుగులను 1000 మంది గొప్ప యోధులైన రాజులను చంపి నిష్క్రమించును.

పాఠాంతరం

భీష్ముడు ఒక్కొక్క రోజున 10వేల గుఱ్ఱములను 8వేల రథములను 9వేల ఏనుగులను 5గురు మూర్ధాభిషిక్తులైన రాజులను చంపి నిష్క్రమించును.

శ్లో॥ ఫల్గున్యాం నిహతో భీష్మః కృష్ణ పక్షేచ సప్తమీ (ఫల్గునేన హతో భీష్మః)
అష్టమ్యాం చైవ సౌభద్రః నవమ్యాంచ జయద్రథః

తా. మార్గశిర బహుళ సప్తమి రోజున ఫల్గుని నక్షత్రంలో అర్జునునిచే భీష్మ పితామహుడు ~~హతుడయ్యెను.~~ పడగొట్టబడెను.

అష్టమి నాడు అభిమన్యుడు ఆర్గురు యోధులచే మరణించెను. నవమి రోజున జయద్రధుడు (సైంధవుడు) అర్జునుని చేతిలో మరణించెను.

అభిమన్యుడంటే అర్థం

శ్లో॥ అభిశ్చమన్యుమాంశ్చైవ తతస్తమరిమర్దనం
అభిమన్యుమితి ప్రాహురార్జునింపురుషర్షభం

తా. అభి - అంటే భయము లేనివాడు
మన్యు - అంటే కోపం కలవాడు
నిర్భయంగా ఉండి శత్రువులపై క్రుద్ధుడై యుద్ధం చేయువాడు అని అర్థం

అభిమన్యుని మరణం

శ్లో॥ తతోద్రోణః కృపః కర్ణో ద్రౌణిః కౌసల్య ఏవచ
కృతవర్మాచ సౌభద్రం షడ్రథాః పర్యవారయన్

తా. అంతట ద్రోణాచార్యుడు, కృపాచార్యుడు కర్ణుడు అశ్వత్థామ, బృహద్రథుడు, కృతవర్మ ఈ ఆరుగురు రథికులునూ అభిమన్యుని చుట్టుముట్టిరి.

శ్లో॥ యతమానః పరంశక్త్యా బహుభిర్విరథీకృతం:
కంఠం రుద్ధః తతోవక్తుం దౌశ్శాసని గదేనసః
స చైవం పురుష వ్యాఘ్రు స్స్వర్గలోక మవాప్తవాన్

తా. అభిమన్యుడు గొప్ప శక్తితో యుద్ధము చేయుచుండగా వీరందరి చేతను విశేష ప్రయత్నంచే విరథుడు చేయబడెను. అంతట ధర్మరాజు గద్గద కంఠముతో ఇట్లు చెప్పును. దుశ్శాసన పుత్రుని గదా ప్రహారముచే చివరకు అభిమన్యుడు స్వర్గలోకమును పొందిన వాడాయెను.

శ్లో॥ యం యోగినః ప్రాణ వియోగ కాలే
యత్నేన చిత్తే వినివేశయంతి
సాక్షాత్ (సతం) పురస్తాత్ హరి మీక్షమాణః
ప్రాణాన్ త్యజత్యాప్త బలోహిభీష్మః

తా. యోగులు ఎవనిని ప్రాణవియోగకాలమందు (అవసానకాలమందు) ప్రయత్నము చేత చిత్తమునందు ఉంచుచున్నారో (తలచుచున్నారో) అటువంటి భగవానుడైన సాక్షాత్తు హరియైన శ్రీకృష్ణుని ఎదురుగా (వీక్షించుచూ) చూచుచూ గొప్ప బలవంతుడైన భీష్ముడు ప్రాణములను త్యజించెను (విడిచిపెట్టెను).

శ్లో॥ **దశమ్యాం భగదత్తశ్చ మహాయుద్ధేనిపాతితః**
ఏకాదశ్యామర్థ రాత్రే హతోవీరో ఘటోత్కచః

తా. దశమినాడు భగదత్తుడు పడిపోయెను. ఏకాదశినాడు అర్ధరాత్రి సమయమున కర్ణుని చేత మహావీరుడు భీమసేనుని కుమారుడైన ఘటోత్కచుడు మరణించెను.

శ్లో॥ **రాజపుత్ర సహస్రైకం గజానామయుతంతథా**
రథాస్త్రింశత్సహస్రాణి నృణాంలక్షాః చతుర్దశ
ధనుర్ధరో బలో॓ద్రోణో హత్వా చైవ నివర్తతే।

తా. వెయ్యి మంది రాజపుత్రులను పదివేల ఏనుగులను ముప్పదివేల రథములను పధ్నాలుగు లక్షలమంది సైనికులను చంపి ధనుర్ధరుడై మహాబలవంతుడైన (గురువు గారైన) ద్రోణాచార్యుడు ప్రతిరోజు యుద్ధము మానును.

ద్రోణాచార్యవధ

శ్లో॥ **వధాయనిర్మితో ధాత్రా ఖడ్గం హస్తం విసృజ్యచ**
ద్రోణస్యచ శిరశ్ఛిత్వా జగామచ యథాతథం

తా. ద్రోణాచార్య వధ కొరకై బ్రహ్మదేవునిచే సృష్టింపబడిన ఆ ధృష్టద్యుమ్నుడు ద్రోణుని శిరస్సును ఛేదించి ఆ ఖడ్గమునక్కడ పడవేచి వచ్చినవాడు వచ్చినట్లుగా వెళ్ళిపోయెను.

శ్లో॥ తత: ప్రభాతసమయే విరాట ద్రుపదౌహతౌ
ద్వాదశ్యాం చైవ మధ్యాహ్నె ద్రోణాచార్యో రణే హత:

ఉదయకాలమందు విరాట రాజు - ద్రుపద మహారాజు మరణించిరి. ద్వాదశినాడు మధ్యాహ్న కాలమున ద్రోణాచార్యుడు నిహతుడాయెను

శ్లో॥ ముఖాగ్రే చతురోవేదా: కరాగ్రే సశరంధను:
ఉభయో: ద్రోణ సామర్థ్యం శాపాదపిశరాదపి

ఏ ద్రోణాచార్యుని జిహ్వాగ్రమందు నాలుగు వేదములూ కలవో కరాగ్రమున శరముతో గుడి ధనుస్సు కలదో శాపము చేతను, బాణము చేతనూ సమర్థుడగు ఆ ద్రోణాచార్యుడు అస్తమించెను.

శ్లో॥ త్రయోదశ్యాంతు మధ్యాహ్నె వృషసేనో నిపాతిత:
చతుర్దశ్యాంతు పూర్వాహ్నె రణే దుశ్శాసనోహత:

తా. త్రయోదశినాడు మధ్యాహ్న సమయమునందు వృషసేనుడు మరణించెను. చతుర్దశినాడు పూర్వాహ్ణమందు (ఉదయం) దుశ్శాసనుడు భీమసేనుని చేతిలో మరణించెను.

సభలో భీముని ప్రతిజ్ఞ

కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులనేకుల్ చూచుచుండన్ మదో
ద్ధురుడై ద్రౌపతినిట్లు చేసిన ఖలున్ దుశ్శాసనున్ లోక భీ
కర లీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైల రక్తౌఘని
ర్ఝరముర్వీపతి చూచుచుండనని నాస్వాదింతును గ్రాకృతిన్

శ్లో॥ తస్మిన్నేవ మహాయుద్ధే వర్తమానే చతుర్దశీ
ధనంజయేన మధ్యాహ్నె కర్ణో వైకర్తనోహత:
(చతుర్దశ్యాంతు మధ్యాహ్నె) ....

తా. ఆ మహాయుద్ధములో చతుర్దశినాడు మధ్యాహ్నమందు ధనంజయునిచే (అర్జునుడు) మహావీరుడైన (కురుక్షేత్ర యుద్ధమునకు ప్రధాన పాత్రధారి అయిన) సూర్యుని పుత్రుడైన కర్ణుడు హతుడయ్యెను.

శ్లో॥ **హతో వైకర్తనః కర్ణః ఆదిత్యస్యావలంబనే**

శ్లో॥ **పార్థోఽ పరాహ్ణే శిరఉచ్చకర్త!**
వైకర్తన స్యాంబర భాస్కరాభం
దేహాచ్చ కర్ణస్య నిపాతితస్య।
తేజస్సూర్యంఖం విధిత్వా వివేశ॥

తా. అర్జునుడు సూర్య పుత్రుడగు కర్ణుని సూర్యునితో సమానమగు శిరస్సును మధ్యాహ్న కాలమున దేహమునుండి తెగగొట్టెను. ఈ విధముగా పడిపోయిన కర్ణుని తేజస్సు సూర్యునిలో ప్రవేశించెను.

శ్లో॥ **తతశ్శంఖాన్ పాండవా దధ్మురుచ్చై**
ర్దృష్ట్వా కర్ణం పాతితం ఫల్గునేన

తా. అంతట అర్జునునిచే పడగొట్టబడిన కర్ణుని చూచి పాండవులందరు బిగ్గరగా శంఖధ్వనులు చేసిరి.

శ్లో॥ **హతే కర్ణే కురవః ప్రాద్రవంత**
భయార్దితా గాఢ విద్ధాశ్చసంఖ్యే

తా. కర్ణుడు చనిపోగానే కౌరవులందరునూ గాఢముగా కొట్టబడి భయపీడితులై పరుగెత్తిరి.

శ్లో॥ **నిః శబ్ద తూర్యం హత యోధ వీర్యం**
నిః శబ్ద తూర్యం హత వీర్య శబ్దం

ప్రశాంత దర్పం ధృతరాష్ట్ర సైన్యం
న శోభతే సూర్య సుతేన హీనం
బృందం గ్రహాణామివ చంద్రహీనం

తా. మహావీరుడైన, యోధుడైన, కర్ణుడు మరణించగానే పోయిన వీరులు గలదై యుద్ధ ప్రదేశమంతయూ, నిశ్శబ్దమాయెను. బాణ శబ్దములు ఆగిపోయినవి. తూర్య ధ్వనులు ఆగిపోయినవి. ధృతరాష్ట్రుని (దుర్యోధనుని) సైన్యం ప్రశాంతమయినది. సూర్యపుత్రుడైన కర్ణుడు లేని సైన్యం నక్షత్రములు మాత్రం కలిగిన చంద్రుడు లేని ఆకాశము వలె అయినది.
మహారధి కర్ణుడు లేని ధృతరాష్ట్ర సైన్యం పోయిన బలం గలదై దైన్యం పొందినదై దీనావస్థ కల్గినదై భేరీ మృదంగాది వాద్యపు ఘోషలు లేనిదై వీరాలాపములు లేనిదై హర్షము (సంతోషము) పోయినదై శోభలేనిదై కాంతి లేనిదై (కాన్తి హీనమైనదై) అయినది.

శ్లో॥ **వ్యూఢోరస్కం విమల వసనం (విపులనయనం) తప్త హేమావభాసం**
పుత్రందృష్ట్వా భువన తిలకం పార్థ బాణావసిక్తం (పార్థ బాణాభిషిక్తం)
పాంసుగ్రస్తం మలినవసనం పుత్ర మన్వీక్ష్యతంచ (మన్వీక్షమాణః)
మందంమందంమ్రుదిత వదనం మేదినీ మందరాశిః (మందరశ్మిః)

తా. విశాలమైన వక్షస్థలం కల్గినటువంటి విశాలమైన నేత్రము కల్గినటువంటి కాల్చిన బంగారం వలె ప్రకాశించేటటువంటి పార్థుని బాణముల చేతను అభిషిక్తుడయినటువంటి (అర్జునుని బాణములచే అభిషేకం చేయబడినటువంటి మలినమైన వస్త్రం కల్గినటువంటి భూమిపై పడినటువంటి పుత్రుని సూర్యుడు చూచిన వాడగుచూ బాధచేతను మందగించిన కాంతి కలవాడగుచూ ముకుళించబడిన వదనం కలవాడగుచూ భూమి నుండి అస్తమించెను.

శ్రీ భగవానువాచ

శ్లో॥ **త్వయామయాచ కుంత్యాచధరణ్యా వాసవేనచ**
జామ దగ్న్యేన రామేణ షడ్భిః కర్ణో నిపాతితః

తా. నీ చేతను, నా చేతను కుంతి చేతను భూదేవి శాపం చేతను, దేవేంద్రుని చేతను పరశురాముని చేతను ఈ ఆర్గురి చేతను కర్ణుడు చంపబడెను.

శ్రీ కృష్ణుడు చెప్పుచున్నాడు.

కం ధర - నీ చే నా చేతను
వరమడిగిన కుంతి చేత వాసవు చేతన్
ధరచే భార్గవు చేతను
అరయంగా కర్ణుడీల్గె నార్వుర చేతన్

కం. **హరుచేతను నరుచేతను**
వరమడిగిన కుంతి చేత వాసవు చేతన్
ధర చేత శల్యుచేతను
నరయంగా కర్ణుడీల్గె నార్వుర చేతన్

(చాటువులు అను గ్రంథం నుండి)

అర్జునా, కర్ణుని మరణమునకు నీవు ఒక్కడివే కారణము కాదు. ఆరుగురి వలన కర్ణుడు మరణించినాడు.

శ్లో॥ **ముఖం కమల పత్రాక్షం యథాశ్రవణ వర్జితం**
తథా తత్కౌరవం సైన్యం కర్ణ హీనంన శోభతే

తా. కమలముల వంటి కన్నులు కలిగియుండిననూ చెవులు లేనటువంటి ముఖము ఏ ప్రకారంగా శోభించదో కర్ణుడు లేని కౌరవసైన్యం ఆ ప్రకారంగా శోభించుట లేదు.

శకుని వధ

శ్లో॥ **తతస్తుక్రుద్ధస్సు బలస్య పుత్రో**
మాద్రీ సుతం సహదేవం జఘాన
సతచ్ఛిరో వేగవతా శరేణ
ప్రాపాతయ ద్భూమిత లే సుకుండలం

తా. అంతట క్రుద్ధుడగుశకుని సహదేవుని తీవ్రముగా కొట్టెను సహదేవుడు వేగముకల వాడియగు (తీవ్రమగు) బాణముచే కుండలములతో కూడిన శకుని శిరస్సును ఖండించెను.

శ్లో॥ **అమాయాం ధర్మ పుత్రేణ శల్యో మద్రాధిపోహత:**
ఉలూక: శకునిశ్చైవ యమాభ్యాం విని పాతితా

శ్లో॥ **శకుని: లోకరాజస్తు సహదేవేన పాతిత:**
అమాయాంతు హతశ్శల్యో మద్రరాజో బలోద్ధత:

తా. అమావాస్యనాడు మద్రదేశాధిపతి 4వ సైన్యాధిపతి మహాబలవంతుడు అగు శల్యుడు (మాద్రి సోదరుడు) ధర్మరాజు చేత హతుడయ్యెను. దుర్యోధనాదులకు మేనమామ శకుని (పాచికలు ఆడి దుర్యోధనునికి దురాలోచనలు చెప్పి యుద్ధ కారకుడు అయిన గాంధారిదేవి సోదరుడు దుష్ట చతుష్టయంలో ఒకడు అయిన) శకుని, కుమారుడగు ఉలూకుడు సహదేవుని చేత మరణించిరి.

శ్లో॥ **అమాయా మర్ధ రాత్రేతు రాజా దుర్యోధనో హత:**
భీమసేన స్యగదయా తాడి తో విని పాతిత:

శ్లో॥ **అమాయా మూర్ధ్వ భాగేతు రాజా దుర్యోధనస్తథా**
గదయాతాడితశ్శక్త్యా భీమసేనేన పాతిత:

తా. అమావాస్యనాడు - దివ సద్వితీయ భాగమున (మధ్యాహ్న సమయము నందు) భీమసేనుని యొక్క గద చేతను కొట్టబడిన రాజరాజగు దుర్యోధనుడు గదా ఘాతముచే తొడలు విరిగి పడిపోయెను. (భీముడు ద్రౌపదీ దేవి వస్త్రాపహరణ సమయంలో సభలో చేసిన ప్రతిజ్ఞ)

భీముని ప్రతిజ్ఞ

ధారుణి రాజ్య సంపద మదంబున కోమలికృష్ణ చూచి రం
భోరునిజోరు దేశమున నుండగ బిల్చిన యద్దురాత్ము దు

ర్వార మదీయ బాహు పరివర్తిత చండగదాభి ఘాత భ
గ్నోరుత రోరుచేయుదు సుయోధను నుగ్రరణాంతరమ్ముననా.

శ్లో॥ అభవత్తాదృశం యుద్ధం క్షత్రియాణాం యశస్వినాం
అన్యధా భాషితం యుద్ధం కర్మణాకృత మన్యధా

శ్లో॥ అన్యధా భాషితం యత్తు ఛద్మనాకృతమన్యధా

తా. కీర్తివంతులైన క్షత్రియులయొక్క ఈ కురుక్షేత్ర యుద్ధము మాట్లాడినది వేరుగా, వ్యాజములతో చేయబడినది వేరుగా జరిగినది, చెప్పినది, చేసినది ఒకటిగా జరుగలేదని భావము.

శ్లో॥ అమాయా మేవ యామిన్యాం ద్రౌణినా నిహతాస్తదా
ధృష్టద్యుమ్నః శిఖండీ చ ద్రౌపద్యాః పంచ జాత్మజాః

తా. అమావాస్యనాడు అర్ధరాత్రి సమయమున ద్రోణాచార్య పుత్రుడు అశ్వద్ధామ దుర్యోధనునిచే ప్రేరేపింపబడిన వాడైన అశ్వత్థామచే ధృష్టద్యుమ్నుడు, శిఖండీ ద్రౌపదీ తనయులగు ఉపపాండవులు ఐదుగురును దారుణంగా చంపబడిరి.
(అశ్వత్థామచే వీరు నిద్రిస్తున్న సమయంలో దారుణంగా చంపబడిరి)

శ్లో॥ అష్టౌ రథ సహస్రాణి నవదంతి శతానిచ
రాజపుత్ర సహస్రంచ అశ్వత్థామానివర్తతే

తా. అశ్వత్థామ ప్రతిరోజు యుద్ధమున 8 వేల రథములను 9 వందల ఏనుగులను 1000 మంది రాజ పుత్రులను చంపి నిష్క్రమించును.

శ్లో॥ ఏవం అష్టౌ దశ హతాః అక్షౌహిణ్యో దినక్రమాత్

తా. ఈ ప్రకారంగా 18 అక్షోహిణుల సైన్యము హతులైరి (చంపబడిరి)

శ్లో॥ దినాని దశభీష్మేణ భారద్వా జేన పంచచ
దినద్వయంచ కర్ణేన శల్యే నార్థ దినంతథా

తా. పదిదినములైదు ప్రొద్దులు
పదపడి రెణ్ణాళ్ళు ఒక్క పగలును రేయిన్
పదపడి యుద్ధము చేసిరి
నదిసు త గురు కర్ణశల్య నాగపురీశుల్.

(నదిసుత - అనగా భీష్ముడు - గురు - ద్రోణుడు - కర్ణ - శల్య. నాగ పురీశుడు - అనగా హస్తినాపురీశ్వరుడు, నాగ అనగా ఇచ్చుట ఏనుగ అని అర్థం దుర్యోధనుడు)

శ్లో॥ దినార్థంతు గదాయుద్ధం ఏత ద్భా రతముచ్యతే
ఏవం అష్టాదశ హతాః అక్షౌహిణ్యోదిన క్రమాత్

ఎవరు ఎన్ని రోజులుయుద్ధం చేసిరి

తా. భీష్ముని చేత పదిరోజులు ద్రోణుని చేత ఐదురోజులు కర్ణుని చేత రెండు రోజులు శల్యుని చేత 1/2 రోజు సేనాధిపత్యము వహించి యుద్ధం చేయబడెను. దుర్యోధనుని చేత 1/2 రోజు గదా యుద్ధం చేయబడెను. ఈ ప్రకారంగా 18 అక్షౌహిణుల సైన్యం దినదినముగా చంపబడిరి.

శ్లో॥ ధర్మ క్షేత్రే క్షయక్షేత్రే కురుక్షేత్రే మహాత్మనా
పార్థేనా రోహయన్ స్వర్గం రాజపుత్రాయశస్వినః

శ్లో॥ సర్వశత్రు క్షయకరే కురుక్షేత్రే మహాత్మనా
పార్థే నారోపితాః స్వర్గం రాజపుత్రా యశస్వినః

తా. కీర్తివంతులైన - రాజపుత్రులు కలిగిన మహోత్తమమైన కురుక్షేత్ర మందు సర్వ శత్రువులు పార్థుని చేత స్వర్గమునకు పంపబడిరి

శ్లో॥ సర్వ శత్రు క్షయం క్షేత్రం కురుక్షేత్రం మహోత్తమం

తా. శత్రువులందరనూ క్షయం చేసేటటువంటి మహోన్నతమయినంటిది ఈ కురుక్షేత్రం.

శ్లో॥ **నవనాగ సహస్రేషు నాగే నాగే శతం రథాః**
రథేరథే శతం చాశ్వా అశ్వేఅశ్వే శతం నరాః

9 వేల ఏనుగులును ఏనుగుకు నూరేసి రథములును రథమునకు నూరేసి గుఱ్ఱములును గుఱ్ఱమునకు నూర్గురు కాలరులు (కాలిభటులు) ఇది ధర్మరాజు యొక్క మూల బలము.

శ్లో॥ **రణయజ్ఞే మహీయజ్ఞే దీక్షితోయం యుధిష్ఠిరః**
వేదింకృత్వా కురుక్షేత్రం యూపంకృత్వా జనార్దనం

శ్లో॥ **రణసంజ్ఞేన యజ్ఞేన దీక్షితోయం యుధిష్ఠిరః**

తా. రణము అనే పేరు కల్గినది ఈ కురుక్షేత్ర మహాసంగ్రామం. ఒక మహా యజ్ఞము. ఈ యజ్ఞమును ధర్మరాజు యజమానిగా ఉండి చేసినాడు. ఈ యజ్ఞమునకు వేది(క) కురుక్షేత్రమనే భూమి ఈ యజ్ఞమునకు అధ్వర్యుడు మరియు యూపస్తంభముగా జనార్దనుని (శ్రీకృష్ణుడు) చేసి, ధర్మరాజు రణయజ్ఞ దీక్షితుడైనాడు.

యజ్ఞమునకు యూపస్తంభము చాలా ప్రధానమయినది. ఈ రణ యజ్ఞములో శ్రీకృష్ణుడు యూపస్తంభముగా చెప్పబడినాడు. (యూపం వినాయాజన మప్రశస్తం అనగా యూపస్తంభము లేనిదే యజ్ఞము ప్రశస్తం కాదు అని అర్థం)

శ్రీకృష్ణునితో కర్ణుడు

మ. **అరయన్ నేరని వాడగాను విను కృష్ణా యుద్ధయజ్ఞమ్మొగిన్**
జరుగున్; దానికి హోత యర్జునుడు స్రుక్సంపత్తి గాండీవమీ
కురురాడ్వైన్యమదంబె యాజ్యమగుఁ దక్కుంగల్గు సర్వంబునే
ర్పరివీవే ఘటి యింతు వేత్తవునన ధ్వర్యుండవుంగావునన్

తిరుపతి వేంకట కవులు - పాండవోద్యోగ విజయం

శ్లో॥ **హోతారమర్జునం కృత్వా యజమానో యుధిష్ఠిరః**
పాంచాలీం అరణింకృత్వా వహ్నిం కృత్వా వృకోదరం

ఈ రణయజ్ఞమునకు హోతగా అర్జునుడు యజమానిగా ధర్మరాజు పాంచాలి (ద్రౌపది) అరణియు భీముడు అగ్నిహోత్రము.

విశ్లేషణ - యజ్ఞములో అగ్ని హోత్రమును "అరణి" అను కర్ర (చక్క) నుండి మంధన చేసి అగ్నిని పుట్టింతురు. అరణి కర్ర శమీ (జమ్మిచెట్టులోంచి పుట్టిన అశ్వత్థ (రావి) చెట్టు కర్ర శమీగర్భం అందురు. (శమీ గర్భాదగ్నిం మంథతి). దాని నుండి అగ్ని హోత్రము పుట్టించి అందు యజ్ఞహోమములు చేయుదురు. ద్రౌపదీ దేవిని అరణిగా చెప్పినారు. ఆవిడ అగ్నిహోత్రము లోంచి పుట్టినది. ఆ ద్రౌపది అగ్ని ఉద్భవించు అరణి వంటిదని భావము.

శ్లో॥ **ఆజ్యం కృత్వాఽర్కతనయం జయద్రధ ముఖాన్నృపాన్,**
దుర్యోధనం పశుంకృత్వా భీష్మద్రోణౌ మహాహవిః

తా. సూర్య తనయుడైన కర్ణుడు ఆజ్యము (నేయి) గాను జయద్రధుడు (సైంధవుడు) మొ॥ రాజులు దుర్యోధనుడు యజ్ఞ పశువుగాను భీష్మద్రోణులు మహాహవిస్సుగాను.

శ్లో॥ **పాంచాలిం అరణింకృత్వా మంధానం నకులంతభా**
సూత్రంచ సహదేవంచ వహ్నిం కృత్వావృకోదరం

తా. పాంచాలిని అరణినిగా చేసి, మంధానముగా (అరణిలో శంకు పెట్టి త్రిప్పేది) నకులుని త్రాడుగా సహదేవుని చేసి అగ్నిహోత్రునిగా భీముని చేసి.

శ్లో॥ **సోమం దుశ్శాసనం చైవ ప్రవర్గ్యం చ జయద్రధం (అయాచిత)**
అయాజ్ఞిక మిదం ద్రవ్యం భయమోహావి వర్జితం
గాండీవేనస్రువేణైవ హూయమానేషు రాజసు

తా. దుశ్శాసనుడు సోమరసంగానూ జయద్రధుడు (సైంధవుడు) ప్రవర్గ్యగాను

తా. అయాచితమైన (యాచించబడని) ఈ ద్రవ్యము గొప్పదైన భయమును మోహమును పోగొట్టేటటువంటి (పాపము లేనటువంటి) ఈ యాగము అర్జునుని గాండీవమనే స్రువముతో రాజసమూహమును హోమద్రవ్యముగా హోమము చేసినటువంటిది.

శ్లో॥ **అయజ్ఞియ మిదం ద్రవ్యం అహమేకో వివర్జితః**

తా. యజ్ఞ ద్రవ్యమును కానందున నేను (సంజయుడు) విడువబడినాను. గాండీవంబును - బాణములనెడు స్రుక్స్రువములతో రాజసమూహముల నెడు హవ్య ద్రవ్యముల హోమము చేయించెను. శ్రీ కృష్ణుడు అర్జునుని చేత?

విశ్లేషణ

యజ్ఞములో అగ్నిని మథించి ఆ అగ్నిలో ద్రవ్యములను హోమము చేయుదురు.

హోమ ద్రవ్యములు:

1. ఆజ్యం - నేయి
2. పురోడాశం - పిండితో తయారు చేయునది.
3. హవిస్సు - బియ్యముతో
4. సోమం - సోమరసం తీగెతో
5. వప - పశువు కడుపులో ఉండునది.
6. ప్రవర్గ్య - మేకపాలతో
7. ఉపసత్తు - ఆజ్యాదులతో
8. పశ్వంగములు - హవిర్భాగములు)

యజ్ఞములో 18 మంది ఋత్విక్కులు ఉందురు. వారు 18 ఆర్త్విజ్యములు చేయుదురు.

శ్లో॥ **మాతాపితృ సహస్రాణి పుత్ర దారశతానిచ**
సంసారేష్వను భూతాని యాన్తి యాస్యన్తి చాపరే

తా. వేలాదిమంది తల్లిదండ్రులుగా పుట్టి వందలాది మందిని భార్యాపుత్రులుగా పొంది ఈ సంసారమందు సుఖ దుఃఖములను జీవులు అనుభవించు చున్నారు. ఇంకనూ అనుభవించగలరు.

శ్లో॥ **హర్ష స్థాన సహస్రాణి భయస్థాన శతానిచ**
దివసే దివసే మూఢ మావిశంతి న పండితం

తా. ప్రతిరోజు వేయి స్థానములందు సంతోషమును పొందుచు వందల స్థానము లందు భయమును పొందుచు మూఢుడై ప్రవర్తించు చుండును.

శ్లో॥ **ఊర్ధ్వ బాహుర్విరౌమ్యేష నచకశ్చిచ్ఛృణోతిమే**
ధర్మాదర్థశ్చ కామశ్చ సకిమర్థం నసేవ్యతే౹

తా. నేను రెండు చేతులూ ఎత్తి అరచుచున్నాను కాని నా మాటను ఎవడునూ వినుట లేదు. అంటూ వ్యాసుల వారు మహాభారతంలో అంటారు. ధర్మము వలననే అర్థము, కామము లభిస్తాయి. ఎందుకయ్యా మీరు ధర్మాన్ని సేవించరు అని

శ్లో॥ **నజాతు కామాన్న భయాన్న లోభా**
ద్ధర్మం త్యజేజ్జీవిత స్యాపి హేతోః
నిత్యోధర్మః సుఖ దుఃఖే త్వనిత్యే
జీవో నిత్యో హేతురస్యత్వనిత్యః

తా. ఎట్టి సమయమందైనా కామము వలన గాని భయమువలన గాని, లోభము చేతగాని చివరకు జీవితము కొరకు గాని ధర్మమును విడువరాదు. ధర్మము నిత్యమయినది. సుఖదుఃఖములు అనిత్యములు జీవుడు నిత్యుడు అందులకు హేతువు అనిత్యము. కావున నిత్యమగు ధర్మము నాచరించుటలో ఏమరుట తగదని భావము.
(అనగా ఏమరుపాటు (అశ్రద్ధ) తగదని భావము.

ఫలశ్రుతి

శ్లో॥ ఇమాం భారత సావిత్రీం ప్రాతరుత్థాయ యఃపఠేత్
సప్త జన్మకృతైః పాపైః సముక్తః సుఖమేధతే

శ్లో॥ సభారత ఫలం ప్రాప్య పరంబ్రహ్మా ధిగచ్ఛతి

తా. ఈ భారతసావిత్రిని ఎవడైతే ప్రాతఃకాలమున పఠిస్తాడో అతడు 7 జన్మలలో చేసిన పాపము నుండి విడువబడి సుఖమును పొందుచున్నాడు. అట్టివాడు భారత పారాయణము వలన గలుగు ఫలమును పొంది చివరకు పరబ్రహ్మను పొందగలడు.

శ్లో॥ దివావాయది వారాత్రౌ వనేషు విషయేషుచ
నభయం విద్యతేకించిత్ కార్య సిద్ధిర్భవిష్యతి (కార్య సిద్ధించ గచ్ఛతి)

తా. భారత సావిత్రిని పఠించువాడు పగలుగాని రాత్రిగాని వనమందుగాని విషమకాల దేశములందు గాని భయము కొంచమైనను లేని వాడై కార్య సిద్ధిని పొందును.

శ్లో॥ యత్ఫలంగో సహస్రస్య స్వర్ణేనాలంకృతస్యచ
దత్తస్య విధినా పాత్రే తత్ఫలం లభతేనరః

తా. వేయి గోవులను బంగారముతో అలంకరించి పాత్రునకు దానము చేసిన ఏమి ఫలము వచ్చునో ఆ ఫలమును ఈ భారత సావిత్రిని పఠించిన వాడు పొందుచున్నాడు.

శ్లో॥ అహోరాత్రకృతం పాపం శ్రవణాదేవనశ్యతి
సంవత్సర కృతం పాపం పఠనాదేవ నశ్యతి

తా. అహో రాత్రములలో చేసిన పాపము వినుట వలన సంవత్సరంలో చేసిన పాపము పఠించుట వలన నశించుచున్నది.

శ్లో॥ పఠతాం శృణ్వతాం చైవ విష్ణోర్మాహాత్మ్యముత్తముం
దుస్వప్న నాశనం తేషాం సుస్వప్నంచ భవిష్యతి

తా. పఠించుట చేతను, వినుట చేతను, ఉత్తమమైన విష్ణుమూర్తి యొక్క మాహాత్మ్యమును పఠించువారు - వినువారు గూడ దుస్స్వప్నములు గాని వాని ఫలములు గాని లేక సుస్వప్నమును వాని ఫలమును పొందగలడు.

శ్లో॥ భారతం పంచమం వేదం యః పఠేత్ శృణు యాదపి।
విముక్తః సర్వ పాపేభ్యో విష్ణు సాయుజ్య మాప్ను యాత్

తా. 5వ వేదమైన భారతము ఎవడైతే పఠిస్తాడో వింటాడో వాడు సర్వ పాపముల నుండి (విడవబడి) విముక్తుడయి చివరకు విష్ణుసాయుజ్యమును పొందును.

శ్లో॥ భారతం పాద మాత్రేణ శృణ్వ న్పాపైః ప్రముచ్యతే।
శృణురాజన్ యథా వృత్తం తథావక్ష్యామి తేకథాం

తా. భారతం పాదమాత్రము వినుట చేతను పాపముల నుండి విడుబడుచు న్నాడు. రాజా వినుము! ఏ ప్రకారముగా జరిగినదో ఆ ప్రకారముగా నీకు కథను చెప్పుచున్నాను.

శ్లో॥ సాకథా భారతీ పుణ్యా ద్రౌపదీసా పతి వ్రతా
పాండవానాం స్నుషాధన్యా ప్రసీద పురుషోత్తమ

తా. ఆ భారత కథ పుణ్యమయినది. పాండవుల ఇంటి కోడలు ఆ ద్రౌపది పతివ్రత పవిత్రమయినది. ధన్యురాలు ఓ పురుషోత్తమా! అనుగ్రహింపుము.

ఫలశ్రుతి

పాండవులను స్మరించుటవలన ఫలం

శ్లో॥ ధర్మోవివర్ధతి యుధిష్ఠిర కీర్తనేన
పాపం ప్రణశ్యతి వృకోదర కీర్తనేన

శత్రుర్వినశ్యతి ధనంజయ కీర్తనేన
మాద్రీ సుతౌకథ యతః నభవన్తి రోగాః

తా. ధర్మరాజును కీర్తించిన యడల ధర్మము వృద్ధిపొందును. భీముని స్మరించుట చేతను పాపము నశించును. అర్జునుని స్మరించుట వలన శత్రువులు నశింతురు. మాద్రీసుతులైన నకుల-సహదేవులను స్మరించుట చేత రోగములు నశించును (రోగములు రావు)

శ్లో॥ **ద్వైపాయనోష్ఠ పుట నిస్రుత మ ప్రమేయం**
పుణ్యం పవిత్ర మధ పాప హరం శివంచ
యో భారతం సమధి గచ్ఛతి వ్యాప్యమానం
కింత స్య పుష్కర జలైఃఅభిషేచనేన

తా. ద్వైపాయనుడు (వ్యాసుడు) ఓ ష్ఠ పుటముల నుండి వెలువడిన అప్రమేయ గొప్పదైన పుణ్యమైన పవిత్రమైన (పాపం పోగొట్టేటటువంటి) మంగళకరమైన విస్తృతమైన భారతమును తెలిసికొనినవాడు పుష్కర ప్రభృతులగు స్నానముల చేతను పొందదగిన ప్రయోజనము ఏమి గలదు. అనగా అట్టివానిచే గలుగు ఫలములన్నియు భారత పఠనము శ్రవణము వలన కలుగునని భావము.

శ్లో॥ **యోగోశతం కనక శృంగమయందదాతి**
విప్రాయ వేద విదుషేచ బహుశ్రుతాయ
పుణ్యాంచ భారత కథాం పఠతిశృణోతి
తుల్యం ఫలం భవతి తస్య చ తస్యచైవ

తా. వేద వేదాంగములను అభ్యసించి యజ్ఞయాగాది క్రతువులను ఆచరించి షట్కర్మ నిరతుడైన బ్రాహ్మణునకు బంగారు కొమ్ములు గల నూరు గోవులను ఎవడైతే దానము చేస్తాడో (ఇస్తాడో) అతనికి వచ్చిన పుణ్యము ఎవడు భారత కథను చదువుతాడో (పఠిస్తాడో) వింటాడో (శ్రవణం చేస్తాడో) వానికి దానితో సమానమైన పుణ్యము లభించును.

సంక్షేప భారతము

శ్లో॥ ఆదౌ పాండవ ధార్త రాష్ట్ర జననం లాక్షా గృహేదాహనం
ద్యూతం శ్రీహరణం వనే విహరణం మత్స్యాలయే వర్తనం
లీలా గోగ్రహణం రణే విహరణం సంధి క్రియాజృంభణం
పశ్చాద్భీష్మ సుయోధనాది నిధనంచై తన్మహా భారతం

తా. మొదట పాండవ ధార్త్ర రాష్ట్రజననం. పాండవులను లక్క ఇంటిలో దహనం చేయుట పాండవులను మాయాద్యూతములో ఓడించుట పాండవులు అరణ్య, అజ్ఞాత వాసములు చేయుట ఉత్తర గోగ్రహణంలో మహా యోధుల పరాజయము. శ్రీకృష్ణ రాయబారము సంధి ప్రయత్నములు విఫలమగుట. అనంతరము మహాయోధులైన భీష్మ, ద్రోణ, కృపా శ్వత్థామ కర్ణుల పరాజయము (మరణము) మొదలగు ముఖ్య ఘట్టములతో కూడినది. ఈ మహాభారతము.

శ్రీకృష్ణార్పణమస్తు శుభమ్

గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మచే వ్రాయబడి అనువదింపబడినది
3-11-2005 : ఇరగవరం

అక్షౌహిణి సంఖ్య అంటే

21,870 - రథములు (రథ)
21,870 - ఏనుగులు (గజ)
65,610 - గుర్రములు (తురగ)
1,09, 350 - కాలరులు (పదాతులు)

రథ, గజ, తురగ, పదాతి దళములు చతురంగ బలములు

ఇవి - చతురంగ బలములు అని అందురు

ఇవి 4 కలిపిన ఒక అక్షౌహిణీ సైన్యము అగును. ఇటువంటివి 7 అక్షౌహిణుల సైన్యం పాండవులది 11 అక్షౌహిణుల సైన్యం - కౌరవులది మొత్తం 18 అక్షౌహిణుల సైన్యం కురుక్షేత్ర మహాసంగ్రామంలో యుద్ధము చేసి వీరస్వర్గమును పొందినారు.

పంచపాండవులు - వారి భార్యలు వీరి పుత్రులు

1. ధర్మరాజు - దేవిక - యోధేయుడు దేవిక శైబ్యుని కుమార్తె
2. భీముడు - జలంధర - సర్వగుడు
3. అర్జునుడు - సుభద్ర - అభిమన్యుడు
4. నకులుడు - రేణుమతి - నిరమిత్రుడు
5. సహదేవుడు - విజయ - సుహోత్రుడు

ఉప పాండవుల పేర్లు

1. ధర్మరాజు + ద్రౌపది - ప్రతివింద్యుడు
2. భీముడు + ద్రౌపది - శ్రుతసోముడు
3. అర్జునుడు + ద్రౌపది - శ్రుతకీర్తి
4. నకులుడు + ద్రౌపది - శతానీకుడు
5. సహదేవుడు + ద్రౌపది - శ్రుతసేనుడు

అర్జునునకు ఉలూచి (నాగకన్య) వల్ల ఇరావంతుడు పుట్టెను. మణిపురిలో చిత్రాంగద వల్ల బభ్రువాహనుడు పుట్టెను. సుభద్ర వల్ల అభిమన్యుడు పుట్టెను.

భీముడికి హిడింబి వల్ల ఘటోత్కచుడు పుడతాడు యుద్ధంలో కర్ణుని చేతిలో మరణిస్తాడు.

కర్ణుని కుమారుడు వృషసేనుడు.

వికర్ణుడు - ధృతరాష్ట్రుని కుమారుడు కౌరవసభలో ద్రౌపదీ వస్త్రాపహరణం వలదని వారిస్తాడు. యుద్ధంలో వికర్ణుని చంపినపుడు భీముడు బాధపడతాడు.

యుయుత్సుడు - ధృతరాష్ట్రునికి వైశ్యకన్య యందు జన్మించినవాడు. ఇతడు యుద్ధంలో ధర్మరాజు పక్షంలోకి వస్తాడు. బ్రతుకుతాడు.

మహాసారధులు - 5

సారధ్యము వహించుట మిక్కిలి కష్టతరము. సారధ్యములో గొప్పవారు

ఐదుగురు కలరు. వారు. 1. మాతలి - ఇంద్రుని రథసారథి, 2. శ్రీకృష్ణుడు - అర్జునుని రథసారథి (పార్థసారథి), 3. శల్యుడు - కర్ణుని రథసారథి, 4. ఉత్తర కుమారుడు - అర్జుననకు ఉత్తరగోగ్రహణ సమయంలో సారథ్యము వహించి భీష్మ, ద్రోణ, కర్ణాది మహా వీరులను ఓడింపచేసినవాడు, 5. నల మహారాజు - ఋతుపర్ణుడనే రాజుకు సారథ్యము వహించిన వాడు.

సమబలిష్ఠులు

1. భీమసేనుడు
2. జరాసంధుడు
3. హిడింబాసురుడు
4. దుర్యోధనుడు
5. కీచకుడు

వీరు నలుగురూ కూడా భీమసేనుని చేతిలో మరణించినారు.

వీరందరూ ఒకే లగ్నమున (నక్షత్రం) పుట్టుటచే మొదట ఎవరి చేతను వీరిలో ఒకరు చంపబడతారో మిగతావారందరూ అతని చేతనే చంపబడతారని ఒక ప్రతీతి ఉన్నది.

తిరుపతి వేంకట కవులు పాండవోద్యోగ విజయంలో వ్రాసిన విషయం తృతీయాంకమున గాంధారి - దుర్యోధనునితో తండ్రీ - వాయునందనుండు జరాసంధు, హిడింబ, కీచకులం జంపెనని విన్న నాట నుండియు నా కడుపు బగ్గుబగ్గున మండుచునే యున్నది. మీ సహాధ్యాయు లైదుగురలో నొక్కని చేతం దక్కిన నల్వురుం జావగలరని మీ గురుండు శపించెనని కూడా వినియుంటిని అందు భీమసేనుని చేత బడుటకు నీవొక్కడవు మిగిలియుంటివి. కావున సంధికావించుకుని నీ ప్రాణంబులు నిలుపుకొని మమ్మీ దుఃఖ (పారావారం) సముద్రం నుండి దాటింపుము అని.

ధృతరాష్ట్రుని 100మంది సంతానం పేర్లు

1. దుర్యోధనుడు
2. యుయుత్సువు
3. దుశ్శాసనుడు
4. దుస్సహుడు
5. దుశ్శలుడు
6. జలసంధుడు
7. సముడు
8. సహుడు
9. విందుడు
10. అనువిందుడు
11. దుర్ధర్షుడు
12. సుబాహువు
13. దుష్ప్రధర్షణుడు
14. దుర్మర్షణుడు
15. దుర్ముఖుడు
16. దుష్కర్ణుడు
17. కర్ణుడు
18. వివింశతి
19. వికర్ణుడు
20. శలుడు
21. సత్త్వుడు
22. సులోచనుడు
23. చిత్రుడు
24. ఉపచిత్రుడు
25. చిత్రాక్షుడు
26. చారుచిత్ర శరాసనుడు (చిత్రచాపుడు)
27. శతాననుడు
28. దుర్మదుడు
29. దుర్విగాహుడు
30. వివిత్సువు
31. వికటాననుడు (వికటుడు)
32. ఊర్ణనాభుడు
33. సునాభుడు (పద్మనాభుడు)
34. నందుడు
35. ఉపనందుడు
36. చిత్రబాణుడు (చిత్రబాహువు)
37. చిత్రవర్మ
38. సువర్మ
39. దుర్విరోచనుడు
40. అయోబాహువు
41. మహాబాహుచిత్రాహుడు (చిత్రాంగదుడు)
42. చిత్రకుండలుడు (సుకుండలుడు)
43. భీమవేగుడు
44. భీమబలుడు
45. బలాకి
46. బలవర్ధనుడు (విక్రముడు)
47. ఉగ్రాయుధుడు
48. సుషేణుడు
49. కుండోదరుడు

50. మహోదరుడు
51. చిత్రాయుధుడు
(దృఢాయుధుడు)
52. నిషంగిపాశి
53. వృందారకుడు
54. దృఢవర్మ
55. దృఢక్షత్రుడు
56. సోమకీర్తి
57. అనూదరుడు
58. దృఢసంధుడు
59. జరాసంధుడు
60. సత్యసంధుడు
61. సదః సువాక్కు
(సహస్రవాక్కు)
62. ఉగ్రశ్రవుడు
63. ఉగ్రసేనుడు
64. సేనాని
(సేనాపతి)
65. దుష్పరాజయుడు
66. అపరాజితుడు
67. పండితకుడు
68. విశాలాక్షుడు
69. దురాధరుడు
(దురాధనుడు)
70. దృఢహస్తుడు
71. సుహస్తుడు
72. వాతవేగుడు
73. సువర్చుడు
74. ఆదిత్యకేతువు
75. బహ్వాశి
76. క్రథనుడు
77. దండి
78. దండధారుడు
79. ధనుర్గ్రహుడు
80. ఉగ్రుడు
81. భీమరథుడు
82. వీరబాహువు
83. అలోలుపుడు
84. అభయుడు
85. రౌద్రకర్మ
86. దృఢరథాశ్రయుడు
(దృఢరథుడు)
87. అనాధృష్యుడు
88. కుండభేది
89. విరావి
90. చిత్రకుండల
91. ప్రమథుడు
92. ప్రమాథి
93. వీర్యవాన్
94. దీర్ఘరోముడు
(దీర్ఘలోచనుడు)
95. దీర్ఘబాహువు
96. మహాబాహు
97. వ్యూఢోరువు
98. కనకధ్వజుడు
(కనకాంగదుడు)
99. కుండాశి
(కుండజుడు)
100. విరజుడు
101. దుశ్శల (కుమార్తె)

ఈ నూరుమంది పుత్రులకు వెనుక దుస్సలయను కూతురు పుట్టెను. ధృతరాష్ట్రునకు వైశ్య కన్యయందు యుయుత్సుడనే కుమారుడు కలిగాడు. అతడు ధర్మరాజు పక్షంలోకి వెడతాడు. ఇతడు ఒక్కడే జీవిస్తాడు.

***





భారత సావిత్రి

తెలుగు అనువాదం

గుళ్ళపల్లి వెంకటనాగ శ్రీరామశర్మ

జననం	: ప్లవనామసంవత్సర కార్తీకశుద్ధ అష్టమీ గురువారం
జన్మస్థలం	: ఇరగవరం (మండలం), 534 217, ప.గో.జిల్లా ఫోన్: 08819-289457, సెల్: 94411 72261.
జననీజనకులు	: బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామావధాన్లు గారు, : శ్రీమతి లక్ష్మీనరసమ్మగారు
పితామహులు	: శ్రీ గుళ్ళపల్లి బుచ్చిరామావధాన్లు గారు : శ్రీమతి సుబ్బలక్ష్మిగారు
మాతామహులు	: బ్రహ్మశ్రీ కప్పగంతుల సూర్యనారాయణ గారు : శ్రీమతి శ్యామలాంబ గారు
విద్య	: శ్రీకృష్ణయజుర్వేదం, స్మార్తం, సాహిత్యం, : హిందీ విశారద
వృత్తి	: తిరుమల తిరుపతి దేవస్థాన వేదపారాయణ
ఆసక్తి	: నిరంతరం గ్రంథ పఠనం
ఆశయం	: సంస్కృత వాఙ్మయాన్ని ప్రజలకు అందించడం
ముద్రితమయిన గ్రంథం	: సుభాషిత సంగ్రహము
వ్రాయబోవు గ్రంథం	: మానవ (మన) ధర్మాలు